మన రామకృష్ణుడు

రచయిత్రి

శ్రీ శ్రీ శ్రీ మాతాజీ త్యాగీశానందపురీ

ప్రకాశకులు

శ్రీ అనుభవానంద గ్రంథమాల

బాపట్ల గుంటూరు జిల్లా)

భీమునిపట్టణము విశాఖ జిల్లా

పదియవ కుసుమము

శ్రీ శారదా శతవార్షిక జయంతి ప్రచురణము
ప్రథమ ముద్రణము మార్చి. 1954
ద్వితీయ ముద్రణము ఆగస్టు. 1960
తృతీయ ముద్రణము జనవరి. 1975

మూల్యము : రెండు రూపాయలు

రు. 2-00

సర్వోదయ ప్రెస్
విజయవాడ-2



ప్రస్తావనము

'పత్రం పుష్పం ఫలం తోయం...' భక్తితో ఎవ్వరైన జివరకు ఆకు పువ్వు పండు నీరు వంటి స్వల్ప పదార్థములనైన నర్పింతురో వాని ప్రేమతో స్వీకరింతునని భగవద్వాక్యము. అతల్పమగు తృణముతో ప్రారంభించిన ఈ సర్వార్పణ విధానము ఆ తృణ ఫలితములగు పుష్పఫలములతో బూర్తిగాక, దానికి సారభూతమై ప్రాణమైన జలరసము వరకు జనియుండుట గాంచనగును.

అంతియగాక నీ తాగనిరతి, బాహ మున హేయముగ నున్న గడ్డిపోచతో నాందిని బాడియున్నను, క్రమముగ వృద్ధిగాంచి, లోకమున మాననీయ వస్తుసముదాయమువరకు బయనించి, వస్తువాహనములు, మణులు, మాన్యములు, గుడులు గోపురములు, వాపీ కూప తటాకములు, ఆరామ క్షేత్రములు మొదలగు అసంఖ్యాక రూపముల రూపొంది పరమేశ్వరార్పణము గావింపబడియున్నవి.

అదేవిధముగ, ధన కమూల్యములైన బాహ్య వస్తు సమూహము నా సర్వేశ్వరున కర్పించి యానందించుట మాత్రముగాక, మానవుడు తనయం దంతర్గత శక్తి సంపదను గూడ నా పరమాత్మునికంకితము గావించుకొని తరించివట్లు సమ్మోద మొందుచున్నాడు. ఎందరు గాన కోకిలముల తమ గాన మధుర సుధారసముచే నా భగవంతుని సామ్మసిల్లచేయ లేదు! ఎందరు కవితా కళోపాసకులు తమ కవనరత్నములచే నాదేవుని యలంకరించి మైమరువలేదు!

అట్లు మానవుని నర కళాశక్తులు, లలిత సుందర మధుర శక్తులు, పరమాత్మనుండి జీవునిలో నభివ్యక్తమై మరల జీవుని ద్వారమున నా భగవదర్పితమై అందు లయించుచున్నవిగదా! బింబమున బ్రతిబింబము లయించుటయం దాశ్చర్య మేమి? మేఘజలము సాగరు జేరుటయందు వింత ఏమి? శిశువు తల్లిని బొందుటలో విశేషమేమి? అది సహజము సముచితము. జీవుని నిరాణాత్మక శక్తి సంపద యీ విధముగ భగవదర్పితమై యా సర్వశక్తి స్వరూపమున నేకమయి సార్థకమగును గదా! ఈ విధానమే జీవత్వము బ్రహత్వమున లయించి ఏకత్వము నొందుట కుపక్రమణము. ఇదియే అద్వైత సి కుపాయము.

ఈ సూత్రము ననుసరించి మన మాతాజీ మొదటి నుండి తన లలితకళా శక్తులగు సంకీర్తన గానముల నా దేవదేవు గీర్తించుటయం దుపయోగించుటయం దలవాటు గల దగుటచే గాలక్రమమున దన రచన వచనములగూడ నా నర కళాస్వరూపుని పాదపద్మముల కంకితమొనర్చుటయం దాశ్చర ములేదు. తన జీవిత సర్వస్వమునే భగవదర్పణము గావించి యుండెగదా!

కావ దేశముల నాతని గీర్తించుచు, వచించుచు, బఠించుచున్న మన మాతాజీ అంతటితో దృప్తిగాంచక యీ రచన రూపమునగూడ శ్రీ దేవదేవుని సేవ గావించి తరించుటకై సంకల్పించి, 1953 లోనే 'మన రామకృష్ణుడు' అను గ్రంథమును తనన సాధనమునకై లిఖించుకొనెను. 'మన రామకృష్ణుడు' అను యీ [illegible]కమునకు ముందుగ 'మన శారదా

మాయి' 'మన వివేకానందుడు' ప్రకటితమై దేశముల ప్రగుమ్మరుచు, మన రామకృష్ణుని గీర్తించుచుండుటచే, 'మన రామకృష్ణుడు' గూడ శ్రీ శారదా శతవార్షిక జయంతి సందర్భమున ప్రకటింపబడెను. ఆ యపూర్వ అవతార మూర్తిని, అత ధునాతన ఆదర్శ స్వరూపమును నేడు కొని యాడనివారెవరు? సర్వాదర్శము లతనిలో ప్రస్ఫుటములు గదా!

ఆ 'మన రామకృష్ణుడు' చిన్నదయ్యును దెలుగునాట నెల్లెడల ప్రవేశించి, ప్రస్తుతము వినూత్న శోభతో ద్వితీయ ముద్రణమున నేడు మనముందు అవతరించుట కడుంగడు ఆనందదాయకము. ఈ ముద్రణమున ననేక నూతన విశేష ములు, ముఖ్యముగ ప్రధాన శిష్యుల జీవితవిషయములు చేర్చ బడుటచే బాఠకుల కధికతరోపయుక్త మయినదని చెప్పక దప్పదు.

కాన యీ సుందరరూపమున 'మన రామకృష్ణుడు' దేశదేశముల కరిగి, భక్త హృదయముల జొచ్చి, మార్గ దర్శియై, వారి ముక్తిమార్గమున దోడునీడయై వెలుగొందు గాక! అందులకు బరమేశ్వరు డనుగ్రహించును గాక!

బాపట్ల,
6–9–60.

అనుభవం
....

ద్వితీయ ముద్రణము

నాచే రచింపబడిన, మద్గురువరేణ్యులైన పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ అనుభవానంద స్వాములవారికి అంకితమీయబడిన యీ 'మన రామకృష్ణుడు' అను గ్రంథము దేశదేశముల గుమ్మరుచు, శ్రీ రామకృష్ణదేవుని దివ్య సందేశముల నర ప్రజావళి కందించి, నేడు మరల తృతీయ ముద్రణ మగుచున్నందుల కెంతయు ఆనందము. ఇది భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస దేవుని అనుగ్రహాముగ శ్రీ అనుభవానంద స్వాములవారి ఆశీః ప్రభావముగ భావించుచున్నాను.

నా యీ ఆధ్యాత్మిక జీవితాభివృద్ధికి గారణభూతులై, యీ గ్రంథరచనకు ప్రోత్సాహకులై, నాకు వ్యక్తిత్వమును బ్రసాదించిన మహనీయమూర్తి శ్రీ అనుభవానంద స్వాముల వారు. ఆజన బ్రహ్మచారియై, ప్రశస్త వక్తలై, అనుభవ పరులై, 'సాధన రహస ము' 'సర్వ సిద్ధాంత సౌరభము' నాబడు ఉద్గ్రంథ రచయితలై, గదా పద ర్తనల రచించి, కళాకోవిదులై, శ్రీ రామకృష్ణదేవుని అనుయాయులై, శ్రీ వివేకానందుని రీతి ఉపనా సకులై, విరివిగా దేశదేశముల ప్రచారము సల్పి, ఆశ్రమ ద్వయ నిరా తలై, అనుభవానంద గ్రంథమాల సంస్థాపకులై, అఖిల ఆంధ్ర సాధు పరిషత్తుకు ప్రథమ అధ క్షులై, అన్నిటికిమించి నాకు మాతృమూర్తియై, గురుపుంగవులైన శ్రీ స్వాములవారు ఎల్లరకు పరిచయులే. కాని వారు నేడు మనకు స్థూలరూపమున గోచరింపరని వ్రాయుటకు చింతించుచున్నాను. ఆ దివ్యమూర్తి, ఆ గంభీరవ్యక్తి 1973వ సంవత్సరమున, మే నెల 17వ తేదీ

వైశాఖ శుద్ధ పౌర్ణమినాడు యీ భౌతిక దేహమును వీడి బ్రహ్మైక్యమును చెందిరి.

అయినను వారి ఆశీర్వాదబలముచే, వారి సంకల్పమగు యీ ప్రచురణ, ప్రచారముల నా శక్తి కొలది చేయుటకే సంకల్పించితిని. ఈ గ్రంథము పూర్వమువలెనే ప్రచారముజేసి, ముముక్షువులకు శ్రీరామకృష్ణుని సాధనా విధానములగల రహస్యముల దెల్పి, శ్రీరామకృష్ణ గురుదేవుని ఉపదేశ పరంపరల ప్రజానీక హృదయమున ప్రవేశింపజేసి, ఆత్మశాంతి నిడి, పిమ్మట సంఘమునకు శాంతిని ప్రసాదించుగాక అని ఆశించుచున్నాను. ప్రథమమున వ్యక్తిశాంతియు ఆపిమ్మట సమష్టిశాంతి యనిగదా మన ఆర్ష సంప్రదాయము!

బాపట్ల
2-2-75

ఇట్లు
త్యాగీశానందపురి

ప్రేమాంకితము

నా యాధ్యాత్మిక జీవిత వికాసమునకు

పరమ కారణమైన

మా

గురువరులు

శ్రీ అనుభవానంద స్వాములవారికి

ఓం

శ్రీ జగద్గురు మూర్తయే నమః

మన రామకృష్ణుడు

భూమిక

శ్లో॥ స్థాపకాయచ ధర్మస్య సర్వధర్మస్వరూపిణే।
అవతార వరిష్ఠాయ రామకృష్ణాయ తే నమః॥

ఆధ్యాత్మికానంద విభూతి యన, క్షణికమై బుద్బుద ప్రాయమై నశ్వరమైయొప్పు ప్రాపంచిక సుఖ సముదాయము నకు భిన్నమై, అతీంద్రియమై, ద్వంద్వాతీతమై, అవ్యయమై, అఖండమై, శాశ్వతమై, యుత్కృష్టమైనదియే యా బ్రహ్మా నందమని మన ప్రాచీన ఋషివర్యుల, యతిపుంగవుల, అను భవపరుల, అవతార వరేణ్యుల అభిమతము. ఇట్టి సర్వో త్కృష్టమగు ఆధ్యాత్మిక తత్త్వమును అనుభవించి, ఆ యా నంద సందేశమును దేశదేశముల నసంఖ్యాక మహాపురుషులచే బ్రకటింపజేయుచు, నద్దానిచే దానుసహితము పునీతమై యొప్పారుచున్నది మన భరతభూమి. ఆకాశమును ఒరయుచు నత్యున్నతమై తమ ప్రపంచ విజయత్వమును సూచించు చున్నవోయను హిమాలయ పర్వతశ్రేణి 'నిశ్చలం మోక్ష ఉచ్యతే' నిశ్చలత్వమే మోక్షమను యోగశిఖోపనిషదుక్తి చాటువ నిశ్చలత్వమును, ఉన్నతమును అగు ఆత్మానుభూతిని నిరూపించుచున్నవి. మరియు పావన భాగీరథి, యమున,

బ్రహ్మపుత్రాదులు హిమవత్పర్వత శ్రేణియందును, గోదావరి కృష్ణాదులు పశ్చిమ కనుమలలోను, నర్మదాదికము వింధ్య నగముల యందును ఉద్భవించి, దేశదేశముల గ్రుమ్మరి, తమ నిర్మలోదకములచే భరతభూమిని సస్యశ్యామల మొనరించి, యసంఖ్యాక ప్రాణికోటిని బవిత్రీభూత మొనరించుచు, దుదకు 'త్యాగేనై కే అమృతత్వ మానశుః' త్యాగముచేతనే అమృతత్వసిద్ధి యను కైవల్యోపనిషద్వాక్యమును మనకు మరల మరల స్మృతికి దెచ్చుచున్నవో యనునట్లు, తమ ప్రత్యేక నామరూపముల వర్జించి, ఆద్యంత రహితమును గంభీరమును అగు మహాసాగరమున లయించుచున్నవి. అందుచేత 'యథా నద్యః స్యందమానా స్సముద్రేऽస్తం గచ్ఛంతి నామరూపే విహాయ' నదు లేవిధముగ దమ నామరూపముల వదలి జలధి జేరుచున్నవో అని శాస్త్రముసహితము యీ నదులను ఉదాహరణముగ గ్రహించి, బ్రహ్మవిదులు బ్రహ్మమున దమ నామరూపముల దర్జించి లయించెదరని ఆదేశించుచున్నది. కాన నాధ్యాత్మికౌన్నత్యమును జాటు పర్వతశ్రేణులును, పవిత్రతయే ఆధ్యాత్మిక సౌధమునకు బ్రాతిపదిక యని సూచించు నిర్మల స్రవంతులును వెలుగొందు మన భారత దేశము, భక్తవరేణ్యుల, జ్ఞానశ్రేష్ఠుల నివాసస్థానమై, పట్టుగొమ్మయై, పుట్టినిల్లయి మనుటయం దాశ్చర్య మావంతయు లేదు. మరియు గంటకావృతమగు గులాబికుసుమ సుగంధము జాతి మత వర్ణ విభేదముల బాటింపక సర్వులచే నాఘ్రాణింపడుచుండురీతి, మన మహాపురుషులు ఆదర్శులై 'స్వయం తీర్ణః రాన్తారయతి' అను ఆర్యోక్తి చందము తాము తరించి

యితరుల దరింపజేతురుగదా! అట్టి వైరాగ్య విభూషితుల, స్వార్థరహితుల, మహర్షి గణముల, తపోధనుల గని, పెంచి, యావత్ప్రపంచమునకు జ్ఞానదీప పుంజముల ప్రసాదించు పుణ భూమి ధర క్షేత్రము సనదగు మన భారతావని 'A nation of thinkers a creation of Philosophers' ధీమంతులలోకము, తత్త్వవేత్తల కర్మాగారము అని యసంఖ్యాక పండిత వర్గముచే వేనోళ్ళ కీర్తింపబడుచున్నది. అది భారతీయుల గర్వకారణము అదృష్ట హేతువు.

'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం। ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥' అను గీతా వాక్యమురీతి సాధురక్షణ ధర్మసాపనములకై ప్రతియుగమున బరమేశ్వరు డవతరించుచుండును. ఈ యవతారపురుషులలో దైవాంశ మధికముగను మానవత్వ మల్పముగను గోచరించును. సాక్షాద్భగవానుడు ప్రపంచోద్ధరణమునకై యరుదెంచి మానవోపాధిని దాల్చియుండియు బాలమునుండియు దన దివత్వమును వెల్లడిచేయుచునే యుండును. సంకుచిత స్థూల శరీరమును బొందియున్నను, అనంతమగు నా దేవత్వము దీనియం దిమడజాలక బరిపరివిధముల బహిర్గతమై వ్యక్తమగుచుండును. గజరాజు ఒక కుటీని ప్రవేశింప నాకుటీరము తెలుపకయే గజపతియునికి వ క్తమైనట్లు, అఖండమును అవ్యయమును నగు ఆ భగవంతుడు యీ షడ్భావవికార సంజనిత శరీరగతమగుటచే నా దేహము భరింపజాలక నా భగవంతుని స్పష్టపరచును. ప్రజ్వలితమగు జ్యోతిపై నొక బుట్టనుంచినచో నా జ్యోతి దానినుండి రంధ్రములద్వారా బయల్వెడల

చందమున, బ్రహ్మ చైతన జో తియు నీదశేంద్రియ యుక్త మగు శరీరమునుండి వెలువడుటకు యత్నించుచున్నది. పూవు పుట్టగనే తన సువాసనల వెదజల్లునట్లు అవతారపురుషులు జనించిన నాటనుండి తమ భగవత్తత్వమును జాటుచున్నారు. అట్లు ప్రత్యక్ష భగవదంశ సంభూతులగుటచేతనే వారు యనేక ప్రజల దరింపజేయుచున్నారు. అట్టివారలే దశరథ రామచంద్రుడును, దేవ గర్భసంజాతుడగు శ్రీకృష్ణపరమాత్మయు, శుద్ధోదన మహారాజు పుత్రుడై త్యాగధనుడైన బుద్ధ భగవానుడు మొదలైనవారు.

మహాపురుషులుగూడ నవతారపురుషులవలె నీప్రపంచమున నుదయించి ప్రపంచాతీతులై మని తమ శక్తిచే గొందరు ముముక్షువుల దరింపజేయుచున్నారు. అందు గపిల నారదాదులు నిత సిద్ధులనియు, బూర్వ సంస్కారములచే బ్రహ్లాద సనకాదులు జన సిద్ధులనియు, జనించినదాది సాధనాదుల నొనరించి తరించిన ధ్రువాదులు కర్మసిద్ధులనియు, గురువు యొక్క అనుగ్రహముచే మోక్షమును బొందిన వాల్మీకి నామదేవాదులు కృపాసిద్ధులనియు, నీ మహాపురుషులు చతుర్విధములు. వీరియందు దేవత్వ మల్పముగనుండి మానవత యెక్కువగ నుండును. మరియు నుపనిషత్తులు గీత వేదాంత సూత్రములు నాబడు ప్రస్థానత్రయ భాష కర్తయు, నద్వైత మత స్థాపకుడును, యతి వరేణ్యుడును అయిన శంకరుడును; బ్రహ్మము శరీరత్రయ విశిష్టమైయుండ, జీవ బ్రహ్మములకు నంశాంశి భావ సంబంధముగలదని బోధించు రామానుజుడును; బ్రహ్మము సగుణమై, జీవ ప్రకృతి బ్రహ్మములు పంచ విభేద

ముల నలరారునను మధ్వాచార్యుడును; మరియు వల్లభ, నింబార్క, కబీరు, క్రీస్తు, మహమదు మొదలైన ప్రవక్తలును; మతోద్ధారకులును; త్యాగరాజు, రామదాసు, వామదేవాది భక్తాగ్రగణ్యులును; రమణ అరవిందాది తపసంపన్నులును మహాపురుష శ్రేణికి జెందినవారు. జీవుడు మానవుడై జన్మించి, సాధనాదిచే మానవలక్షణముల క్రమముగ నతీతించి దైవలక్షణముల నొందుచుండుట వీరిలో గాంచనగును. వీరిని గూడ నవతారపురుషులని యనుట గలదుగాని నైజమున వ్యత్యాసము పొడగట్టును. అవతారపురుషులు సంకల్ప మాత్రమున నసంఖ్యాక ముముక్షువుల దరింపజేయుటయే గాక, వారి తారక సందేశము అచిరకాలమున ప్రపంచ వ్యాప్తినొంది, చిరకాలము మానవుల కాదర్శ ధరమై యొప్పొందును. కాని మహాపురుషుల శక్తి పరిమితమై తత్కాలబద్ధమై చెల్వారును. శ్రీరామకృష్ణ వచనానుసరణి, మహాపురుషులు కొలదిమందిని గొంపోవు బండివంటి వారై యుండ, అవతారపురుషులు వేలజనమును గమ్యమును జేర్చు ధూమశకటమువోలె నుందురు.

అవతార విశేషము

అట్లయినచో మన రామకృష్ణుడు మహాపురుషుడా? అవతారపురుషుడా యని యిసుమంత విచారింతము గా! అతడు కృపాసిద్ధుడని యందమా అతని జీవితమున గుర్వనుగ్రహముచే నొక సిద్ధినిగూడ నతడు పొందలేదనుట విదితము. కర్మసిద్ధుడని వాకొనినచో, సాధనాదుల నెంత తీవ్రముగ జేసిన

భగవద్దర్శనప్రాప్తి కలుగునో యను విషయమును బోధించుటకు మాత్రమే అతనిసాధన యగుటచే గర్మసిద్ధుడనుటకు వీలులేదు. జన సిద్ధుడందమా అగునుగాని పూర్వ జన్మ సంస్కారము వలన స్థితము నొందినట్లు గాంచము. నిత సిద్ధత్వము వచ్చింతమా యనిన, నగునుగాని జన్మసిద్ధులకు మించిన విధాన లోకమున కుపయుక్తమై, సాధక చయమునకు నిత్యసందేశము నొసంగుటయేగాక, తారక మంత్రమై అతడు యొప్పారెను.

కావున మన రామకృష్ణుడు కేవలము సిద్ధుడై, మహాపురుషమాత్రుడుగాక, సర్వమత సామరస మును జాటుచు, వందలి సారమును గ్రోలి, అనుభవానందమున లీనమై, సర దేవతల సాక్షాత్కారింపజేసికొని, వారి దనయందు లయింప జేయుచు, సర సౌభ్రాతృత మును బ్రకటించి, సకల మత ములు, మార్గములును నేకమేయని 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి' సత్పదార్థము ఒక్కటియే కాని పండితులు వివిధరీతుల వక్కాణించెదరు అను శాస్త్రవాక మును శ్రుత్యుక్త్యనుభవ సహితముగ వివరించి, సర్వముకంటె బరమేశ రుని అధికముగ ప్రేమించినగాని తత్ప్రాప్తి కలుగనేరదని రూఢిపరచి, కేవల సాధనావతారమని సర భ్రత నర్చింపబడుచున్న మన రామకృష్ణ పరమహంస దేవుడు సర్వదేవదేవీ స్వరూపుడై చెల్వొంది 'అవతార వరిష్ఠాయ' అను చందము యావత్ప్రపంచమున సర్వముముక్షుకోటిచే గొల్వబడుచుండుట నేడు మనము కండ్లార వీక్షించుచున్నాము. అంతియగాక, నా పురుషోత్తముడు జన్మించినదాది తన భగవదంశముల ననేకము ఆశ్రితులకు గోచరింపజేయుటయు విదితము. మరియు నచిరకాలము

నసే తన ఆధ్యాత్మిక తేజోవిభూతిచే సకల ప్రపంచమును ప్రకాశింపజేసి, అసంఖ్యాక ముముక్షువులకు శరణమై గమ్యమై విరాజిల్లుటయు వ్యక్తము. కాన మన శ్రీ రామకృష్ణదేవుని మహాపురుష శ్రేణిలో గణింపక, నవతార పురుషులలో ప్రముఖునిగ బరిగణించుట సముచితము, అవసరమని వేరుగ వచింప ననావశ్యకముగదా!

పై వచించిన విధాన శ్రీ రామకృష్ణదేవుడు ప్రకటించియున్న సర్వమత సమైక్యతను గ్రహించి అనుసరింప యత్నింతము. కాని చదువరులారా, ఒక్కసారిగా ఆ విధానముల ననుగమింప నసాధ్యముగదా! అందుచే నా సర్వ సమత్వము నందుకొనుటకా మహానుభావుడు ప్రథమమున బాల్యమునుండి యెట్టి సాధనములచే బునాదిని వైచెనో మనమెరింగుక గ్రహింపవలయును. కాన ఆ యవతార వరేణ్యుని పుట్టుపూర్వోత్తరము లెవ్వియో, ఆ సాధనా విధాన మెద్దియో, ఆ బోధనాసరళి ఎట్టిదో, ఆ విశాల నిష్కల్మష నిరలంకార సీమ ఎట్లు సాధ్యమయ్యెనో, ఆ త్యాగ నిరతి ఎట్టిదో మున్నగు విషయముల నొకించుక బరిశీలించినగాని యవి మనకు సాధ్యములుకావు. మన రామకృష్ణుని జీవిత విశేషములలో, సాధనా విధానములలో నొక ఉత్కృష్టత గలదు. సాధారణముగా నొక వ్యక్తి యేదియో యొక విషయమును, ఒక మతమును, ఒక యిష్టదైవమును గ్రహించి ఆచరించునుగాని మన రామకృష్ణదేవుడుమాత్రము సర మత రహస ముల, సర్వమత సర్వ సిద్ధాంత వివరణముల, సమస్త దేవతల 'మూడే రోజులలోన బుద్ధ నటులే మూన్నాళ్లలో

క్రీస్తు నా మూడే రోజులలో మహామ దు, పరంబో నిర్వి కల్పంబు నా మూడే నాడుల నెవ్వడైన గనెనే' అనునట్లు వశపరచుకొని ఎవ డేవిషయము, ఏ సాక్షాత్కారము, ఏ యనుభవము గోరునో వారి వారికి దదనుగుణముగ నుపదేశించును. ఇది యందరకు సాధ్యమా? ఇట్టి సర్వతో ముఖ ప్రజ్ఞ, సకల సృష్టి స్థితి లయ కర్త యగు శ్రీ విశ్వేశ్వరీ ధ్యానానందలీన త్తుడగు మన రామకృష్ణ పరమహంస గురు దేవునికే ముమ్మాటికీ సాధ్యము, సుసాధ్యము!

మా తా పి త లు

వంగ రాష్ట్రమున హుగ్లీమండలములో దర పూరు నాబడు గ్రామమున చటర్జీ వంశసుడగు మాణిక్యరామ్‌చటర్జీ యను నతడు వసించుచుండెను. వంశపారంపర ముగ శాశల్యా తనయుడును, జ్ఞాన పతియు, సత వాక పరిపాలనా దురంధ రుండును, భక్తజన పోషకుండును, ఆదర్శ గృహస్థును అగు శ్రీరామచంద్రమూర్తి యీ వంశమునకు కులదైవ మగు టచే నీ వంశమునగల ప్రతియొక్క నామమున 'రామ' శబ్ద మిమిడి యుండును. మాణిక రామ దంపతులు జీవితాదర్శ ముల నక్రమముగ నెరవేర్చుచు, సత్యసంధులగుచు నతిథిసేవ గావించుచు, ప్రేమరస మొలికించు హృదయముగల్గి నిశ్చింత్త జీవితముల గడుపుచుండిరి. 1775వ సంవత్సరమున నా దంపతు లకు మన రామకృష్ణుని దండ్రియైన ధన జీవి ఖుదీరామ చటోపాధ్యాయుడు జనించెను. ఈతడును దండ్రికి మించిన సుగుణముల బడసి ఆ గ్రామమున గీర్తిగాంచెను. మాణిక్య

రాముని మరణానంతరము ఖుదీరాముడు దర్వపూరు గ్రామనివాసి యగు జమీందారుడు రామానందరాయి దెచ్చిన ఒక అసత్యపు వ్యాజ్యమునందు, దాను బాల్గొన సమ తింపక, తన సతవ్రతదీక్షా భంగమునకు దన హృదయమం కరింపదని యా గ్రామమును వీడి కామారి పుష్కరిణి కరుదెంచెను. ప్రపంచమున బూర్తిగ రోసి, ప్రపంచ విషయముల సక్తత దొలగించి, శ్రీ రఘువీరు నుపాసించుచు, భక్తియుక్తుడై, సంతత ధ్యాన తత్పరుడై ఖుదీరాముడు మెలగ జొచ్చెను.

ఒక దినమున నతడు సమీపగ్రామమునకేగి తిరిగి వచ్చుచు నాతపబాధచే డస్సి, యొక వృక్షచ్ఛాయను విశ్రమించెను. అప్పుడాతని స్వప్నమున శ్రీరామచంద్రుడు బాలుని రూపమున గన్పడి, 'నేనిట బూజాదులు లేక నున్నాను. మీ గృహమునకు నన్ను గొంపొమ్ము' అని పలుక, 'ప్రభూ! నేను మిగుల పేదనే! నీకేలోపములు లేక నిన్ను నర్చింపగలనా?' అని యధైర్యమున ఖుదీరాముడు ప్రశ్నింప, 'నీ పూజాదులకు సంతుష్టాంతరంగుడనై యుందు'నని యా మూర్తి మారుబలికి అదృశ్యమైనటుల గోచరించెను. అంత నానందాశ్చర్యముల మేల్కాని 'కలయా? నిజమా?' అని తర్కించుకొనుచు నలుదెసల బరికించిచూడ దనకు స్వప్నమున గనుపించిన స్థలము ముందు గానుపించెను. వెంటనే యా ప్రదేశమున కతడు జేరిచూడ, నటనొక పాదపచ్ఛాయను ఒక సర్పరాజముయొక్క పడగక్రింద సాలగ్రామమొండు అతని దృష్టికి సోకెను. అతనిగాంచి సర్ప మదృశ్యముకాగా,

అతడు సాలగ్రామమును పులకాంకిత శరీరుడై గ్రహించి, దాని లక్షణముల బరీక్షించి, తన యిష్టమూర్తియు గులదైవ మును అగు శ్రీ రఘువీరు సాలగ్రామమూర్తియని తెలిసి మిక్కిలి సంతోషాంతరంగమున దాని గృహమునకు గొని పోయెను. నాటనుండి పూరముకంటె నతధిక భక్తి తన యతమున శ్రీరాముని యుపాసన జేయసాగెను. కాలక్రమ మున నా యుపాసనా ఫలితముగ సీతామహాదేవి అష్టవర్ష ప్రాయ బాలికారూపమున ఖుదీరామునకు సాక్షాత్కరిం చుచు, నతడు వృక్షసమూహముల బూజకై పూలుగోయు సమయమున నతని కందని కొమ్మలవంచి సహాయ మొనర్చు చుండెడిది. చూచితిరా, ఆ తీవ్ర యుపాసనా ఫలితము! ఈ యుపాసనా విధానమే మన శ్రీరామకృష్ణునందు ప్రవ హించి, యతనికి సర్వదేవతల హస్తగత మొనర్చెను. ఖుదీ రాముడిట్టి భక్తిపరతంత్రుడుగా నుండ నతని సహధర చారిణి యగు చంద్రామణియు నెట్టి సుగుణఖనియో గూడ మన మొకించుక దెలిసికొందము.

ఖుదీరామునకు సరిసమానమగు గుణగణముల నొప్పా రుచు, పర విషయముల నాతని యడుగుజాడల వర్తించుచు, నర్ధాంగి సహధర్మచారిణి యను పదముల కర్హురాలై, కల్ల కపటముల నెరుగక, నందరకు దోడునీడయై, త్యాగమున కాటపట్టునై యొప్పారినది చంద్రామణీదేవి. ఈమె యంతటి త్యాగమూర్తి యగుటచేత, దాగనిధానుడగు పుత్రరత్న మును గని త్యాగులగు ముముక్షువుల కొరకై యతని ప్రపంచ మునకు నామె త్యాగ మొనరించెను. ఆమె త్యాగనిరతికొక్క

యుదాహరణమును గాంచుడు! దక్షిణేశ్వరమున మన రామ కృష్ణుడు వసించునపుడు చంద్రాదేవిగూడ అందుండెడిది. ఆయాలయ ధర్మకర్తయగు మధురబాబు శ్రీరామకృష్ణునందు గల భక్తిచే దననుండి దేనినైన స్వీకరింపుడని గురుదేవుని కోరెను. కాని త్యాగరాజగు మన రామకృష్ణుడు దేనిని గోరడయెను. అందుచే రామకృష్ణున కుచిన ప్రయోజనము లేదని మధురుడు గ్రహించి వృద్ధురాలగు చంద్రాదేవికడకేగి 'అమ్మా, మీరు దేనినైన నానుండి గ్రహింప బ్రార్థించెదను. మీకేది కావలయునో కోరుడు' అని పలికెను. అందుల కామెయు, 'నాయనా, నాకు వలయు సౌకర ముల నీవే చేయు చున్నావుగదా! ఇంక వేరేమి నాకు గావలయు'నని నుడువ, నాతడు సమ్మతింపక బలవంతము సేయ, నామె తీవ్ర యోచనా తత్పరయై మెల్లగ 'బాబూ, నన్ను బలవంతపెట్టుచున్నావు కాన నేను పండ్లపొడి చేసికొనుట కొక కానీ పొగాకును పంపుము' అని దరహసిత వదనారవిందయై పలికెను. అంత మధురనాథు డచ్చెరువొంది 'ఆహా! ఇట్టి త్యాగనిధికానని యీమె త్యాగాధినాథుడగు శ్రీరామకృష్ణుని బుత్రునిగా బడసి నది' అని యానందించెను.

అ వ త ర ణ ము

భక్తాగ్రగణ్యుడగు ఖుదీరాముడు పాదచారియై యతి దీర్ఘమును ప్రయాస యుతమును అగు రామేశ్వరయాత్రను 1824 వ సంవత్సరమున గావించి వచ్చెను. ఈ యాత్రానం తరమున జనించిన తన ద్వితీయ పుత్రునికి రామేశ్వరుడనియే

నామకరణము నతడొనరించెను. అదేవిధముగ 1836 వ సంవత్సరములో గయకేగి పితృదేవతలకు పిండప్రదాన మొనరింప దలంపు జనించుటచే తాను యరువది వత్సరముల ముదిమి యందున్నను దృఢనిశ్చయుడై ధైర ముతో పాదచారియై ప్రయాణమై వెడలెను. గయాక్షేత్రాధిపతియు గదాధర నామధేయుడగు శ్రీమహావిష్ణువును దర్శించి, యట పిండ ప్రదానాదుల జరిపించి తృ_ గాంచి, తన సంకల్ప మీడేరి నందుల కత డమితానందము నొందెను. సంపూర్ణ తృప్తుడై యతడు రాత్రి నిద్రించుచుండ నతనికొక స్వప్నము గలిగెను. అందు అతడు గదాధర దేవాలయమునకు వెడలెను. అట గదాధరుడు తనను బిలిచి 'లోకరక్షణార్థము నేను ప్రపంచ మున జని ంపనుంటిని. నీ భక్తిశ్రద్ధలకు సంతసించితిని. కాన నీ గృహమున జనింతును' అని పలుకుటయు, నందులకు దానంగీకరింపనేరక 'నిరుపేదను:గదా! మీకు సౌకర్యముల జేయజాలనే!' యని తా వచించుటయు, నయినను గదాధర స్వామి అభయ మొసంగుటయు జరిగినటుల నా నిశీథి దివ్య స్వప్నమునుగాంచి, తన గృహమొక పవిత్ర పురుషునిచే పావనము గాబోవుచున్నదని మది యానందించి యుప్పొంగి, ఆ విషయమును మరల మరల యోచించుకొనుచు, అతడు ఆనందాంబుధి నాడు ఓలలాడెను. ఈ విషయమును దలంచి నచో మన రామకృష్ణుడే శ్రీమన్నారాయణుడని వ క్తము గదా!

పై విధాన ఖుదీరాముడు గయాక్షేత్రమున నుండ నొక దినమున కామారిపుష్కరిణిలో గల చంద్రాదేవి తన

యింటికి బ్రక్కనేగల శివాలయమునకు బరిచారికతో పూజార్థమై యేగెను. అంత నాశివలింగమునుండి యొక దివ్యజ్యోతి బయల్వెడలి ఆమెను చుట్టుముట్టి చంద్రాదేవి దేహమున లీనమై అదృశ్యమయ్యెను. తక్షణమే ఆమె బాహ్యస్మృతి రహితయై నేలకొరిగెను. వెంటనున్న ధన్యజీవి యగు ధని చంద్రాదేవికి యుపచారములచే బాహ్య స్మృహను గలిగించెను. నాడే చంద్రాదేవి గర్భము ధరించుట! ఈ సంఘటనము గాంచుచో మన రామకృష్ణుడు పరమ శివస్వరూపమనియే విదితమగుచున్నదిగదా! ఈ విషయమును చంద్రాదేవిద్వారా గయనుండి అరుదెంచిన ఖుదీరాము డాలకించి, గయాక్షేత్రమున తన స్వప్నము యథార్థమని గ్రహించి, తన యనుభవము నామెకు దెలిపెను. ఆ పుణ్యదంపతు లావిషయమునకు ఆశ్చర్యానంద పరవశులై నాడు రాజిల్లిరి. చంద్రాదేవి గర్భము అభివృద్ధి నొందుకొలదిని యనేక అద్భుత అనుభవములు ఆమెకు గలుగజొచ్చెను. ఒక్కొక్కనాడు తన శయనాగారమున దేవతలు తిరుగాడుచుండుటయు, ననేక అవిస్పష్ట దివ్య వాక్కులు శ్రవణగోచర మగుచుండుటయు, బసిపిల్లల కాలి గజ్జల శబ్దములు వినబడుటయు మొదలుగా గల దివ్య దృశ్యములు ఆమెకు విస్పష్టముగ గనబడుచుండెను.

అంత గొంతకాలమునకు అవిద్యాంధకారమును బరిమార్చు జ్ఞాన దివాకరువోలె జంద్రామణీదేవి గర్భమున 1836 దురుఖి నామ సంవత్సరమున ఫిబ్రవరి 17 వ తేది ఫాల్గుణ శుద్ధ విదియ బుధవారమున 'ఓ అజ్ఞ మానవులారా, నిద్రమేల్కొనుడు. ఆహారనిద్రాదులే జీవిత పరమావధిగావు

సుడీ! కామకాంచనములు గావు సుమా! సర్వాతీతముగ పరమాత్మ సాక్షాత్కారము బొందిననాడే జీవిత ధన్యత్వము జీవిత గమ్యమును బోధింప నే నరుదెంచితిని. నా యడుగు జాడల ననుసరించుచో ముక్తి హస్తగతము' అని దుఃఖ నిమగ్నులగు ప్రపంచజీవుల ప్రబోధించుచున్నటుల, ప్రభాత సమయమున ప్రపంచోద్ధరణ కార్యభారమును వహింపనున్న సద్గురువరేణ్యుడు, అవతారపరిష్ఠుడు శ్రీరామకృష్ణదేవు డుద్భవించెను. వెంటనే జగమంతయు పావనమై వెలసెను. ఆ ప్రభాతమున విహంగ సమూహము కిలకిలారవములు సల్పుచు, ఆత్మసాక్షాత్కారవంతుడగు జ్ఞానియొక్క యానంద కీర్తనముల గావించుచుండెను. బ్రహ్మానుభూతిపరు లెల్లప్పుడు సర్వసమత మున నుండుచు, వికాస యుక్తులై తనరుదురని తెల్పుచున్నవో యనునటుల వృక్ష సంతానముల సుమ సంచయము విప్పారి సుగంధముల వెదజల్లుచుండెను. ఇట్లు అన్ని పదార్థముల సర్వప్రకృతియు మన శ్రీరామకృష్ణదేవుని యవతరణమునకు స్వాగతమొసంగెను.

ఇట్లు జనించిన బాలుని నొకచో నుంచి, తల్లికి సాయ మొనర్పనేగిన ధని యను ధన్యాత్మ మరల బిడ్డను జూడ, ఆశ్చర్యకరముగ నతడు పూరణముగాక సమీపమునగల బూదిగుంటలో బొర్లాడుచు, 'ఈ ప్రాపంచిక సౌఖ్యముల నేనాడు భస్మము గావించి దాని మేన ధరింతుమో నాడే మనకు బ్రహ్మవిభూతి లభ్యము' అని అవ్యక్తముగ బోధించు చుండెనో యనునట్లుండెను. ఆ యుపదేశమును ఆ బాలకుడు అక్షరములు లేకయే బోధింప నవ్యక్తముగనే గ్రహించి

యుండును ఆ ధని. కాన వెంటనే ధని ఆ బిడ్డను జేగొని 'ఈ శిశువు లోకపూజ్యతను బొందు మహనీయు'డని భావించి సంతసమును అపారముగ బొందెను. ఇక ఖుదీరాముని ఆనందమునకు మేరయే లేదు. తన దివ్యానుభవము ఫలించిన నే వ క్తికానందము కలుగదు! అంత ఖుదీరాముడు జ్యోతిష్కుల రావించి, జాతకమును వ్రాయింప, 'నీ కుర్రవాడు అసాధారణవ క్తియై లోకపూజ తను బొందుననియు, భగవదంశ సంభూతు'డనియు నా పండితులు తెలిపిరి. ఖుదీరాముడును తన గయాక్షేత్రానుభవము ననుసరించి బాలునకు గదాధరుడని నామకరణ మొనరించెను.

బాల్యలీల

దినదిన ప్రవర్ధమానమగుచున్న ఆ కుర్రవాడు శైశవమునుండి తన దేవత్వమును వివిధ తెరంగుల దల్లికి వ్యక్త మొనర్చుచుండెను. ఒక పరాయము చంద్రామణీదేవి శిశువు నెత్తుకొని కూర్చుండియుండ నతడు మిగుల తేలికగనై భయాశ్చర్యముల గలుగజేసెను. మరల నొకతరి మోయలేనంత భారముగ నతడగుచుండెను. సర్వసాధారణమైన జోలపాటల బాడినంత నితడధికముగ విలపించును. అంతియగాక బాలుని యేడవమాసమున నా జనని ఆతని తొట్టిలో నిద్రబుచ్చి కార్యాంతర నిమగ్నయై, మరల గొంతదడవునకు శిశువును దిలకింప, దనముద్దుల కుమారునికిమారుగా గాషాయ వస్త్రమును, దీర్ఘమైన గడ్డమును, సుమారు నలువది వత్సరముల ప్రాయముగల యొక వ్యక్తి యందు గోచరించెను.

వెంటనే ఆమె భయభ్రాంతచిత్తయై ఖుదీరాముని బిలిచి యిరువురు మరల జూడ, తొట్టిలో దన చిన్న గదాధరుడే నిద్రించుచుండెను. కాని యామె తానుజూచిన ఆజానుబాహుని విషయముజెప్పి, అది యేదియో దుష్టగ్రహమనియు, అది పసిపాపని బట్టి పీడించుచున్నదనియు, దాని భూతవైద్యుల వగు చికిత్స జేయించినగాని తనకు ధృతి కలుగదనియు భక్తితో నొక్కి వక్కాణించెను. కాని దైవానుగ్రహ జనుడగు నీ బాలుని ఎట్టి గ్రహములు దరిజేరవనియు ఖుదీరాముడు ధైర్యము జెప్పి ఆమె నోదార్చెను. భావిజీవితమున నితరులకు నావేశించియున్న అజ్ఞానగ్రహముల నిర్మూలించు నా బాలునికి దుష్టగ్రహములు ఆవేశించుటేడ! దానిచే నాతనికి బాధయేడ! తానికముందు అట్లు కానుంటిననియు, భయము వలదనియు, జననిని హెచ్చరించుటకో యనునట్లు దన భవిష్యద్రూపమును ఆమె కతడు జూపెను.

ఇట్లే సుమారు ఎనిమిదవ సంవత్సరప్రాయమున, జగన్నాథమునకు యాత్రార్థమేగుచు గామారి పుష్కరిణిగల యొక సత్రమున విశ్రాంతిగొనుచుండు సన్న్యాసుల సేవ జేయుచు, వారి సాంగత్యమును అనుభవించుచు, నా బాలు డొకనాడు శరీరమంతయు విభూతిని బూసికొని, కౌపీనమును ధరించి, తానిక ముందట్లు అగుదునని సూచించుటకో యనునట్లు జననివద్ద కరుదెంచి 'అమ్మా నేనెట్లు సాధువునైతినో గాంచితివా' అని పలికి తల్లికి భయాందోళనముల గల్గించెను. ఇట్లే గదా గోపాలకృష్ణుడు మన్నుతినునట్లు నటించి, తానే బ్రహ్మాండపాలకుడనని జననికి దెలుపునిమిత్తము తన యాన

నమున సకల ప్రపంచమును జూచెను. కాని యంతయు వీక్షించిన యశోద ఎట్లు పుత్రమమకారముచే నారహస్యముల గ్రహింపలేదో, అట్లే మన చంద్రామణియు దన కుమారుని యథార్థతత్త్వమును గ్రహింపలేకుండెను. మమకార పూర్ణమగు మాతృప్రేమ అట్టిదిగదా!

కాలము దొర్లిపోవ మన గదాధరుడు దినదిన ప్రవర్ధమానుడగుచు నా గ్రామవాసులందరికి ముద్దుబిడ్డడై తనరారెను. పాఠశాలకరుగునపుడు అట బోధింపబడు పాఠముల సారరహితములుగ నిశ్చయించి నిర్లక్ష్యము నా బాలుడు చేయుచుండును. ధారణశక్తి యెక్కువగ నుండుటచే వినిన దానిని తు, చ, తప్పక దిరిగి చెప్పగలిగియుండును. అవును, ఈ చదువులు భగవంతుని జేర్పజాలవని నాడే నిశ్చయించెనేమో ఆ బాలుడు! అట్లుకాక 'బ్రహ్మవిద్యాం సర్వవిద్యాప్రతిష్ఠాం' సర్వవిద్యామూలమగునది బ్రహ్మవిద్య అను ముండక శ్రుతి వాక్యసారమును గ్రోలుట కతన నీ ప్రాపంచిక విద్యలపై నతనికి యాసక్తి లోపించెనేమో! చదువుట నేర్చినతోడ మహాపురుషుల జీవితములు, పురాణములు, ఆధ్యాత్మికోన్నతికి మార్గము నెరింగించు నితర గ్రంథరాజముల నతడు పఠించుచు నానందించువాడు.

ఆ భావముల సమవయస్కులకు బోధించుచుండెడివాడు. మరియు కేవలము ఆ గ్రంథముల జదువుటయేగాక చిత్రలేఖనమునను, సంగీతమునను గూడ ప్రవీణుడై యతడు రాణించెను. మన గదాధరుడు శిల్పకళయందు దారితేరినవాడు.

గదాధరుడు విగ్రహముల నిర్మించుచో నవి సజీవముగ భాసి చెడివనుట కొక తార్కాణము గలదు. దక్షిణేశ్వర దేవాలయమున మన గదాధరుని జ్యేష్ఠసోదరుడగు రామకుమారుడర్చకుడై యుండ నితడుగూడ నచ్చోటనే వసించుచు, గంగాతటమున జపాదుల గావించుకొనుచు నుండువాడు. ఒకనాడతా నర్చింప, జితేంద్రియుడును జ్ఞానస్వరూపుడును తపోనిమగ్నుడును అగు పరమశివుని విగ్రహమును దయారొనరించెను దేవాలయాధికారియు భక్తుడును అగు మధురబాబ ఆ విగ్రహమూర్తిని గాంచి ఆశ్చర్య చకితుడై, గదాధరుః సన్నిహితుడైన హృదయరాముని యా విగ్రహమునకై యర్థించెను. సమ్మతించి గదాధర నామమునను న్న మ రామకృష్ణుడు దాని నతని కొసంగెను. ఈ శిల్పచాతుర ముగ్గిపాలతో గదాధరునకు లభ్యముగదా!

కామారి పుష్కరిణిలో ఖుదీరాముడు అనుదినమును రఘువీరార్చనము గావించుచుండ గాంచి అట్టి మహాభాగ్యమునకై గదాధరు డువిళూరుచుండెడివాడు. అట్టి యదృష్టమునకై నిరీక్షించుచుండెను. ఇట్లుండ గదాధరున కేడవయేట, సాలంపూరున దన మేనల్లుని యింట దేవీనవరాత్రములకై యేగిన ఖుదీరాముడు రోగగ్రస్తుడై శ్రీరామచంద్ర నామస్మరణముతో 1843వ సంవత్సరమున నసువులబాసెను. ఈ వార్త కామారిపుష్కరిణిగల గదాధరుని కర్ణపుటంబుల సోకగనే 'ఈ ప్రపంచము యింతియగదా! ఇది నశ్వరమును క్షణికము అగుటచే నిక శాశ్వతమైన భగవంతుని బొందవలెను. ఈ అనిత్య సుఖములు ఎందులకు?' అని మనంబున బరిపరి

విధముల నాలోచించెను. 'సర్వంవస్తు భయాన్వితం భువి నృణాం వైరాగ్య మేవాభయం' ప్రపంచమున మానవులకు సర్వవస్తుజాలమును భయాన్వితమై, ఒక్క వైరాగ్యము మాత్రమే అభయప్రదమై యొప్పుచున్నదను భర్తృహరి వాక్యమువోలె గ్రమక్రమముగ బ్రపంచముపై విరాగము అతనికి మెండయ్యెను.

ఆశ్చర్యము! ఏమది? ప్రాపంచిక విషయముల రోసి, జనని నొప్పించి, గృహము బాసి, దేశముల దిరిగి, గురువు నన్వేషించి, సాధనాధ్యయనముల గావించి, అనుభవసంపదల మునిగి, ఉద్గ్రంథముల రచించి, అద్వైతమత ప్రతిపాదనము జేసిన జగద్గురువు ఆదిశంకరాచారులును, దన ఏడు ఎనిమిదవ వత్సరప్రాయముననే సర్వమును నిర్ధారణ మొనర్చుకొనెను. అట్లే 'వివాహమే సర్వ దుఃఖమూల' మని ఎవరో వచింప, దాని గ్రహించి, 'ఏమి? వివాహమే సర్వానర్థ దాయకమా! అట్లయిన శ్రీరామచంద్రు డేల పెండ్లియాడెను? ఇట్టి వివాహమును నేనుమాత్ర మంగీకరింపను. ఇదియే నా దృఢనిశ్చయ'మని ప్రతిజ్ఞచేసి, తర్వాత శ్రీ రామకృష్ణ చరణాంబురుహముల నాశ్రయించి, యత్యాశ్రమమును గొని, పాశ్చాత్యమున సర్వమత మహాసభల ప్రాచీన భారతీయ విద్యాప్రాభవముల నెల్గెత్తి చాటి, వేదాంతకేసరియైన శ్రీ వివేకానందస్వామియు దన ఏడు ఎన్మిదవ సంవత్సరమునసే తన భావి కార్యక్రమమును నిశ్చయించి తీర్మానించెను. పైవిధాన బ్రపంచోద్ధారకులు యీ ప్రపంచమున నుద్భవింపక పూర్వమే తాము లోకమున జేయవలసిన కార్యక్రమ

ముల నిర్ణయించి యిట జన్మింతురుకాని మనముమాత్రము
వారిని వెంటనే గ్రహింపజాలము అని అ ము. డెబ్బది వత్స
రముల ప్రాయమున, ఒక్కదినము గ్రామాంతరమున
నున్నచో గంటికి నిద్దురరాక మనస్సు గృహముదెస పరు
లెత్తు సామాన్యులకును, 'స్వాత్మావలోకనా ం తు తస్మా
త్సర ం పరిత జేత్' స్వాత్మావలోకనమునకై సర్వమును
బరిత్యజింపవలయునను శాస్త్రోక్తిరీతి బాల్యముననే సర్వసంగ
ముల సన్న్యసించిన మహాపురుషులకును నెంత తారతమ్యము
గలదు! బాల మున నట్టి నిశ్చయము కలుగుట దుస్సాధ్యము
గదా! ఇట్టి వారు లోకమున జాల అరుదుగా నుందురు.

బాలునికి దొమ్మిదివర్షముల ప్రాయమున బ్రాహ్మణ
వంశమున బ్రధానమగు ఉపనయన కార్యమును అతనికి
జేయింప నన్నయగు రామకుమారుడు సంకల్పించెను. అందు
ముఖ్యమగు భిక్షాస్వీకరణ సమయమున, తన పూర్వ వాగ్దా
నమును స్మరించి, ప్రథమ భిక్షను కుమ్మరస్త్రీయగు ధని నుండి
స్వీకరింప నతడు బట్టుపట్టెను. కాని శూద్రకులజనుండి భిక్ష
గ్రహించుట ఆచార విరుద్ధమని రామకుమారుడు అతని
చెప్పిచూచెను. అయినను గదాధరు డందుల కంగీకరింపక,
దన వాగ్దానభంగమున కియ్య కొనడయ్యెను. సోదరుడును
అంగీకరింపక తప్పదయ్యెను. అంత దనకొరకు వేచియున్న
ధన్య ధనిదగ్గర కేతెంచి, కుచేలునివద్ద కృష్ణుడు అటుకుల
గ్రహించిన చందము, గదాధరుడు ఆమెనుండి భిక్షగైకొని,
ఆమె గృహమును, జీవితమును, ఆమెను బవిత్రము గావిం
చెను. నాడు ఆ చిన్న గదాధరునకు ప్రథమభిక్ష నిడి ఆనంది

చిన ధని ముమ్మాటికిని ధన్యమే. చిన్ననాటి యీా పట్టు దలయే కాలక్రమమున గదాధరునిలో నభివృద్ధిగాంచి సర్వ దేవతలను స్వాధీనమొనరింప జేసికొని పరమహంసదేవునిగా బరిణమింప జేసినది.

భక్తి తన్మయత్వము

ఉపనయనము నాటనుండి గదాధరుని యంతర్గత భక్తి కుసుమము రఘువీరార్చనా ఫలితముగ వికసింపదొడగెను. సంపూర్ణ భక్తితన్మయుడై యధిక కాలమును శ్రీరామచంద్ర పూజాదులందు గడుపుచు, తదితర సమయములందు సామాన్య మానవులు చోర భీతావహము గలుగజేయు స్మశాన వాటికలందును, భయంకర వాతావరణముగల తోటలందును అతడు ఏకాంతముగ యోచనా నిమగ్నుడై సాధనాదుల నొనరించుచుండెడివాడు. వ్యర్థముగ గ్రంథముల జదువక వందలి విషయముల సాధన కుపయోగించుకొనెడివాడు. ఇట్లుండ శివరాత్రి యరుదెంచెను. నాడు ఉపవసించి, ఆ దిన మంతయు శివధ్యాన తత్పరుడైన, పరశివుని ప్రత్యక్షము గావించుకొన వలయునను దృఢసంకల్పమున గదాధరుడు జననిని, నాడు తనకు ఎట్టి విక్షేపము కలుగజేయవలదని య ంచెను. అట్లు పగలంతయు నతడు జ్ఞానయోగీశ్వరుడగు పరమశివునిగూర్చి యుపాసించెను. పవిత్రమగు శివరాత్రి యగుటచే, నారాత్రి జాగరణమున కుపయుక్తముగా నొక నాటకబృందమువారు నాడా గ్రామమున శివలీల నాటకమును ప్రదర్శింప నరుదెంచిరి. ఈశ్వరపాత్రధారియగువ్యక్తి నాడుప

వసించియుండుటచే నతనికి జ్వరమంకురించెను. ఆ పాత్రను నిర్వహింప నన్యులెవరును లేకుండుటచే నా నాటక సంఘము వారు యోచనాగ్రస్తులై యుండ, కొందరు గ్రామస్థులు గదాధరు ప్రజ్ఞానైపుణ్యముల నెఱింగినవారు గాన నాటకము వారికి ధైర్యముజెప్పి, శివపాత్ర ధారుని గొనిరా వాగ్దానము జేసి గదాధరు నింటికేగిరి. అట శివసాక్షాత్కార నిరీక్షణా చిత్తమున శ్రద్ధా నాయత్త చిత్తుడై యుండెను మన గదాధరుడు. కుమారుని సంకల్పము నెరింగిన చంద్రాదేవి ప్రథమమున గ్రామస్థుల కోర్కె నిరాకరించి బాలుని గదల్ప బూనలేదు. కాని యధికసంఖ్యాక జనముల కోర్కెపై సుతుని మేల్కొలిపి విషయము నతనికి విశదపరచెను. గదాధరుండును తొలి సమ్మతింపని వాడయ్యును, క్రమముగ నాటకబృందము వారి అసహాయ స్థితిని, గ్రామస్థుల ఆశాభంగమును గ్రహించి, శివపాత్రధారణమున కంగీకరించి నాటకరంగమునకు వెడలెను. అప్పట కుఱ్ఱవానిని రంగుల గదిలోనికి గొంపోయి నాటక బృందము పాత్రధారణమునకై అతని శరీరమునకు సంపూర్ణముగ విభూతియు, జటాజూటము, రుద్రాక్షమాలలు చంద్రవంక మున్నగు శివాలంకరణముల నొక్కటొక్కటి మేన నమర్చుకొలది, బాలుడు, తానే శివుడనను దృఢభావము రాను రాను దృఢతరమై క్రమముగ బాహ్య స్మృతిని గోల్పోయెను. పగలంతయు నుపవసించియుండుటచే నత డట్లుండెనని బృందము దలంచి, గదాధరరూపమునగల శివుని ఎత్తుకొని రంగముపై నిలువజేసి తెర నెత్తిరి. కాని మన యీ ప్రపంచమున నుండక, ఆ బాలుని మనస్సు శివానందమున నీదులాడు

చున్నదను రహస్యము వారికి దెలియకుండుటచే నాతనిచే బలికింపజేయుట కెన్నియో యుపాయముల గావించి, విఫలులై, అచేతనమువలెనున్న ఆ బాలుని భుజములపై నిల్పికొని గృహమున నతని జననికి నొప్పగించి వెడలిపోయిరి. ఆ స్థితిలో నున్న గదాధరుని గాంచి చంద్రామణి మిగుల భయాందోళనముల జెందెను. మరుసటి దినమునకు గదాధరునకు బాహ్యస్మృతి గలిగి యారోగ్యముగ నుండుటచే నా తల్లి సంతసించెను. దశవర్ష ప్రాయుడగు గదాధరుడేమి, సమాధుల బొందుటేమి? కాని యీ భావసమాధు లుగ్గుపాలతో నాతనికి అనుభవైక వేద్యములేగదా!

ఇట్లే పూర్వము యితనికి ఆరువత్సరముల ప్రాయమున గ్రామ సమీపమునగల క్షేత్రముల ప్రక్కగ నతడు ఒక దినమున సాయంకాలము బోవుచుండెను. ఆ సమయమున, నల్లని కారుమేఘములు ఆకసమున లేచుటయు, వానిపై దెల్లన కొంగలబారొకటి ఎగురుటయు జరిగెను. ఆ వెంటనే నీలమేఘము శ్రీకృష్ణాకృతిని, ఆ శ్వేత విహంగముల పం_ గోపాలుని కంఠమునగల ముత్యాల సరమువలె గోచరింప నతడు తన యుడై సమాధిమగ్నుడై యొప్పెను. మరియొకసారి, కామారిపుష్కరిణికి రెండుమైళ్ళ దూరమునగల ఆనూరు అను గ్రామమున గ్రామాధిదేవతయగు విశాలాక్షి నర్చించుటకు కొందరు స్త్రీలు వెడలుచుండ, వారితో మన గదాధరుడును దేవీకీర్తనల బాడుచు బ్రయాణమయ్యెను. అతనికి అప్పుడు ఎనిమిది వత్సరములు మాత్రమే. క్రమముగ, బాడుచున్న నా బాలుడు, ఆనందబాష్పములు చెక్కిళ్ళనుండి బ్రవ

హించ చైతన్య రహితుడాయెను. వెంటనే ఆ వనితామణులు గదాధరుని భక్తిశ్రద్ధల గ్రహించియున్నవారు గాన ఆతని ప్రక్కజేరి, సంకీర్తన గావింప గొంతతడవునకు ఆతనికి స్మృతి గలిగి విశాలాక్షిని దర్శించి అతడు తిరిగివచ్చెను. ఈ విధముగ సకల సమాధి స్థితులు చిన్ననాటనుండియే హస్తగతమగుట చేతనే తరువాత తరువాత నిర్వికల్పాదికముల నతడు బహు సులభముగా బొందగల్గెను. ఇట్టిది అందరికి సాధ్యము కాదు గదా!

కలకత్తా వాసము

ఈ విధముగ కామారిపుష్కరిణిలో గదాధరుడు తన జీవితమును గడుపుచు ప్రాపంచిక సౌఖ్యములపై నిర్లక్ష్యతయు, సామాన్య విద్యయందు ననభిమానమును మొదలగు లక్షణముల గలిగి అభివృద్ధి గాంచుచుండెను. తండ్రి మరణానంతరము, సంసారనిర్వహణ కార్యభారము జేష్ఠుడైన రామకుమారునిపై నుండుటయు, కామారి పుష్కరిణియందు ఆర్జన కవకాశములు లేకుండుటచే రామకుమారుడు ధనార్జనకై కలకత్తాలో నివాస మేర్పరచుకొని, అట నొక చిన్న సంస్కృత పాఠశాలను నిర్వహించుచు, గొన్ని శ్రీమంతుల గృహముల దేవతార్చనల నొనరించుచు, కుటుంబపోషణము జరుపుచుండెను. కామారిపుష్కరిణిలో జదువులేక దిరుగుచుండు సోదరుని గదాధరునిగూడ గలకత్తకు దన వెంట గొంపోయి విద్యాభ్యాసము జేయింప రామకుమారునికి తలంపు గలిగి సుమారు షోడశవర్షప్రాయుడైన గదాధరుని గలకత్తకు

గొంపోయెను. ఇక యిటనుండియే మన గదాధరు జీవితమున ముఖ్యమైన పరివర్తనలేర్పడి లోకోత్తర మహావ క్తిగా వెలుగొందెను.

పల్లెటూరిలో జదువుల ముగించి, పట్నవాసమున ఉన్నత విద్యాభ్యాసమునకై ఏతెంచు బాలకుల గాంచుడు. వారిలో గొలదికాలముననే బరిణామము విస్పష్టముగ మనకు గానవచ్చును. అదెట్టి పరిణామము? పల్లెలయందు అచ్చటి నిర్మల మలయమారుతము కల్మషముల రూపుమాప, పవిత్ర భావజాలముల నలవరుచుకొనుచు, శ్రద్ధాళువులై విద్యల నభ్యసించుచు, దల్లిదండ్రులయెడ గౌరవాదరముల మెల గుచు, బరుల కష్టసుఖములకు దోడ్పడుచు నుండురుగదా వారు! అట్టివారు ప్రకృతి నిరిత ప్రదేశములుకాని పట్టణ ముల కరుదెంచి, వానిజూచి మురియుచు, బూర్వపు సద్గుణ ముల విస్మరించి, కృత్రిమవాయువు నాఘ్రాణించుచు, అనవ సర సంబంధముల గల్పించుకొని, కలుషిత వాతావరణమున దుర్గుణములకులోనై, దుర్నడతజనుచు, స్వార్థము పెంపొంద విద యందు శ్రద్ధాసక్తులు నశింప, నొక యంత్రముకై వడి గార్యముల నిర్వహించుటయేగాని జీవిత పురోభివృద్ధికారణ మగు గమనమును నిర్దేశించుకొనుటయు, అద్దానికై కృషి సల్పుటయు, వలయు సల్లక్షణముల నలవరచుకొనుటయు నెచ్చటను గానరాదు. ఇయ్యది విపరీతపు బరిణామమునకు దారితీయుచుండెనేమో! పట్నవాసులై పూర్వపు సదా వ ముల బోనాడుట పరిణామమా? నాగరికతయను నామమున బాశ్చాత్యుల ననుకరించి పూర్వాచారముల గూల్రదోయుట

పరిణామమా? ప్రాచీన ఆర్ష సంస్కృతిని మూలకుద్రోసి, భౌతిక విజ్ఞానమే పరమావధియని భావించుట పరిణామమా? మన మహర్షిచంద్రుల, అనుభవవేత్తల, యతివరేణ్యుల, పుణ్యపురుషుల అనుభవ వాక సంచయమును బరిహాసించుచు, మన సంస్కృతినే చేగొని, దానినే తమ స్వంతముగ బలుకుచు మరల మన కందజేయు నితరుల నభినందిచుట పరిణామమా? పరిణామ మననేమి? ఏది మన జీవితపు బురోభివృద్ధికి మూలమై, శాంతానందముల కాకరమైన, నవచైతన్యము నొసంగునో అదియే పరిణామమన జెల్లునుగాని, తనకు బాధాకరమై, పరులకు దుఃఖ కారణమగునది పరిణామము కానేరదు. ఈ పరిణామమైనను ఉత్తమమై తనరవలెను. ఈ పరిణామము శారీరక, మానసిక, ఆధ్యాత్మికములని త్రివిధము. జనించినదాదిగా నీ శరీరము కాలానుగుణముగ మార్పునొందుట శారీరక పరిణామము. అక్షరాభ్యాసము నాటినుండి పాండిత్యము సంపాదించుదనుక మానసిక లేక విద్యా పరిణామము. అట లౌకిక విషయములగాక దైవిక విషయముల నభివృద్ధినొందుట ఆధ్యాత్మిక పరిణామము. ఈ త్రయమున నాధ్యాత్మిక పరిణామమే ఉత్తమోత్తమమైనది. ఈ పరిణామమును బొందుటయే జీవిత పరమావధిని గాంచుట యగును. ఎచ్చోటనున్నను, ఏ పతులనున్నను తన అభివృద్ధిని గూర్చియే జింతించుచు, దానికై తపించుచు, జిట్టచివరకు దన గమ్యమును పొందుటయేగదా మానవలక్షణము! అందుచే మన గదాధరుడు పైవచింపబడిన పరిణామత్రయమున నుత్తమోత్తమమైన ఆధ్యాత్మిక పరిణామమునొంది, ప్రపంచమున

కెట్టి తారణోపాయమును బ్రసాదించెనో యిక ముందు గ్రహించెదముగాక !

ఇట్లు కొంతకాలము జరుగ, గదాధరుని దృష్టి యింకను బ్రపంచమున బ్రవేశింపక నతీతముగ నుండుటచే ననుజుడు గాంచి, ఒక దినమున 'సోదరా, విద్యలేక యిట్లు ఎంత కాలము మనగలవు ? 'విదా విహీనః పశుః' విద్యా విహీనుడు పశువుగ బరిగణింపబడుట నీవు గ్రహింప వైతివిగదా' అని మెల్లన దమ్ముని మందలింప, 'అన్నా ! నీవు వచించినది సత మే. కాని యీ చదువు పొట్టకూటికిగాక భగవత్సాక్షాత్కారమున కుపయుక్తమగునా ? అందుచేత నీ యశాశ్వత విద లకై నామనస్సు ప్రాకులాడజాలకున్నది. శాశ్వతమగు భగవంతునిజేర్చు విద కై నా హృదయ మారాట పడుచున్నది. అనిత ములగు వీని కాతురత జెందనేల ?' అని తీవ్ర భగవదావేదనా తప్త హృదయముతో గద్గదస్వరమున జవాబొసంగెను. తాను గీర్వాణభాషా కోవిదుడైనను, సకల శాస్త్రముల నభ్యసించిన వాడైనను, తాను గ్రహింపజాలని సత మును జిరుప్రాయమునగల తము డు తనకు బోధించుటకు, విశాలహృదయ సంపన్నుడగు రామకుమారుడు సంతసించి, ఒక్కమాటనైన బలుకక, ఆతని యిష్టానుసారముగనే బ్రవర్తించిన శ్రేయోదాయకముగ నుండునని యూరకుండెను. తన యథార్థతత్త్వమును ఎట్టి జంకు గొంకులును లేక అన్నకు దెలియజెప్పిన గదాధరుడు స్వేచ్ఛగ భగవదన్వేషణాయత్తచిత్తుడై తనరొందెను.

కలకత్తాకు జేరిన పిమ్మటనైన మన గదాధరుని దృక్పథమున రామకుమారుడు గోరిన నెవ్విధమైన పరిణామము గోచరింపకుండెను. తన కనిష్ఠసోదరుడు మిగుల గారాబముగా బెరుగుటచే నెట్టిగట్టిమాటనైన దా బలికిన నాతని మనస్సునకు నొప్పి కలుగునో యని మనమున భావించి, రామకుమారుడు తాను ప్రతిదినము జేయుచుండిన దేవతార్చనాదికార్యములజేయ దమ్మునికి మెల్లగజెప్పి సమ్మతింపజేసెను. గదాధరుడును మనంబున నమందానంద భరితుడై యన్నగారి యాజ్ఞాబద్ధుడై శ్రీమంతుల యిండ్ల కడు భక్తియుక్తుడై, తన్మయుడై వారివారి యిష్టదైవముల బూజించుకాలమున భగవంతునియందు లగ్నచిత్తుడై మెలగుచుండెను. ఈ బాలుని అర్చనా విధానమునకు నా గేస్తులు ఆశ్చర్య సంభ్రమముల దమ వ వహారముల మరచి తమ యిష్టదైవములందే దృష్టి నుంచి తన్మయులగుచుండిరి. అవును, పూజ యనిన నదియే గదా! ఏకాగ్రతను సాధించుటకై మన వేదమాత ఉపాసనమును బ్రథమ సోపానముగా నిర్దేశించెను. చిత్తలగ్నతకు నొక మూర్తిని బ్రథమమున నిడికొనిననంత ఆ మూర్తి వైదొలగినను నా ఏకాగ్రతకు భంగము వాటిల్లదు. కాన 'ఆదౌ స గుణ మాశ్రిత నిర్గుణం చ తతః పరం' అనియే శ్రుత్యాదేశము. అందుచే ముందు మూర్తిని గ్రహించి ధ్యానించుట భక్తియనియు, నటుపై మూర్తిరహితముగ ధ్యానించుట జ్ఞానమనియు దాత్పర్యము. అర్చకుడట్టి చిత్తైకాగ్రతతో నర్చనాదుల సలుపుచుండ వాని ఆ భావములను నితరులగూడ నావరించుటయం దాశ్చర్యమేమి? అట్లు

గాని-చో బరుల భావములు వారి ఏకాగ్రతకు భంగము కలిగించునుగదా! అట్టి విధమున భంగము కలుగుటయు, దాని నవరించుటయు జరిగిన సంఘటన మొండు మన గదాధరుని జీవితమున గోచరము. రాణీరాసమణీ నిర్మిత దక్షిణేశ్వర దేవాలయమున గదాధరుడు ఒకనాడు భవతరణీ కాళికాదేవిని బూజించుచు, నామెయందే మనస్సును లగ్న మొనర్చి యుండు సమయమున, దేవాలయాధికారిణియు, జగన్మాత భక్తురాలును అగు రాణీరాసమణి తన సేవకులతో దేవీ దర్శనార్థమరుదెంచెను. కాని గదాధరుడు భక్తి తన్మయత బూజాదుల నొనర్చుచు ఆమె రాకనే గమనింపడయ్యెను. ఆమెయు నొకచో నాసీనయై భక్తిపరవశత నర్చనాదుల వీక్షించుచుండెను. ఇంతలో నా ఏకాగ్రతకు విఘ్నము వాటిల్లు నొక వ్యాజ్యవిషయమగు భావన నామె మనమున నుదయింప దానినిగూర్చి జింతించుచుండెను. ఈ భావముచే గదాధరుని ఏకాగ్రత భగ్నమై, అతడామె దెస బరికించి 'ఇచ్చటను యీ యపవిత్ర భావములే?' యనుచు నామె చెంపపై చెళు న కొట్టెను. అంత చెంతనేయున్న ఆమె పరిచారకు లది గాంచి గదాధరుపై గలియబడ నుంకించుసమయమున, సూక్ష్మబుద్ధియు, దన దోషమును గుర్తెరింగిన రాణి వారిని వారించి 'ఇక్లేల అగౌరవముగ బ్రవర్తించెదరు? తప్పుచేసినవారి శిక్షించుట యుక్తమే. బిడ్డ లోపముల దండ్రిగాక ఒరులెవరు సరిజేయగలరు? ఇంక నెప్పుడిట్టి కార్యముల జేయవలదని నాతల్లి యాదేశమిది' యని బలుకుచు వినమ్రమయై బుత్రికవోలె గదాధరునికి సాష్టాంగ మొనర్చినది. పై దృష్టాంతమును

గాంచిన భగవంతుడుగాక నన మంతయు నా మహాపురుషు లకు వ ముగ జేచును. అట్టి ప్రవిధాన నేకాగ్రత సాధిం చుటచేతనే తరా త నాతడు యతికులావతంసుడై యొప్పారెను.

దక్షిణేశ్వరాలయము

కలకత్తా ప్రవేశమునుండి గదాధరుడు శ్రీరామకృష్ణు డని ప్రఖ్యాతుడగుటచే నిక నతని శ్రీరామకృష్ణుడనియే వచిం చెదముగాక. ఇట్లు శ్రీరామకృష్ణుడు రామకుమారునితో గల కత్తానగరమున వాసంబుండుకాలమున, నతని భవిష జ్జీవిత నాటకమున ప్రముఖపాత్ర ధరించిన జమీందారిణియు దయార్ద్ర హృదయయు, జగన్మాతృ భక్తురాలును అగు రాణి రాస ణియను వనితారత్నము కలకత్తలో నుండెను. ఆమె జాతియందు పల్లెస్త్రీయైనను సద్గుణములందుమాత్రము కొర వడినదిగాదు. ఇట్టి భక్తురాలు, తన యల్లుడును భక్తుడును అగు మధురనాధునికి జమీను నొప్పగించి, భక్తుల కాకర మును, యాత్రికుల యఘపుంజముల దన పవిత్రతచే బార ద్రోలి ముక్తిబొంద నర్హత ప్రసాదించి విశ్వనాథ దర్శనము నకై బంపుచున్నదో యనునట్లుండు పావన గంగానదీ తీర మునగల వారణాశిని దర్శింప ప్రయాణమయె ను. లక్షాధి కారిణి గాన ననేకమగు పడవలలో నామె ప్రయాణము గంగపై సాగించుచు, బగలంతయు వస్తుసామగ్రిని సర్దుకొను టకై వినియోగించియుండుటచే నలసి, గంగానదీ మందమారు తములు చల్లగ వీచుచుండ నించుక గనుమూసెను. అంత

నామెకు ఒక దృశ్యము గోచరించెను. అందు తన యిష్టదైవమైన కాళికామూర్తి సాక్షాత్కరించి 'నీవు కాశికి బోనేల? ఇచట నాకొక ఆలయమును నిర్మించి నన్నందు బ్రతిష్ఠింపుము. అచ్చట నేను భక్తుల పాలిట గల్పతరువునై నివసించెదను. లెమ్ము' అని హెచ్చరించెను. ఆమెయు దిగ్గున లేచి, పడవలనలు నాపుచేయించి, ఆ స్థలము కలకత్తకెంతదూరమున గలదని విచారించి, పండితుల రావించి, ఆ ప్రదేశమును బరిశీలింపజేసెను. ఆ ప్రదేశము దేవీప్రతిష్ఠకు అనుకూలమైనదిగా నా బండితవర్గము తెలుప నామెయు మిగుల సంతసించి, కాశీయాత్రను విరమించి, కలకత్తకు దిరిగివచ్చి, ఆలయ నిర్మాణమునకై యిరువది ఎకరముల స్థలము 1847 వ సంవత్సరమున గొని, అందు నిరా ణమును శిల్పాచారు ల రప్పించి పవిత్ర గంగానదీ తీరమున బ్రారంభించెను. ధన మధికముగ వ య పరచి ఆలయమును మిగుల సుందరముగ నామె నిర్మింపజేసెను. ఆలయనిర్మాణము పూర్తియయిన పిమ్మట, ప్రతిష్ఠా ముహూర్తమును ఏర్పాటు గావించి, ప్రతిష్ఠా కార కలాపమును నిర్వహింప నామె పండితుల నాహ్వానింప, నామె శూద్రస్త్రీ యను నెపమున వారు నిరాకరించిరి. దాని కామె వగచి, దేవిని బ్రార్థించుచు మార్గమునకై యోచించుచుండ రామకుమారుని పాండిత్యమును, విశాలతత్త్వమును గూర్చి యాలకించి ఆమె అతనికి ఆహ్వానమంపెను. రామకుమారుడు జమీందారిణియొక్క వర్ణాదికమును గాక హృదయమునకు బ్రాధాన్యతనొసంగి, ప్రతిష్ఠా ముహూర్తమును నిర్ణయించి, 1855 వ సంవత్సరము మే నెల 31 వ తేదీన నారమణీయ

దేవాలయమున లోకోపకారిణియు, భవతరణియు నగు కాళికామూర్తిని ప్రతిష్ఠాపనము గావించెను. కేవల మాచార పరులై యొప్ప పండితులుమాత్రము దీనికి సమ్మతింపకపోయి నను అధిక పండితలోకము సంతసించెను. ఏదెట్లున్నను, చేతన మూర్తియై దివ్య శోభతో దేవిమాత్రము ప్రకాశింప దొడంగెను. అంతటి ధనవ్యయమున గట్టబడిన ఆ దేవాలయ మెంత గొప్పదియో చదువరులే యోచించి నిర్ణయించుకొందురు గాక!

మొత్తమునకు రాష్మణి తొమ్మిదిలక్షల రూపములను వ్యయ మొనరించెనట! ధనసంపత్తి కలుగుటయు బూర్వ జన్మ సుకృతమే. కాని అంతమాత్రముచే పరమ సుసాధ్యము కాదు. దానికిని సత్క్రమోపయోగమును శాస్త్రము నిర్దేశించి నది. ధనమునకు దాన, భోగ, నాశములని త్రివిధగతులు గలవనియు, నందు దాన, భోగములులేని సంపదకు మూడవ దగు నాశము తప్పదని భర్తృహరి వచనము. తానసుభ వింపక, బరుల కిడక దారిద్రత నుండుచు, మమకారముచే వ్యయమొనర్పక యుండుట ప్రపంచమున విస్పష్టము. కాని ధనముచే ముక్తిని బడసినట్లు శాస్త్రమున గానరాదు. అందుచే నే కొలదిమంది అదృష్టవంతుల ధనమో దేవాలయములకు, సత్పురుషుల సేవా భాగముల కుపయోగింపబడి వారు ధన్యులయెదరు. అట్లు రాణీరాసమణి వ్యయప్రయాసలకోర్చి గంగాతీరమున రమ్యమగు దేవాలయమును నిర్మింప ఆమె జామాతయగు మధురబాబు అవతారవరేణ్యుడు సాధనావతారమగు శ్రీరామకృష్ణుని, రాజ్యపాలనా సమదు

లును ధీరోదాత్తులునగు నా గురువరేణ్యుని యువక శిష్య
రత్నముల సేవాతత్పరుడై వారికి సర్వవసతుల నేర్పరచెను.
ఆయత్తయల్లుండ్ర త్యాగమే త్యాగము. అది సర్వాదర్శము,
ఆచంద్రార్కము ! ప్రతిష్ఠానంతరము దేవికి నిత్యనివేదనాదు
లొనరింప నెవ్వరును ముందుకు రాకుండుటచే మరల రాణి
యొక్క ప్రార్థనల మన్నించి, రామకుమారుడే ఏతత్కార ము
నకు బూని అర్చకు డేర్పడునంతవరకు అర్చన సాగింప నంగీక
రించెను.

అ ర్చ న ము

శ్రీ రామకృష్ణుడు ప్రతిష్ఠా ఉత్సవముల వీక్షించుటకు
గలకత్తనుండి దక్షిణేశ్వరమున కరుదెంచి, ఆనందమున నందు
పాల్గొనికలకత్తకు తిరిగి వెడలెను. కాని సోదరుడు దక్షిణే
శ్వరమునుండి తిరిగి రాకుండుటచే మన రామకృష్ణుడు దక్షిణే
శ్వరమున కేగ, రామకుమారుడు సర్వమును దెలియజెప్పి,
మన రామకృష్ణునికూడ ఆలయమున నివసింపగోరెను. కాని
ప్రథమతః శ్రీ రామకృష్ణుడుగూడ శూద్రధనమును స్వీకరింప
నొల్లక, ఆలయ ప్రసాదమును భుజింపక, స్వయముగా గంగా
తీరమున, నాపవిత్ర తోయముల వంట గావించుకొనుచు,
సాధనను దీవ్రముగ నొనర్చుచుండెను. అధిక భక్తిశ్రద్ధలుగల
మన రామకృష్ణునిగాంచి, ఆలయాధికారియగు మధుర
నాథుడు మిక్కిలి సంతసించి, దక్షిణేశ్వరీ కాళికార్చనము
సేయ నాతని మిగుల యర్థించెను. కాని స్వతంత్ర జీవియగు
శ్రీ రామకృష్ణుడు సమ్మతింపక; తన తీవ్ర సాధనల మునిం

యుం డెను. ప్రప్రథమమున సాధకుడు నియమముల తు, చ, తప్పక ననుసరింపవలయునని; పిదప నియమముల నతీతింప వలయుననియు, అనగా నవ్యాక్తముగనే నియమాతీత తి కలుగనలయునని, సర సాధకలోకమునకు బోధించుటకో యనునట్లు, మన రామకృష్ణుడు అర్చకత మునేగాక, ఆలయ ప్రసాదమును గూడ స్వీకరింప నిరాకరించెను. తా మాచరిం చియే గదా యితరులకు బోధించుట !

పై రీతిగ దక్షిణేశ్వరమున నిస్సంగుడై, తపోనియ ముడై వసించుచు దనకు దోడుగ హృదయరాముడుండ జీవిత పరమావధికై యతడు యత్నించుచుండెను. ఇట్లుండ నొక నాడు మధురబాబు శ్రీరామకృష్ణునిగాంచి వినమ్రుడై దేవీ యర్చనము గావింప న ంచెను. దేవి యాభరణముల సంరక్ష ణకు వేరొకరున్నచో దా పూజాదుల నల్ప నమ తించెద నని శ్రీ రామకృష్ణుడు వచించెను. హృదయు డా బాధ్యత వహింప సమ్మతించెను. అంత మధురనాథుని హృదయసాగరమున నానంద తరంగములకు మేరలేలేవు. ఇన్ని దినములనుండి దేవీ సన్నిధానమున శ్రీ రామకృష్ణు నర్చన కుంపనలయునను యత్నమునాడు దేవీ యనుగ్రహ ముచే సఫలమైనదని విశ్వసించి, అమితానందము నొందెను. విరాగయుక్తుడగు మన రామకృష్ణుడు దేవిని ఆభరణములచే నలంకరించుచుండ హృదయరాముడు పిమ్మట వాని జాగ్రత్త పరచుచు, రామకృష్ణుని చిత్తమును నిశ్చింతగ దపమునందు మగ్నతనొంద నవకాశ మొసంగెను. ఆలయ నిరా తయగు రాస్మణియు నధికారియగు మధురుడున్నూ అవ్యాజముగ మన

రామకృష్ణునందు భక్తిప్రపన్నులై శ్రీరామకృష్ణుని అర్చకత మున దేవి సంతుష్టయగుననియు, అతని యలంకారములతో నద్దేవి సజీవకళలతో నొప్పారుచుండుననియు విశ్వసించిరి. అవును, భవిష్యత్తున పావనమూర్తియు, ప్రేమస్వరూపుడును, తాగధనుడును అగు మన రామకృష్ణునికి దమ ధన మాన ప్రాణముల నర్పించి ధన్యతబొందు ఆ రాసణీ మధురులు నాడు రామకృష్ణుని యర్చనకై యర్థించుట ఉచితమే గదా!

ఇట్లుండ, ఆలయ ప్రాంగణమునగల రాధాకృష్ణ మందిరమున నర్చకుడైన క్షేత్రనాథుడు, శ్రీ కృష్ణమూర్తిని బడక గదికి గొంపోవుచు గాలుజారి నేలపడెను. అతని చేతనున్న శ్రీ కృష్ణమూర్తియొక్క కాలు విరిగెను. దానిచే గుటుంబమున కే. ముప్పు వాటిల్లునో యని రాసణీ మధురులు ఆందోళనము సెంది, పండితుల విచారింప, విరిగిన విగ్రహము అర్చనకు త్యాజ్యమనియు, దాని గంగానదిలోవేసి, ఆ స్థానమున నూతన విగ్రహమును ప్రతిష్ఠింపవలయుననియు జెప్పిరి. క్రొత్త విగ్రహ నిర్మాణమునకు ఆజ్ఞనిడెనేగాని పూర్వవిగ్రహమును గంగ కర్పింప రాణికి మనసొప్పక, బాధ జెందజొచ్చెను. ఇంతలో నామె మనోవీధికి మెరపువలె రామకృష్ణుడు తోచ, మధురుని బిలిచి, 'ఈ విషయమున శ్రీరామకృష్ణుడెట్లు వచించిన నట్లొనరింతము. ఈ విషయమును అతడే తీర్మానింపగలడు' అని వచింప, మధురుడు శ్రీరామకృష్ణుని యీ విషయమున సలహా నడిగెను. ప్రపంచమునే మరచి, 'ఎప్పుడు భగవద్దర్శన ప్రా-

యగునా ?' యని వర్షమునకై నిరీక్షించు చాతకమువలె వేచియున్న శ్రీరామకృష్ణుడు సర్వము నాలకించి, 'విగ్రహము యొక్క కాలు విరిగినదని నూతన విగ్రహమును బ్రతిష్ఠించుటయా? రాణి యల్లుని కాలు విరిగిన మరొకని స్వీకరించుట గాక చికిత్స గావింతురుగదా? అట్లే ఆ విగ్రహమునకు గాలునతికించి పూజగావింపుడు' అని హృదయములో నార్తితో మన రామకృష్ణుడు వచించెను. అంత రాసమణి సంతసించి, దాని సరిజేయు భారమునుగూడ శిల్పాచార్యుడైన మన రామకృష్ణునందే యుంచ, నతడు ఆ విగ్రహమునకు విరిగిన కాలును తగిలించి సరిజేయ, ఎవరును విరిగినచోటును గానజాలరైరి. మన రామకృష్ణుడెంతటి శిల్పచాతుర్యము గలవాడోగదా! అవును, విచ్ఛిన్నమైన జీవఖండమును పరమాత్మతో నభిన్నముగ నేకమొనరింప బ్రజ్ఞగలవాడు యిట్టి అచేతనముల సంయోగ మొందించుటయం దాశ్చర్య మేమి? నాటనుండి ఆరాధాకాంత ఆలయ అర్చకుడైన క్షేత్రనాథుని దొలగించి, మన రామకృష్ణుని అర్చకునిగ మధురబాబు నియమించెను.

నాటనుండి రాధాగోవిందాలయమున నర్చకుడై యన్ని కార్యముల నతడు మరచి, భక్తి తన్మయత్వమున జక్కగ నాదేవుని యలంకరించి గంటలకొలది బూజగావించెడివాడు. ఒక్కొక్కతరి, నిశ్చలుడై గంటల పర్యంతము శ్రీకృష్ణ సన్నిధానమున నట్లే కూరుచుండువాడు. పూజాసమయమున నదేకచిత్తుడై యర్చించుచుండువాడు. రామకుమారుడు యోచించి మన రామకృష్ణునికి కేనారాంభట్టాచారియను

నొక శాక్తేయునివద్ద శక్తిమంత్రము నుపదేశింపజేసి, కాళికా పూజ గావింప మనరామకృష్ణుని గోరెను. కాళికాసన్నిధానమున పూజ గావించి జపించు మహదవకాశము లభించుటకానందించి, రామకృష్ణుడాదేవి నెవ్విధమున గొల్చి, విలపించి, ఆమె దర్శనభాగ్యము నొందెనో మున్నగు రహస్యముల గ్రహించెదముగాక!

కా దర్శనము

ఇప్పటినుండియే మన రామకృష్ణుని జీవిత గ్రంథమున నొక నూతనాధ్యాయము ప్రారంభము. తమ్మునికి తన యర్చనా బాధ్యత నొప్పగించిన రామకుమారుడు విశ్రాంతి నపేక్షించి, కామారిపుష్కరిణికి బో సంకల్పించి, మార్గమధ్యమున నకస్మాత్తుగ మరణించెను. రామకుమారుని మరణము ఖుదీరాముని మరణమువలె రామకృష్ణుని గలచి వైచెను. 'ఆయురగ్నిసంతప్త లోహస్థ జలబిందువత్' ఆయువైనను అగ్నిసంతప్త పాత్రయందలి జలకణమువోలె క్షణికమైనదనియు, అట్లు ఒక్క ఆయువుమాత్రమే కాక 'దేహేంద్రియ ప్రాణ మనోఽహ మాదయః సర్వే వికారా విషయా స్సుఖాదయః। వ్యోమాది భూతాన ఖిలం చ విశ్వ మవ్యక్తపర్యంతమిదం హ్యనాత్మా॥' దేహేంద్రియ ప్రాణ మనోహంకారాదులును, వికారములగు సర్వ విషయ సుఖములును, వ్యోమాది పంచభూతములును, అవ్యక్త పర్యంతమగు నీ సకల విశ్వమును అనాత్మయే. అనగా ఆత్మ వ్యతిరిక్త సమస్తము అనిత్య మని శాస్త్రవాక్యము. కాన ప్రాపంచిక

సౌఖ్యములు చంచలములనియు, వాని నన్వేషించుట వ్యర్థమనియు, ఈ జనన మరణ పరంపరనుండి బయల్పడు విధానము నెరుగుటయే ముఖ్యమనియు, 'విహాయ కామాన్ యః సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహః। నిర్మమో నిరహంకారః సశాంతి మధిగచ్ఛతి॥' ఎవడు సర్వకోర్కెలను వర్జించి, నిస్పృహుడై, నిర్మముడై, నిరహంకారుడై యుండునో వాడు శాంతిని పొందగలడు అను గీతావచనము ననుసరించి, శాంతి కాముడగుటచే ప్రపంచవిషయములపై ననహ్యత అతనికి కలిగెను. ఈ ప్రాపంచిక సుఖములు 'తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే' కర్మచే చేయబడిన ఫలితము లెట్లు ఈ లోకమున నశించుచున్నవో, అట్లే పుణ్యార్జిత ఫలములుగూడ పరలోకమున క్షీణించును అను ఛాందోగ్యశ్రుతి చందమున నశించువని భావించి, 'సంగం త్యక్త్వా సుఖం వ్రజేత్' సంగమును త్యజించి ఆనందమును పొందవలయును ననునట్లు సంతృప్త హృదయుడై మన రామకృష్ణుడు కాళికాదేవిని జననిగ సంబోధించుచు, ఆమెయొక్క భయంకరత్వమును గాంచక అర్చనము చేయసాగెను.

అనుదినము బాలుడయ్యును, వానిచే జగజ్జనని కాళిక నలంకరించుచు, శాస్త్రయుత పూజ నతడు గావించుచుండెను. క్రమక్రమముగ నతని దేవి సందర్శనాకాంక్ష యధికమై హృదయము అగ్నిచందమున తపింప నిద్రాహారముల వర్జించి, యహర్నిశములు దేవీచింతన, అర్చనలందే కాలము గడుపుచు, నార్తి సంఘము నమితమై బాధించుటచే తీవ్ర

సంతప్తహృదయుడై, యొక్కొక్క దినమున 'అమ్మా, నీవు ప్రేమస్వరూపిణివికావా? 'యా దేవీ సర్వభూతేషు ప్రేమరూపేణ సంస్థితా' సర్వభూతకోటియందు నీవు ప్రేమరూపమున నుంటివనిగదా గ్రంథము లనేకములు వచించుట? అమ్మా, సకలసృష్టిని జనింపజేసినది నీవేయైనచో నీవు చేతనమవుగదా, కాని యిట శిలారూపమున నుందువా?' అని యామూర్తిని సంబోధించుచు, నున్మత్తునివోలె నతడు ప్రలాపించును. దేవీ సమీపమునకేగి ఆమె నాసికాగ్రమున తన వ్రేలినిడి ఆమెయొక్క ఉచ్ఛ్వాస నిశ్వాసముల బరీక్షించి, సంతసించి, 'అమ్మా, నీవు నాకేల గోచరింపవు? క్షణికములును, తుచ్ఛములును అగు యిహసుఖములకై నేను ప్రాకులాడుటలేదే? అవి నాకు వలదే? అమ్మా, నీ దర్శనభాగ్యముచే, నీ చిరునవ్వులొల్కు వదనారవిందము నొకసారి గాంచి ఆనందింతుచే? అన మేమియు నాకు వలదమా! జనన మరణ దుఃఖప్రవాహమున మునుగువారికి ముక్తిప్రదాయినివి నీవైయుండ నీవుగాక నాకింకేది కావలయును? నీవింకను జాగుచేసినచో దినములు దొర్లుకొలదిని మృత్యువు సమీపించి, నా తనువును కబళించునుగదా? ఆ మృత్యువు నాపై దయదలంచునా? కాన నోఅమా, నేను మృత్యువాతబడకమున్నే నీ దివ్యదర్శనభాగ్యమును యీ నీ పుత్రునికి బ్రసాదింపుము. నీవు భక్తులపాలిటి గల్పవృక్షమను మాటలు వమ్మానా? లేక నా పిలుపు నీకందుటలేదా? అమ్మా! ఒక్కసారి నాకు నీదర్శన మొసంగినగాని నేనిక మనజాలను. నిన్ను విడనాడి యింకెన్ని దినములిట్లు జీవచ్ఛవముపలె నే

జీవించుట? మరణము! నీ దర్శనమే నాకు ధనత్వము నొసంగును. లక్ష్మి, భవతరణీ, మోక్షప్రదాయినీ, ప్రేమస్వరూపిణీ, పుత్రుడనైన నా దర్శనమీయవే. నీ వియోగము నిక నే భరింపజాలను" అని దుఃఖాక్రాంతుడై తల్లిని బాసిన శిశువు చందమున ఆక్రందనము జేయుచు, మార్గాంతరము గోచరింపక, దక్షిణేశ్వరి సాక్షాత్కారము నొందని తన జీవితము నంతమొందింప నిశ్చయించెను. అట్టి యసమానమును, విషాదమును అగు సమయమున, మన రామకృష్ణుని దృష్టి, దేవీ హస్తమునగల నిశితఖడ్గముపై ప్రసరింప, దక్షణమే యద్దాని నతడు గ్రహించి యాత్మహత్యకే సంసిద్ధమయ్యెను. తనకొరకు సర్వమును త్రోసిపుచ్చి, తననే పరమ గమ్యముగా నెంచి, తన దివ్య దర్శన మహాభాగ్యమునకు జపించుచున్న యాభక్తవరేణ్యుని, యా మహానుభావుని, తన ప్రేమైక పుత్రుని ప్రేమస్వరూపిణియగు విశ్వేశ్వరి చూచుచు నూరకుండగలదా! మందహాస చంద్రికలల్లన ముఖమున జిందులు త్రొక్క, నాయమృత కిరణసందోహమును ఆ బిడ్డనిపై వెదజల్లుచు, నత్యంత మనోహర తేజోరూపమున నా త్రిలోకజనని మన రామకృష్ణునికి ప్రత్యక్షమయ్యెను. తత్క్షణము శ్రీ రామకృష్ణునకు బాహ్యస్మృతి పోవ ఆ దివ్యానంద నిమగ్న చిత్తమున నతడు లీనమై కొంతకాలముండెను. తా మున్నెన్నడెరుంగని అపూర్వానందమును బొంది ఆ యమ్మను 'అమ్మా' యనుచు నతడు కన్నుల దెరచెను.

నాటనుండి మన రామకృష్ణుని చిత్తప్రవృత్తులయందు గొప్ప పరివర్తన మేర్పడెను. ఆ దివ్యదర్శన మాధుర్యము

నొకపర్యాయము రుచిజూచి యుండుటచే, దానితో దృప్తి గాంచక నాతని యపూర్వ హృదయ మెల్లవేళల దేవీ సాక్షాత్కారవిభూతికై, దేవీసాన్నిధ్య మహాభాగ మునకై తపించు నధికతర సాధనలయందు నిమగ్నమయ్యెను. తత్ఫలితమున, పూజాకాలమున దన్మయుడై పూజాపాత్రలలో ద్రవ ములు పూర్తియైనను గమనించుకొనలేని పరాయత్త చిత్తమునన్లే అతడు హస్తమును ద్రిప్పుచుండును. ఒక్కొక్క పర్యాయము ఆ పుష్పాదులచే దననే పూజ గావించుకొని యనంతరము దేవిని యర్చించును. దేవికి నివేదన గావింప భోజ ముల దెచ్చి 'అమ్మా వీని నారగింపుము. అవును, బిడ్డ భుజింపనిదే తల్లి ఎట్లు భుజింపగలదు!" అని పరాభక్తి తన యత నతడే నా నివేదనా భాగమును గొంత భుజించి పిమ్మట దేవికి యర్పించును. మరియు అమ్మ వారిని నిద్రబుచ్చుటకై ఆమె మూర్తిని శయ్యపై పరుండ బెట్టి కీర్తనల బాడుచు, 'అమ్మా, నిదుర రాకున్నదా? శిశువైన నన్నుగూడ నీప్రక్కనే పరుండమని నీ యభీష్టమా? అని యతడుగూడ దేవితో బవళించును. భయంకరాకృతిగల ఆ కాళీమూర్తిలో భయమును దీసివైచి, 'అమ్మా! అమ్మా!' యనుచు మాతృ ఉపాసన మహిమచే జనవున నామె సన్నిధి నతడు మెలంగి, ఆ యుపాసనయందు సిద్ధిని గాంచెను. 'యస్య యాదృశీ భావనాతస్య తాదృశీ సిద్ధిః' అనియు, 'యం భావం దర్శయే దస తం భావం న తు పశ్యతి' అనియు పసంఖ్యాక శ్రుతి స్మృతి వచనములుగదా! **ఆయుపాసనా ఫలితముగ నా మాతృ గౌరవముచే ఝా**

మాత యగు కాళీమాయినే గాక, సర్వనారీమణుల గూడ 'విద్యాస్సమస్తాస్తవ దేవి భేదాః స్త్రియస్సమస్తాః సకలా జగత్సు త్వయైకయా పూరితమంబ ఏతత్' ఈ ప్రపంచమున గల సకల విద్యలును, అఖిల స్త్రీ సమూహమును, నీయంశములే. నీచేతనే యీ నిఖిలము సంపూర్ణమై యున్నది అను తంత్రోక్తి సర్వమునందు నా మాతృరూప దర్శనమునే గాంచుచు మన రామకృష్ణుడు ఆనందింప దొడంగెను.

సర్వమును మాతృభావమున దిలకించు వాని నే కల్మషము సోకదుగదా! అదియే గదా పరమపవిత్రత! ఆ పవిత్రతయే ఆధ్యాత్మికానందోపభోగముల బొందించునది! అట్టి పవిత్రతను నాతిగాగొని 'న గామధమ్మో నిగమస్స ధమ్మో, న చాపియం ఏక కులస్స ధమ్మో! సబ్బ లోకస్స సదేవ కస్స ఏసేవ ధమ్మో యదిదం అనిచ్చతాతి॥' సకల వస్తువులు అనిత్యములు. ఈ యనిత్యములు యొక గ్రామము, నగరము వంశమునకే గాక సర మానవులు దేవతలకు గూడ అన్వయించును అని బుద్ధభగవానుడు వచించినట్లు, సకలమును అనిత్యముగా దృఢభావముచే ప్రపంచము నేవగించి, ఒక్క పరమేశ్వరియే శాశ్వతానంద ధామమని విశ్వసించి, బాహ్య ప్రపంచమున స్మృతి గాంచక, ఒకసారి ఆమె ప్రత్యక్షమైనను సంతృప్తి నొందక, ననవరత మాదేవి సన్నిధాన ప్రాప్తి మకరందాస్వాదనాబుద్ధి కాలమును మరచి, రాత్రింబవళు మన రామకృష్ణుడు సాధనా నిమగ్నత మరలనొందెను, ఆ నిర్మల

భక్తికి ఆ నిష్కల్మషఆర్తికి ఆ పవిత్ర ప్రేమకు, ఆ సంపూర్ణ త్రా గమునకు నా లోకేశ్వరి ముదమంది, యిక నాలస్యము గావించిన అతని తను వకారణముగ మృత్యువాతబడుననియు, దాని సహాయమున నతడు లోకమున జేయవలసిన ఘనకార్య ములు చాల గలవనియు, ముముక్షువుల కాదర మగు నీవిశాల వృక్షమును, సంసారాగ్ని తప్తులగు నసంఖ్యాక మానవకోటి విశ్రాంతికై యాశ్రయింతురనియు, నా మాతృస్వరూపిణి మదినెంచి, మాతృప్రేమ విలసితమైన చూడ్కులతో, మృదు మధుర వచనములతో దన భక్తునికి, తన పుత్రునికి ప్రత్య క్షమై, 'అమ్మా' యని అతడు పిలిచినంతనే 'ఓ' యని బలు కుచు, నతని నర బాధ తల వహించి ఆనందమును జేకూ ర్చెను. 'తల్లీ, నేను యంత్రమును. నీవు దానిని త్రిప్పు యంత్రిణివి. యంత్రమునకు గుణదోషములు లేవుగదా! అట్లె నాకును దోషములుంటవు. నీవెట్లు నడిపిన నేనట్లు మెలగుదును' అనుభావన శ్రీరామకృష్ణు హృదయమున గాఢమై యొప్పెను. 'యంత్రస్య గుణదోషా న యంత్రిణః పురుషో త్తమ! అహం యంత్రం భవాన్ యంత్రీ మమ దోషో న విద్యతే!' అను ఉత్తర గీతానుగుణ్యముగ నింక నాదేవిగాక యతని బాధ తల వహించు వారెవ్వరు? నిరంతర దేవీదర్శన భాగ్యముతోనైన దృప్తినొందక నా దేవి సహాయమున నెట్టి యమూల్య విషయముల మన రామకృష్ణుడు గ్రహించెనో మనమిక యెరుంగ యత్నింతము.

వివిధ సాధనలు

'శక్తి జ్ఞానం వినా దేవి నిర్వాణం నోపలభ్యతే' శక్తి జ్ఞానములేక అమృత నిర్వాణపదవి యలభ్యము అను తంత్ర వచనానుసరణి సమస్త విశ్వమునకు కర్త్రియై, సర్వాధారమును, సర్వమూలమును, శక్తిస్వరూపమును, ఆదిశక్తియు, పరాశక్తియునైన కాళికాదేవిని తన భక్తిపాశములచే బంధించి, సాక్షాత్కరింపజేసికొనిన మన రామకృష్ణునకు, ఇతరములగు రామకృష్ణాదిదేవతల నుపాసించి, సాక్షాత్కారము నొందవలయునను సంకల్పము జనించెను. పంచవిధభక్తులలో ద్వితీయమగు దాస్యభక్తిచే ఆనందరాముని దర్శనమునకై రామకృష్ణుడు పూనెను. ఆ దాస్య భక్తికి ఆదర్శముగ ఆజన్మ బ్రహ్మచారియు, నిర్వాణదక్షుడును, అయిన హనుమంతుని మన రామకృష్ణుడుపాసింపనెంచి, తానే స్వయముగ నా యంజనీసుతుడని భావించి, సాధనారంగమున ప్రవేశించెను. ఆ యుపాసనబలమున నతడు వానరమువలె నపకాహారముల గైకొనుచు, సదేకాగ్రచిత్తుడై దేవాలయ ప్రాంగణమునగల ఆమలక పంచవటీ వృక్షప్రాంతముల వృక్షములపై నధికముగ వసించుచు, శ్రీరామచంద్ర పాదారవింద దర్శన లాలసత మున మన రామకృష్ణుడు తపింపజొచ్చెను. ఆ యుపాసనా తీవ్రతచే రామకృష్ణునకు వెన్నెముక యొక్క యంగుళము పెరిగి తోకవలెనుండెను. శ్రీరఘువీర నామము గాక నన్య స్మరణములేని తీవ్రతనున్న మన రామకృష్ణుడు ఒకనాటి సాయంకాలమున పంచవటిక్రింద ఆసీనుడై గంగాభిముఖుడై యుండ, దేదీప్యమాన రూపమున వెలుగొందుచు,

ప్రేమమూర్తియగు నొక యువతీలలామ అలౌకిక తేజో మయమై గంగాతీరమున నిలువబడి యుండుటయు, 'ఈమె దేవతాంశయై యుండనోపు' అని రామకృష్ణుడు తలచు చుండ, నొక మర్కటము ఆమె ప్రక్క కరుదెంచి, నమస్క రించుటయు నతడు గాంచెను. ఆ దివ్య స్వరూపిణి జనకరాజ తనయయు, అయోనిజయు, శ్రీరామచంద్ర ప్రేమైక పత్నియు నైన సీతామహాదేవిగా నతడు వెంటనే గ్రహించి, 'అమ్మా' యనుచు నామె చెంతకరుగ, నామెయు మెల్లన చిరునగవుతో మన రామకృష్ణుని సమీపించి అతనియందు లీనమాయె ను. వెంటనే మన రామకృష్ణుడు చైతన్యమును గోల్పోయెను.

తర్వాత కొంతకాలమునకు జటధారియను నొక సాధు పుంగవుడు దక్షిణేశ్వరమున కరుదెంచెను. అతడు రామో పాసకుడై, అయుపాసనా ఫలితముగ, శ్రీరామచంద్రుని విగ్రహ మాతనికి పంచవర్ష బాలునిరూపమున గోచరింప, నామూర్తి కాతడు అనేక సేవలు జేయుచుండును. దీని నంత టిని మన రామకృష్ణుడు గాంచి, అధిక కాలము ఆ జటధారి వద్దనే గడుపుచుండ, నబ్బాలచంద్రుడు క్రమముగ రామ కృష్ణుని ప్రేమించుచు, విడువక వెన్నంటి దిరుగాడ జొచ్చెను. ఇక శ్రీరామకృష్ణునితో నుండ దన సంకల్పమనిగూడ జటధారికి ఆ బాలుడు వచించెను. జటధారియు మన రామకృష్ణుని మహి మాతిశయమును గ్రహించి, సంతసించి, సమ్మతించి, రామ లాల విగ్రహమును మన రామకృష్ణున కర్పించి వెడలి పోయెను. అంత రామకృష్ణుడు వాత్సల్యభావమున శ్రీరామ చంద్రు నుపాసించుచు, ప్రతిదిన మా దశరథనందనునితో

నాడుచు, పాడుచునుండెను. ఆ బాలరాముడును, తన కొంటె పనులచే, బాల చేష్టలచే రామకృష్ణునిపై నెక్కుచు, నల్లరి జేయుచుండువాడు. ఒకపర్యాయము తన కేదైన తినుబండారము వలయునని ఆ బాలుడు బాధింప, మన రామకృష్ణుడు కొన్ని యటుకుల నొసంగెను. వాని దినుచున్న నా రామలాలుని మృదు కోమలమైన నాలుక, అటుకుల గల పొట్టుచే గీచుకొని యించుమంత రక్తము స్రవించెను. దాని గాంచి మన రామకృష్ణుడు, 'అయ్యో! నేనెందులకు వీని బెట్టితిని? వెన్న మీగడలతో గౌసల్య ఈ బాలభాస్కరు నెంత యల్లారు ముద్దుగా సాకినదో నే నెంత కష్టము వాటిల్లినది' అని మనంబున నెన్నో విధంబుల చింతించి, రామచంద్రుని యూరడించి, పశ్చాత్తాపము నొందెను. వాత్సల్యభావమున సి తము మన రామకృష్ణుడు సాధించిన పిమ్మట నా రామలాలుడు అతనిలో నిలీనమయ్యెను.

'భగవంతుడొక్కడే పురుషుడు, ఆతని ప్రేమపత్నిని నేను' అను మధురభావము నవలంబించి, శ్రీ కృష్ణ సాక్షాత్కారము బడయ మన రామకృష్ణుడు నిర్ణయించెను మధుర భక్తిచే నా గోపాలబాలుని వశంవదుని గావించుకొనిన ధన్యజీవి రాధను ఆదర్శముగ గ్రహించి, స్త్రీ వస్త్రములను ధరించి తొలి రాధికారాణికై ప్రార్థించెడివాడు మన రామకృష్ణుడు. ఒకనాడు శ్రీకృష్ణ పరమాత్మ కాంతరంగిక భక్తురాలు అగు రాధ రామకృష్ణునికి ప్రత్యక్షమై అతనియందు ప్రవేశించెను. అంత దానే రాధికనను నిశ్చయమున నతడు తీవ్ర కృష్ణ విరహ వేదనను బొందుచు, అసమాన బాధ నను

భవించి అచిరకాలమున నీలవర్ణ శరీరుండును, యశోదానంద నందనుండును, జగన్మోహనాకారియునగు శ్రీకృష్ణభగవానుని దర్శించి అమందానందము నొందెను. శ్రీకృష్ణపరమాత్మయు మన రామకృష్ణునందు లీనమై మన రామకృష్ణుని సర్వస్వరూపునిగా గావించెను.

ఒకనాడు దక్షిణేశ్వరమునకు మహమ్మదీయ గురువగు గోవిందరాయి యరుదెంచిన, మన రామకృష్ణుడు అతనివలన ఇస్లాము మత రహస్యముల గ్రహించి, అల్లా నుపాసింప గడంగెను. మహమ్మదీయ సాధనావిధానమైన నవాజు ననుసరించుచు, అల్లా స్మరణ గావించుచు, ఆచార వ్యవహారములందును ఆ మతావలంబకుల ననుసరించుచు, నేకాగ్రతాచిత్తుడై మన రామకృష్ణుడుపాసించెను. త్రిరాత్రముల యుగ్రసాధనా ఫలితముగ మహమ్మదీయ సాధనాసిద్ధిని, అందలి మహాదనుభూతిని అతడు పొందెను.

ఈ మతాంతర రహస్యముల గ్రహించిన పిమ్మట మన రామకృష్ణుడు దక్షిణేశ్వరీ ఆలయ సమీపమునగల యదు మల్లికుని దోటయందు ఏసుక్రీస్తు నెత్తుకొనియున్న మేరీకన్యా చిత్రపటముగాంచుట తటస్థించెను. వెంటనే యతడు క్రైస్తవతత్త్వమును, క్రైస్తవమత సాధనా ఫలిత అనుభవములను గడింప వలయునని దలంచెను. తలంపు కలుగుట ఆలస్యమే కాని దాని నాచరించి తత్ఫలితమును బొందుటయందు మాత్రము రామకృష్ణుని విధానము అసమానము, కాన వెంటనే క్రైస్తవ మందిర గాయత్త మనస్కుడై తీవ్రవక షి యొనర్పగడంగెను.

అంత మూడవ దినమునకే రామకృష్ణుడు పంచవటియందు దన యాతననుభవించుచుండ, దివ్య తేజము ముఖంబున దాండవింప, సుందర స్వరూపుడగు నొక మహాపురుషుడు తన వద్దకు వచ్చుచుండుట గాంచి పరీక్షించెను. శిలువపై వేసి తనను దారుణ బాధలనుభవించిన క్రూరుల గాంచి దయారస మొలికించుచు, 'ఓ దేవదేవా, వారుచేయునది వారికే తెలియదు. వారిని క్షమించుము' అని ఆ మందుల యజ్ఞానమునకు చింతించి వారికై ప్రార్థించి, తన యపార విశాలత్వమును ప్రదర్శించిన ప్రేమమూర్తియగు క్రీస్తుగా నతని మన రామకృష్ణుడు గుర్తించెను. ఆ మూర్తియు నంత మన రామకృష్ణుని బరిష్వంగమున జేర్చి రామకృష్ణునితో నేకమైపోయెను.

పై రీతిగ భక్తిసిద్ధాంతమునగల శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య, మధురములను పంచ భక్తి భావములచే పర దేవతల సాక్షాత్కారమునొంది, తనలో వారిని లయింపజేసికొనిన యీ మహానుభావుడు ఇతఃపూర్వమే భగవంతుని దల్లిగా గాంచుటయను నొక విశిష్టమార్గమును ద్రొక్కి, జగజ్జనని సందర్శనానందమున అద్వయానందము ననుభవించెను. ఈ ప్రత్యేకత ఎట్టిదో ఒకించుక చూచెదముగాక!

మానవుడు అనగా శాస్త్ర పద్ధతి సల్లక్షణోపేతుడగువాడు ఏరీతి ఉపాసించిన భగవానుడట్లే దర్శనమొసంగునని మన దర్శన సంప్రదాయము. మనస్సు నిర్మలమై, సమస్త ప్రపంచముకంటె దైవమే సత్యమని గాఢముగ విశ్వసించి ఆయనకై తపించు భక్తునికి మాత్రమే 'యేనాకారేణ స్వా

మర్త్యా : పూమేవైక ముపాసతే! తేనాకారేణ తేభ్యోహం ప్రసన్నో వాంఛితం దదే॥' ఏ మానవు లేయాకారముతో నన్ను ఉపాసింతురో, ఆ రూపముతోడనే వారికి నేను ప్రసన్నుడనై కోర్కెల నీడేర్చుచుంటి నను శివగీత వచన విధానమున భగవత్సందర్శనము కలుగుచున్నది. అందుచేత 'భక్తి రేవైనం గమయతి। భక్తి రేవైనం దర్శయతి। భక్తి వశః పురుషః' భక్తియే వానిని బొందించునది. భక్తియే వానిని దర్శింపజేయునది. భక్తివశుడు పురుషుడని శ్రుతి భక్తి ఆధిక తను జాటియున్నది. పై విధముగ నుండు ఆ భక్తి శాంత దాస సఖ వాత్సల మధురములుగా రూపొందియున్నది. రాజాధిరాజు దరిజేరుట కెట్లు వలనుపడదో, దూరముననే ఆ సార్వభౌమునిగాంచి వినయ విధేయతల నెట్లు గేల్మోడ్చి భయభక్తుల మెలంగవలయునో అట్లే విశ్వ సామ్రాజ్యాధినాథుడగు భగవానుని యుపాసించుట శాంత భక్తియగును. యజమాని యాజ్ఞల నౌదల ధరించుచు, వాని కనుసన్నల మెలగుచు, సకల సేవలను విశ్వాసపాత్రుడైన సేవకుడెట్లు గావించునో అట్లే భగవంతుని యజమానిగ భావించి, తాను సేవకుడై సేవించుట దాస్యభక్తి యగుచున్నది. అంతట బాహ్యమునకు శరీరములు ద్వివిధముగనున్నను మనస్సుమాత్ర మొక్కటియై, హృదయగత రహస్యముల నే యరమరికలు లేక బరస్పరము దెలుపుకొనుచు, నధిక స్నేహముతో మెలంగు మిత్రద్వయముపగిది ఆ దేవదేవునితో స్నేహము నెరపుట సఖ భక్తియై రాజిల్లుచున్నది. ఆపై, దల్లి, బిడ్డను నెంత గాఢముగ బ్రేమించి, ఆ బిడ్డనే తన

సరసముగ భావించునో అట్లే ఆ పురాణపురుషుడగు వా యీశ్వరుని శిశువుగా ప్రేమించుట వాత్సల్యభక్తి యందలి రహస్యము. భార్యాభర్తల ప్రేమవలె భగవంతుని భర్తగా అవగా సకల భారములు భరించువానిగ నెంచి ఉపాసించు మధురభక్తియని తాత్పర్యము.

పై పంచవిధానములకంటె సమున్నతస్థానము నా మించిన శ్రీ రామకృష్ణ భక్తివిధానము. అదియే భగవంతుని మాతృ ఉపాసనము. పై అయిదింటిలోగల స్వతంత్రమగు స్వభావము. సర్వస్వాతంత్ర్యముల బోనాడి, సర్వసకు జననిపైన మాత్ర మాధారపడియుండు పసిబిడ్డవోలె భగవంతుని తల్లిగ వీక్షించుచు, సర్వబాధ్యతల నామెపై నునిచి, ఉపాసించుటయే యిందలి పరమ రహస్యము. అట్టి యీ మార్గము ననుసరించియే శ్రీరామకృష్ణుడు తన మాతృ ప్రేమచే భయంకరమూర్తియగు కాళికాశక్తిని ప్రేమ మూర్తిగా చేయగల్గెను. రాజసగుణాధిక్యతచే జెల్వొంద నా మూర్తిని పూజించియు సత్వగుణ సంశోభితుడై తనరెను కరాళరూపము నారాధించియు శాంతరతినే గడింపగల్గెను భగవంతుని శక్తిగ భావించి, ఆమెను మాతృదేవతగ నుపాసించి, ఆమెయే సృష్టిస్థితి లయ కారిణి యని గ్రహించి సాధనయం దెట్టి ఆటంకముల గాంచక, ఆ ఉపాసనా ఫలిముగ సర్వమును జగన్మాతృ స్వరూపముగా దిలకించుటయే యిందలి నిగూఢతత్త్వము. అదియే శాక్తేయము. శాక్తేయమనుటతోడ భయమావరించునుగాని యథార్థమున నట

భయకారణ మగోచరము. మన తల్లిముందు మనకు భయ మెట్లు గానరాదో అట్లే భగవంతుని దల్లిగా ఉపాసించుట యందును భయమునకు దావులేదు. శిశు వెట్టి కల్మషములు లేక అమాయకుడై దల్లినిగాక నన్యము గాక్షింపడో, తన సర్వము తల్లియే యని విశ్వసించునో అట్లే యీ ఉపాసకుడును నిర్మలుడై అనగా ప్రాపంచిక విషయములు లేనివాడై, జగజ్జనని యగు శక్తిని ఉపాసించును.

ఈ విధముగనే మన గురుదేవుడు శాక్తేయ సిద్ధాంతము నామూలాగ్రము గ్రహించి, శాక్తేయమన సందేహములుగల ప్రజానీకమునకు అది నిర్దుష్టమని చక్కగ శోధించెను. శాక్తేయ మన శక్తిసంబంధము. సర్వప్రపంచమున గర్మ నాచరింపని ప్రాణి ఎచటను లేదు. ఏక్రియ నొనరించుటకును శక్తి ప్రస్ఫుటము. శక్తిలేనిది దేనిని నిర్వహింపజాలముగదా! ఉచ్ఛ్వాస నిశ్వాసములుగూడ శక్తి యధీనమే. 'యాదేవీ సర్వ భూతేషు శక్తిరూపేణ సంస్థితా' ఏ దేవి సర్వభూతకోటియందు శక్తి రూపమున నున్నదో, అను సప్తశతీవాక్య విధానమున, నీ సమస్తలోకము శక్తిచే బరిపూర్ణమై, శక్తి యధీనమై, శక్తియొక్క రూపాంతరమై యొప్పుచున్నది. శక్తియేగదా సృష్టి స్థితి లయముల నొనరించుట! అనగా వివిధ రూపముల బ్రపంచమున వ్యక్తమగుచున్న శక్తియొక్క సమష్టిన రూపమే, శక్తినాబడు దేవియొక్క సమగ్ర మూర్తిత్వమని సువిదితము. ఇదియే శక్తియొక్క స్వరూపము. దీనిని వివరించు శాస్త్రములు తంత్ర

ములు నా ప్రశస్తములు. తంత్రములు పరమేశ్వరుడు పార్వతి కుపదేశించినట్లు ప్రశస్తము. అందు శక్తియొక్క సర్వతోముఖత్వము వివరింపబడెను. ఇట్టి సర్వాధారమైన శక్తిని సాధింప యత్నించుట తంత్రసాధన యనియు వాకొందురు. తంత్రమన సరియైన యర్థమును గ్రహింపజాలక కొందరు దీనియందు విపరీతార్థముల నెక్కింటి సృజించిరి. కాని యథార్థమున సర్వలోకమున సృష్టి స్థితి లయ కారణములలో, ముఖ్యమగ సృష్టి స్థితుల నిర్వహించు ప్రత్యక్ష శక్తి రూపములైన స్త్రీలోకమును, సర్వదా మాతృరూపముగ గాంచగలుగుటయే తంత్రమునందలి పరమార్థము. తంత్ర పదవ్యుత్పత్తి ననుసరించి చూచినను 'తన్ తే విస్తార్యతే అనేనేతి తంత్రం, రక్షించు జ్ఞానమును వ్యాపింపజేయునది తంత్రమను పదము సుస్పష్టము. అంతియగాక నీ తంత్రార్థమును గూర్చి తనోతి విపులానర్థాన్ తత్త్వ మంత్ర సమన్వితాన్। త్రాణం చ కురుతే యస్మా త్తంత్ర మిత్యభిధీయతే॥' తత్త్వ మంత్ర సమన్వితములైన విపులార్థముల నిడునదియు, రక్షణము నొసంగునదియు తంత్రమని శైవతంత్ర ముపదేశించుచున్నది. అందుచేత నీ తంత్ర సిద్ధాంతము అనగా శాస్త్రీయము ఏవిధముగను లోపభూయిష్ఠము గాదని సుబోధితము. ఈ తంత్ర శాస్త్రములు అయిదువందలు గలవనియు, నందు శక్తి సంబంధమైనవి అరువదియారు, శైవ పరము ముప్పదిరెండు, వైష్ణవము డెబ్బదియైదు, యితరములు మూడు వందల యిరువదియేడు అనియు జెప్పబడుచున్నవి.

భైరవీ బ్రాహ్మణి - తంత్రసాధన

ఇట్టి సర్వవిశాలమును, నిర్దుష్టమును, ఆచరణీయమును అగు శక్తి సాధనను మన రామకృష్ణు డవలంబింప సంకల్పించెను. ఆ సమయమున, ప్రపంచవిషయముల నిస్సారములుగ గ్రోసి, ఆధ్యాత్మికానంద యన్వేషణమున దీవ్ర తప మాచరించి, తంత్రశాస్త్రముల బరిశోధించి, దాని నవలంబించి, సాధించి, గురుస్థానము నధిష్ఠింప యోగ్యతను గడించి, శక్తియాదేశానుసారము అర్హులగు నితరులకుగూడ బోధింప బ్రయత్నించుచు, ఆధ్యాత్మిక ప్రపంచమున నొక నూతన దివ్యకాంతిని వెదజల్లుచుండెను ఒక మహావ్యక్తి వేదాంత తత్త్వముల బోధింప, గురుపదవి నలంకరింప, 'బ్రహ్మచర్యా దేవ ప్రవ్రజేత్' యను శ్రుతిరీతిగ బవిత్ర బ్రహ్మచర్యము నుండియే తురీయాశ్రమమును స్వీకరించి, అసమాన విదుషీమణియై, అనుభవ సంపద్విశేషమున నాదర్శయై, యొప్పారు నా వనితాలలామ భైరవి బ్రాహ్మణి గిరి. అర్హులకై యన్వేషించుచు నామె యొకనాడు దక్షిణేశ్వరమున కేతెంచెను. ఆహా, మన రామకృష్ణుడు సంకల్పించుటయు, వెంటనే తత్సంబంధు లరుదెంచుటయుగదా! సంకల్పసిద్ధియు దేవీ యనుగ్రహమును గలవారి కేమి కొరత యుండగలదు? బిడ్డల యవసరముల గమనించి సమకూర్చుటయేగదా తల్లియ ష్టము. కాన నా దయాస్వరూపిణియైన దక్షిణేశ్వరి తన పుత్రరత్నమగు రామకృష్ణు సంకల్పముల నీడేర్చుటయు, నందు పూర్ణత్వమును బ్రసాదించుటయు, నానందము నొందు

టయు, సర్వ సాధారణము. అవును, అట్టి సర్వశక్తిసంపన్నుని గలిగియుండుటయు నామె కానందదాయకముగదా!

ఉన్మదించిన ఆ సన్న్యాసిని రామకృష్ణుని ఆపాద మస్తకము పరీక్షించి, శక్తిపూజా ధురంధరుడని గ్రహించి తానవచ్చిన కార్యసాఫల్యమునకై తలంచుచుండెను. తన కాడి నుకునై అధ్యాత్మికాధిష్ఠాత్రియైన గౌరీమాయియే, తంత్ర సాధనల నతనిచే జేయింప నరుదెంచినదని మన రామకృష్ణుడు విశ్వసించెను. అతనికి సర్వదా సహాయముజేయ జగన్మాత ప్రసన్నయై యుండ, సర్వాంతర్గతయై యొప్పార నతనికి భయమేల? కొరతయేల? కాన నిర్భయుడై, నిస్సందేహుడై, నిర్మలుడై బ్రాహ్మణి తెలుపు సాధనల కతడు ఉపక్రమించెను. ప్రథమమునుండి భైరవి రామకృష్ణునెడ అవ్యాజ ప్రేమ వాత్సల్యములు చూపజొచ్చెను. మొదటి దినమున, బ్రాహ్మణి తన యిష్టదైవమునకు నివేదన పదార్థముల నుంచి ధ్యాన నిమగ్నయై యుండ, నా సమయమున నచట తిరుగుచున్న రామకృష్ణుడు అసంపూర్ణ శరీరస్మృతితో నట కరుదెంచి, నైవేద్యముల దానే భుజింపదొడంగెను. బ్రాహ్మణికి ధ్యానమందున్న శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమై యా స్థానమున రామకృష్ణుడు గోచరించెను. ఆశ్చర్యమగ్న యై కన్నులదెరచిచూడ ప్రత్యక్షముగ రామకృష్ణుడు నైవేద్యముల భుజించుట గాంచి, తన యిష్టదైవమైన రామచంద్రుడే యీ రామకృష్ణుడని ఆమె యర్చించెను. మరియు రామకృష్ణునందు శ్రీకృష్ణ చైతన్య లక్షణముల ననేకము ఆమె గాంచి విస్మయానందముల నొందెను. కొలది దినముల

పిమ్మట బ్రాహ్మణి తన కర్తవ మును, శ్రీ విశ్వేశ్వరీ యాదేశ మును దలంచి, శ్రీ రామకృష్ణునకు దంత్రమార్గము నుపదే శించెను. పర శక్తి సంపన్నుడైన మన రామకృష్ణుడు అచిర కాలమున బ్రాహ్మణి బోధించు అరువదినాలుగు తంత్ర సాధనముల నేర్పొప్ప జరించి, తత్సిద్ధిని జగన్మాత పరిపూర్ణ యనుగ్రహ విశేషమున బడయగల్గెను. మనలో షట్చక్రోప విష్టయగు అపూర్వశక్తి యొండు గలదనియు, నదియే కుండ లినీ పరాశక్తియనియు, అది తంత్రసాధనా పద్ధతిచే మేల్కొల్పి, యూర్ధ్వగమన మొనరించుచు నారవ చక్రమగు ఆజ్ఞాచక్రమునుజేరి సహస్రారము ప్రవేశించుననియు అనుభవ జ్ఞుల వచనములు. తంత్రసాధనాఫలితముగ రామకృష్ణుడును గుండలినీ ప్రకోపమున పరాధ్యాత్మికానుభవముల సులభ ముగా బడసెను. కాన దంత్రసాధనా సిద్ధి యనబరగు పర ము ను మాతృదృష్టిగాంచుట యతనికి సహజమై రాజిల్లెను. పర వనితా సమూహ మతనికి దన మాతృదేవివలెనే గాను పించెను. జితేంద్రియుడైన నయ్యతిగణ సార్వభౌమునికిగాక నను లకు యిది సాధ్యమే! అందుచేతనే యతని అమూల్య పవిత్ర సందేశము సర్వప్రపంచమున నచిరకాలములో వ్యాపించి ప్రపంచ తారకమై యొప్పారినది.

తోతాపురి - సన్యాసము

ఇట్లుండ సర్వసాధనానుభవ విభూషితుడైన మన రామకృష్ణుని దృష్టి యద్వైత భావములపై బడెను. సప్తవర్ష ప్రాయమున గృహమును బాసి, నాగ సాంప్రదాయిక పీఠాధి

పరిత్యాగి, దానిని కూడ త్యజించి, యరణ్యముల కేగి, యుగ్ర సాధనల మునిగి, పవిత్ర నర్మదా తీరమున నలుబది వత్సరములు తీవ్ర తపం బొనర్చి, అద్వైతమూలమును, అద్వైత సిద్ధియు, పరమగమ్యమును అగు నిర్వికల్పమును బొంది, యటనుండి పరివ్రాజకుడై 'ఆకాశమె కప్పు గడ్డియే పరుండుపాన్పు' అను చందమున వ్యవహరించుచు, 'ప్రాణే గతే యథా దేహః సుఖదుఃఖం న విందతి। తథాచే త్ప్రాణయుక్తోపి స కైవలాశ్రయో భవేత్।' ప్రాణవిగతదేహమున కెట్లు సుఖ దుఃఖములు లేవో అట్లే ప్రాణముండియు నుండువాడు కైవల మునధిష్ఠించును అను శ్లోక తాత్పర మున సకల ద్వంద్వాతీతుడై, దేశదేశముల ద్రిమ్మరుచు తోతాపురి నామధేయమగు నొక యద్భుత వ్యక్తి, మన రామకృష్ణు డద్వైతము గోరు సమయమున దక్షిణేశ్వరమున కరుదెంచెను. దక్షిణేశ్వరాలయ ప్రవేశముననే షోడశ కళాపరిపూర్ణుడై ఆధ్యాత్మిక కేరాజువలె సగుణానుభవకిరణములచే వికసించు రామకృష్ణుని తోతాపురి వీక్షించి, రామకృష్ణుని సమీపించి, "నీకు సగుణోపాసన పూర్తియైనట్లున్నది. అందుచేనిక నిర్గుణమును, సరాతీతమగు అద్వైతమును గ్రహింపవలెను, అనుభవింపవలెను. అద్వైతము నభ్యసింతువా?" యని ప్రశ్నింప జగనని యాజ్ఞానువర్తియగు మన రామకృష్ణుడు, 'మా యమ్మను అడిగివచ్చెద'నని దేవాలయమున కరిగి 'అమ్మా, ఎవరో తోతాపురి యను దిగంబరిసాధువు నాకద్వైత ముపదేశించునట. నేర్చుకొనమందువా?' అని ప్రశ్నించెను. అందులకామె యియ్యకొనెను. మన కవ్యక్తమగు భావలో, మన కచేతన

ముగ గోచరించు నాదేవిని అతడడుగుటయు, నామె యక్షర ములులేని భాషలో సమాధాన మొసంగుటయు, అస దాదు లకు అవిస్పష్టము. స్థూలమైన వదనమునకు భాష యవసరము కాని, అతిసూక్ష్మమగు హృదయమునకు భాష యేల ? అందుచే 'మాటచేగాక హృదయాన నోటచేత' అనునట్లు బాహ్యమగు భాషచేగాక నంతరమగు హృదయముచేతనే భగవంతుడు వ్యక్తము. ఆ యవ్యక్త భాషావైశిష్ట్యము భగవద్భక్తులకు దెలియునుగాని అన్యులకేమెఱుక ? ఆ సంభాషణా మాధుర్యము కాళీ రామకృష్ణులకే గ్రాహ్యము. అట్లు దేవీసమ్మతిని బడసి మన రామకృష్ణుడు, తోతాపురికి అను మతిని దెలిపెను.

ని ర్వి క ల్ప ము

కాని 'యచ్చక్షుషా న పశ్యతి యేన చక్షూంసి పశ్యతి। తదేవ బ్రహ్మ త్వం విద్ధి' ఏది నేత్రములచే జూడబడదో, నేత్రములు దేనిచే జూచుచున్నవో, అదియే బ్రహ్మము అని గ్రహింపుము అను మంత్రమునుండి 'యన్మనసా న మనుతే యేనాహుర్మనోమతం। తదేవ బ్రహ్మ త్వం విద్ధి...' ఏది మనస్సుచే మననీయముకాదో, మనస్సు దేనిచే మనన మొనర్చుచున్నదో అదియే బ్రహ్మమని గ్రహింపుము అను కేనోపనిషద్వాక్య సరణిని నిర్గుణమునే యంగీకరించు తోతాపురి రామకృష్ణుని తి గ్రహింపజాలక వెఱ్ఱిగా భావించెను. అయినను అతనిచే నాకర్షింపబడినవా డగుటచే తోతాపురి, అద్వైతసిద్ధికొరకు సర్వబంధ విచ్ఛేదనము గావలయునుగాన,

'న సన్న్యాసాత్ పరోధరః' సన్న్యాస మునకంటె ఉత్తమ ధర్మము లేదు గాన రామకృష్ణుని సన్న్యసింపగోరెను. అందులకు సమ్మతించి, తత్సంబంధ విరజాదిహోమ కార్యకలాపముల ముగింప, 'యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజేత్' ఎపుడు విరక్తి జనించునో తక్షణమే సన్న్యసింపవలయునను కైవల్యోపనిషద్వాక్యము రీతి సన్న్యసించి, గురువు సన్నిధానమున నద్వైతసిద్ధి నపేక్షించి మన రామకృష్ణుడు ఆసీనుడయ్యెను. 'బ్రహ్మ సత్యం' బ్రహ్మము సత్యమనియు, 'తమేవ భాంత మనుభాతి సర్వం । తస్య భాసా సర్వ మిదం విభాతి' ప్రకాశమగు బ్రహ్మము ననుసరించియే సర్వము ప్రకాశించుచున్నది. ఆ బ్రహ్మజ్యోతిచేతనే సర్వము భాసించుచున్నదియను ముండకోపనిషద్వాక్య విధాన బ్రహ్మము ప్రకాశమనియు, 'అజో నిత్య శ్శాశ్వతః' బ్రహ్మము అజమై నిత్యమై శాశ్వతము అను గీతాప్రమాణరీతి జననమరణ రహితమనియు, నిరవయవ నిత్య శుద్ధ బుద్ధ ముక్తమైనదనియు, మొదలగు అసంఖ్యాకమైన శ్రుతి స్మృతి వాక్యములచే తోతాపురి రామకృష్ణునకు బ్రహ్మము నుపదేశించి దాని నపరోక్షానుభూతి నొందు నిర్వికల్పసమాధియే శరణ మని బోధింప, మన రామకృష్ణుడు, గాఢ ధ్యానమగ్నుడై సులభముగ బాహ్యద్వైత కోటుల దాటద్రోసి, అపూర్వ మును, అసాధ్య మును అగు నిర్వికల్పసమాధియందు మూడుదినములు అవిచ్ఛిన్నముగ మగ్నతబొందెను. బోధించియు బోధింపక పూర్వమే అనమానముగ నిర్వికల్పమును అనుభవించిన మన రామకృష్ణుని వీక్షించి, తోతాపురి 'ఆహా, 'నలువది వత్సర

ములు ప్రపంచ మను మాటనుగూడ మరచి, తీవ్ర తపమొన రించి, నేను నిర్వికల్పమును బొందినను కొలది నిమిషములు మాత్రమే యా యానందము నాస్వాదింప గలిగి యుంటిని. కాని చిత్రాతి చిత్రము. ఎట్టి ప్రత్యేక సాధనయు లేక నిర్వి కల్పమును పొందుటయేగాక, నితడు మూడుదినములు దాని యందు ఓలలాడుట జూడ మహాశ్చర్యముగ నున్నది. ఈత డింకను ఇక్కడయున్నచో నీశరీరము గాజుముక్కవలె చిట్లి పోవును. ఇతడు లోకమున జేయవలసిన కార్యములు ఉత్కృ ష్టములు. కాన నిర్వికల్పానుభూతి యిక నితనికి జాలు'నని శిష వరేణుని బాహ్య స్మృతికి దెచ్చెను. తన శిష్యుని యదృ ష్టమున కానందించి, నాడే తోతాపురి యూరకున్నచో, మనకు శ్రీ రామకృష్ణుని యమూల్యోపదేశము లెట్లు సంభ వించెడివి? ఈ ప్రపంచమున దుఃఖితులకొరకై తోతాపురి రామకృష్ణునికి బాహ్య స్మృతిని గలిగించెను. సద్గురు సన్నిధాన మున మన రామకృష్ణుడు సన్న్యాస చిహ్నమగు కాషాయ మును గొంతకాలము మాత్రమే ధరించి, మరల సాధారణ మైన తెల్లని వస్త్రమును ధరించుచు, గామ కాంచన జయము, జితేంద్రియత ము, త్యాగము ప్రధానముగ నున్న తనకు యీ బాహ్యచిహ్నములు అనావశ్యకమని తీసివేసెను.

సర్వమత సామరస్యము

ఈ విధముగ సర దేవతల సృజించి పోషించు ఆద్య శక్తి కాళికను మాతృదేవిగ ఉపాసించి, వశము గావించు కొనుటచే ఆశక్తి యొక్క యంశములగు నితర దేవతాగణ

ముల నామె యనుగ్రహవిశేషమున సాధించుట మన రామ
కృష్ణునకు సులభసాధ్యమయ్యెను. పెద్ద భవనమునకుగల
తాళము ఎవనివద్ద నుండునో, వాడు ఆ భవన విశేషములెల్ల
నెల్ల విలోకింపగల్గునో, అటులే మన రామకృష్ణుడు, ఆధ్యా
త్మ కానందసౌధ విశేషముల ననుభవింప నవసరమైన కీలక
మగు కాళిక తన హస్తగతమగుటచే సర్వదేవతలును అతనికి
సాధ్యమయ్యెను. కాంచితిరా! ఏమొక్క యల్ప అనుభూ
తితో తృప్తినొంది యూరకుండక, సర్వమత సర్వసాధనల
గావించినవాడై, సర్వానుభవ సంపూర్ణుడై, సర్వమతముల నేక
దృష్టిగని, సర్వసమత్వమును, సర్వమానవ సౌభ్రాతృత్వమును
లోకమునకు ప్రకటించు మహావ్యక్తియై రూపొందెను మన
రామకృష్ణదేవుడు. అందుచేతనే కాలాంతరమున దనను
చేరిన శిష్యుల సంస్కారముల ననుసరించి, వివిధ మంత్రోప
దేశములగావించి, ఆ యా మార్గముల నభివృద్ధి వారికి నతడు
గలుగజేసెను. కాన విశాలదృష్టి సర్వమత సమన్వయము
అతనికి సాధ్యము. అది కేవలము భగవదంశ సంభూతులకే
అనుభవైక వేద్యము. సీతారాముల, రాధాకృష్ణుల, క్రీస్తు
మహమ్మదుల, మరియు సకలదేవతల స్వరూపమే తానగుటచే,
మరియు గయాధినాథుడగు శ్రీమహావిష్ణువును, కామారి
పుష్కరిణీదేవుడగు పరమేశ్వరుడును, ఏకస్వరూపమున దానే
యగుటచే సర్వము మన రామకృష్ణునకు సులభ సాధ
మయ్యెను. సర్వమత సర్వదేవతా రహస్యముల ప్రత్యక్ష
ముగ ననుభవించి యుండుటచేత మన రామకృష్ణుడు
'తమాది దేవమజరం కేచి దాహుశ్శివాభిదం। కేచి ద్విష్ణుం

సదా పత ం బ్రహ్మాణం కేచిదూచిరే॥' అజరమగు నా దేవుని గొందరు శివుడనియు, గొందరు విష్ణువనియు, మరియు గొందరు సత్యమనియు, బ్రహ్మమనియు బలుకుచుందురు అను శాస్త్రము రీతి ఏకమగు భగవంతునికి ననేక నామరూపములు నిర్ణీతమైన వనియు, నొక్కొక్క మతమున నొక్కొక్క సాధనా విధానము అవలంబనీయముగ గలదనియు, గాని 'ఏకం సంతం బహుధా కల్పయంతి' ఒక్కడే యగు భగవానుని నానాత్మముగ కల్పించుచున్నారనియు, 'వాచారంభణం వికారో నామధేయం మృత్తికేతే వ సత ం' అనురీతి నామధేయాదులు వికారములై వాఙ్మాత్రముగనుండ దదధిష్ఠానమైన బ్రహ్మము సత మనియు, శ్రుతిప్రోక్త సమన్వయ రహస్యముల బ్రపంచమునకు మన రామకృష్ణదేవుడు చాటి తరణోపాయమును బ్రసాదించెను.

అవతార వరిష్ఠుడు

అందుచే నిట్టి సర్వ సమగ్ర స్వరూపుడైన మన రామకృష్ణుడు కేవలమొక భక్తుడుగాక అవతారపురుషుడని నిర్ణయించుట సామాన్యముగదా! అందుచే నతని మహోన్నత స్థితి కాశ్చర్య నిమగ్నమైన భైరవీబ్రాహ్మణి కంకణము ధరించి, ఆ విషయమును బ్రకటింప నిశ్చయించి, మధురనాథునిద్వారా ఒక పండిత సభను సమావేశపరచెను. వంగ రాష్ట్రమునగల సహస్రాధిక శిష్యగణములుగల వైష్ణవచరణుడును, శాక్తగురువైన గౌరీపండితుడునుగూడ సభ కరుదెంచిరి. అనేకవిధముల సమర్థురాలైన బ్రాహ్మణి సభాస్థలి ఉప

న్యాస వేదికపై పిరమాతవోలె నిలిచి, అనేక శాస్త్రప్రమాణముల సహాయమున శ్రీరామకృష్ణుని అసాధారణ లక్షణముల, భావ మహాభావాది సమాధిసంతతుల విపులీకరించి, పర లక్షణ శోభితుడైన యతడు అవతారమే యని నియించి, వాదించువా రెవ్వరైనియుండిన సహేతుకముగ వాదింప నాహ్వానించెను. ప్రత్యక్షానుభవ సంపేతమగు నా వాక్యముల కెదురాడగలవా రెవ్వరు! అంతియగాక వైష్ణవచరణుడు ముందుకేతెంచి, భైరవి వాదములకు సమ్మతించి, 'ఒక్కొక్క భక్తునిలో నేదియో యొక విధమైన అనుభూతియుండును. కాని యిన్ని అనుభవములు రామకృష్ణునిలోనుండుట అసాధారణము గాన నతడు అవతారపురుషుడు' అని వక్కాణించెను. అదేవిధమున శాక్తేయుడైన గౌరీపండితుడును ప్రకటించెను. ఇతర భక్తులలోని మహాపురుషులలోని వివిధ లక్షణములు సమావేశమై తీర్మానించుకొని అన్నియు నతనియందు వసించుచు, మన రామకృష్ణుని అవతార వరేణ్యుని, అవతార వరిష్ఠుని, సద్గురువరు నిగా నోసర్చినవేమో!

అవతార వర్యుడని నిర్ణయింపబడినను, అనేక పండిత వర్గము తన చరణసేవ జేయుచున్నను, సాధకలోక మాశ్రయించియున్నను, పాశ్చాత్య విద్యాధురీణు లనేకులు 'దాసోహ' మనుచున్నను, మన రామకృష్ణు చిత్తము సర్వదా తుచ్ఛ ప్రాపంచిక విషయముల కతీతమై నిశ్చలమై యుండెను. అవును, మనస్సున కేది యలవరచిన నది దానినే స్వీకరించి అభివృద్ధినొంద యత్నించును. పూతీవెను గంధపు వృక్షమునకానించిన దానినే ఆశ్రయించి చూపరుల కానంద

దాయకముకాగలదు. అట్లుగాక ఆ పూతీవెనే కంటకయుత మైన తుమ్మవృక్షము చెంత నాటిన నది దాని నాధారముగ గొనుటచే నెవరును దాని దరిజేరజాలరుగదా! పై విధమున మన మనస్సును బాల మునుండి సద్విషయముల దెసకు మరలించి, సత్పురుషుల నాశ్రయించిన దదనుగుణముగను, దుర్విషయముల ద్రిప్పి, దుష్టుల నాశ్రయించిన దత్ప్రకారముగను రూపొందును. అట్లు ప్రథమమునుండి సత్సహవాసముచే సద్విషయముల గ్రహించి, వానికై కృషిసల్పి, వారి యాదర్శమును బొంది, సాధుసత్తముడైన మహాత్మునకు అమృతత్త్వ ప్రాప్తి సిద్ధించుటచే నింక నాతని చిత్త మీ తుచ్ఛ ప్రాపంచిక విషయముల వీక్షింపనేరదు. 'అమృతేన తృప్తస్య పయసా కిం ప్రయోజనం?' అమృతముచే దృప్తుడైనవానికి ఉదకముచే నేమి ప్రయోజనమను ఉత్తర గీతా వాక్ రీతి నసత ములును, భ్రాంతిరూపములును అగు నీ సంబంధముల గాంక్షింపడు. భగవద్దర్శనా రహితునకును, ఆధ్యాత్మిక గమ మగు నిర్వికల్పాది సమాధ నుభూతిసారముల గోలనివానికి మాత్రమే యీ ప్రపంచము, అందలి వ వహారములుకాని ఆ రసాస్వాదన పరుని కేల యీ దుఃఖమూల మగు గోర్కెలు? అట్టి నిర్మల హృదయుని కిట్టి వాంఛలు జనింపవనుట తథ్యము. మరియు 'ఛిన్నాశాపాశా జాలస్య క్షయతే చిత్తవిభ్రమః' ఆశాపాశాదులు నశించినవారికి చిత్త భ్రమము క్షయించుచున్నది. అట్టివాడే కృతకృత్యుడనియు, 'జ్ఞానమాత్రేణ తృప్తస్య కృతకృత్యస్య యోగినః। నైవాస్తి కించి త్కర్తవ్యం...' అట్లు జ్ఞానమాత్రమున దృప్తుడై.

కృతకృత్యుడైన యోగికి జేయదగిన దేదియును లేదని ఉత్తర గీతా కథనము. 'చిత్తం కారణ మర్థానాం' సర్వార్థములకు మనస్సే కారణముగాన, 'చిత్తే చలతి సంసారో నిశ్చలం మోక్ష ఉచ్యతే' చిత్త సంచలనము సంసారమనియు, చిత్త నిశ్చలత ము మోక్షమనియు త్రిపురతాపినీ్యుపనిష త్తాత్ప ర ముగదా! కాన సా ధీనచిత్తుడైన మహానుభావుడగు మన రామకృష్ణుడు సంపూర్ణ విరాగస హావుడై, విరాజిల్లుటయం దాశ్చర్యము లేదు. అందుచేతనే కాళికాదేవి గనపరచిన అనేక మహాసిద్ధుల తృణముగ ద్రోసిపుచ్చెను. శాశ్వతమును, సత్యమును, శుద్ధమును, ఆనందఘనస్వరూపమును అగు భవ తరణీ పాదపంకజ మకరందాసా దనాచిత్తుడగు మన రామ కృష్ణుడు, అద్వితీయ, అవ్యయ, అవాచ బ్రహ్మానంద సంశో భితుడైన మన రామకృష్ణుడు, అశాశ్వతమై, క్షణికమై, ఛాయామాత్రములగు నీ ప్రాపంచిక సుఖ సముదాయముపై దృష్టి ప్రసరింప జేయుగలడా!

ఆలయాధికారియు, శిష్యుడును అగు మధురబాబు ఒకనాడు ఒక పట్టుశాల్వను రామకృష్ణున కర్పించెను, పసిపిల్ల వానివోలె మన రామకృష్ణుడు దానికై అమితానందము నొందినవాడై, మరుక్షణముననే దాని గ్రిందబడవైచి, దానిపై నుమిసి, ద్రొక్కజొచ్చెను, అవును. అది అతనికొక లెక్కయా! ఒక పరా యము మధురనాథుడు తన యాస్తి నంతటిని మన రామకృష్ణునికి అర్పింప సంకల్పించి, అతని స్వీకరింపన ంచెను. కాని మన రామకృష్ణుడు సమ్మతింపజాలక పోయెను. 'శ్రియం తే ఖలు భూమణాని' అనుచందము ధనము

వలన గీర్తిరాక, అవి నశ్వరములుగాన దుఃఖహేతువు లగు చున్నవి. కాన మరల నట్టి యనవసర ప్రసంగము జేయకుండ మథురుని మన రామకృష్ణుడు మందలించెను. మరల నొక పర్యాయము రాధాకృష్ణ దేవాలయమున నొకనాటి రాత్రి చోరులు ప్రవేశించి, నగల నపహరించుటయు, నుదయము ననే ఆ సంగతిని దెలుసుకొని మథురబాబు రాధాకృష్ణుల నంబోధించుచు 'నీ భూషణములగూడ కాపాడుకొన జాల కుంటివా కృష్ణా' అని పలుకుచుండ, నట కరుదెంచిన శ్రీరామకృష్ణుడు ఆలకించి, 'ఏమి నీవెర్రి? ఇవి యన్నియు నీకు విలువగలవిగాని లక్ష్మినే పాదదాసిగాగల్గిన ఆ దేవ దేవుని కేమి విలువ? ఇవి ఆ పరమేశ్వరునకు మృత్సమాన ములే సుమా?', అని భగవంతుని అతీతస్థితిని,ఆభరణముల నైజమును, తన త్యాగమును ప్రస్ఫుటపరచెను. దానిని మథురుడు స్మరించి, 'సమలోష్టాశ్మ కాంచనః' మట్టి బంగార ముల సమదృష్టి గలవారు అను గీతావాక్యము చందము జ్ఞానులు సువర్ణాదికముల దృణముగ పరిగణించెదరు అని గ్రహించెను. అట్టివాడు మాత్రమే 'సర్వభూత సమో మైత్ర స్సమలోష్టాశ్మ కాంచనః। ధ్యానయోగ రతో భిక్షుః ప్రాప్నోతి పరమాం గతిం॥' సర్వభూతముల మైత్రియు, లోష్ట కాంచనముల సమమున దిలకించుటయు, ధ్యాన యోగరతుడునైన భిక్షువు పరమగు ఉత్తమగతిని బొందు చున్నాడని శంఖధర్మశాస్త్ర తాత్పర్యము. కాన మరల శ్రీరామకృష్ణునితో ధనప్రసంగము మథురుడు గావింపజాల డయ్యెను. అవును, మన రామకృష్ణుని త్యాగస్థితియు అట్టిది

హృదయమున హత్తుకొనిపోవ నింక నామధురుడు ఎవ్వ ప్రస్తావించగలడు ?

కన్నె లక్ష్మీ నారాయణ యనునొక మార్వాడి గుప్త దేవుని దర్శనా పేక్షించి, దివ్యానందమును అనుభవించి, భక్త్యాతిశయముగ, శ్రీరామకృష్ణునికి పదివేల రూపాయల సమర్పింప సంకల్పించెను. తన కోర్కెను నెరవేర్చవలసినదిగా రామకృష్ణుని అతడు అర్థించెను. కాని రామకృష్ణు డంత మాత్రము సమ్మతింపక 'ధనముచే ముక్తి గలుగునని భావించు చుంటివా ? మోక్షప్రాప్తి 'నశ్వరమైన' ధనముచే నసాధ్య ము సుమా ? జ్ఞానసాధ్యము ముక్తి. దానికై యత్నింపుము. నేను విశ్వేశ్వరుని పాదదాసుడగాని ధనదాసుడగాను' అని సమాధాన మొసంగి అతని పంపించివైచెను. కాంచితిరా, శ్రీరామకృష్ణుని అధికత ! అతని త్యాగనిరతిని దెలుపు సంఘటనలు అతని జీవితమున ననేకములుగా యుండి ప్రకాశించినవి.

శ్రీ శారదామాయి

ఇట్లు 1866 వ సంవత్సరమునకు బరిపక్వమైన త్యాగి నాథుడు, అవతారశ్రేష్ఠుడు, పరమ సాధనానిమగ్న జగి తానందా నోలలాడు మన రామకృష్ణుడు సాధకుడై దేవి దర్శన ప్రాప్తికై పరితపించుచు, దక్షిణేశ్వరమున 1859 వ సంవత్సరమున నుండ, దన ముద్దుల కుమారు డున్మత్తుడై యున్నట్లు చంద్రాదేవికి వార్త జేరెను. అప్పటికి అతడు సుమారు యిరువదిమూడు వత్సరముల ప్రాయము గల్గి

యుండెను. భగవంతునియందు దీవ్ర ఆవేదన నొందుట లౌకి కులు పిచ్చిగా భావింతురు. ఈ అనిత్య సుఖములకై ప్రాకు లాడుట బ్రహ్మవేత్తలు వెర్రియందురు. ఈ రెంటిలో నుత్తమము భగవదున్మాదము. భగవద్దర్శన కాంక్షతో దీవ్ర సంతప్తమానసుడైన యీ రామకృష్ణుని పిచ్చి నివారింపజేయ మాతృదేవియగు చంద్రామణి అతనిని కామారిపుష్కరిణికి రావించెను. 'ఏతంపి చేత్వ నవజంతి ధీరా అనపేక్షినో సబ్బ దుఃఖం పహాయ' ధీరులీ లోకపుతీరును ఎరింగి వైరాగ్యము వహించి, దుఃఖముల నతిక్రమించి, ముక్తిగాంతురు అను బుద్ధ భగవానుని వాక సరణి మన రామకృష్ణుడు దక్షిణేశ్వర మును వీడి స గ్రామమున కరుదెంచినను, తన సహజ ధోరణిని విడువజాలడయ్యెను. ప్రపంచవిషయములనెల్ల నిర్లక్ష్య ముగ ద్రోసియున్న కుమారుని గాంచి, మాతృహృదయము తల్లడిల్లి, కుమారునికి వివాహము గావించినగాని పిచ్చి కుదర దని భావించి, తన రెండవకుమారుడైన రామేశ్వరునితో వధువుకై యూరూర గాలింపజొచ్చెను. ఈ విషయమును రామకృష్ణునికి దెలుపకుండ గోప్యముగ నుంచిరి. కాని వారి యత్నము సఫలము గాదయ్యెను. ఎచ్చటను వధువును గాంచక దుఃఖితులైయున్న తన తల్లిని, ఆ విషయమును గ్రహించియున్న మన రామకృష్ణుడు జేరి, సర్వమును మాతృ రూపమున గాంచు తనకు వివాహమేమిటని యని గ్రహించి యున్నను, 'న మాతుః పరదైవతం' తల్లికంటె నన దైవము లేదను భక్తిచే 'అమ్మా! మీరేల ప్రదేశముల ద్రిమ్మరుట? నాకొరకు నిర్ణతమైయున్న బాలిక యిటకు నాలుగు మైళ్ళ

దూరమునగల జయరామవటీ గ్రామమున రామచంద్ర ముఖోపాధ్యాయుని గృహమున జనించియున్నది. అటకు వెళ్లిన మీ కార్యసాఫల్యము గలుగును' అని వచింప, వారు అట కరిగి విచారించిరి. భవిష్యజ్జీవితమున దన విశాల ప్రేమతతముచే సర్వులకు మాతృదేవతగా వెలుగొందు శారదామణీదేవి పంచ వర్షప్రాయయై యుండుట వారు గాంచిరి. సంబంధమును నిర్ణయించి 1859 వ సంవత్సరమున వారిరువురకు పరిణయము గావించిరి.

పసితనముచే ప్రపంచ మననేమియో ఎరుగని శారదామణికిని, భగవద్దర్శనాకాంక్షచే ప్రపంచమును గ్రహింపజాలని మన రామకృష్ణునకును వివాహమగుటచే వారి సంబంధము గూడ ప్రపంచాతీతమై అలౌకికముగ ప్రపంచాదర్శముగ రూపొందెను. సమస్త స్త్రీలోకమును మాతృ రూపమున గాంచు రామకృష్ణుడు శారదామణియందుగూడ మాతృత్వమునే గాంచి, షోడశపూజలనుగూడ ఆమెకు నొసరించి, ఆమెను గౌరవస్థానముననేగాక పూజ్యస్థానమున నుంచెను. ఇక మన శారదామణియన్ననో తంత్రానుభూతియేగాక, అతిశయించిన పవిత్రత మూర్తీభవింప, వ్యావహారిక భర్తయు, పురుషుడునగు మన పరమహంసయందు పురుషత్వము నావలకు ద్రోసి, స్త్రీత్వమునే ఆపాదింపజేసికొని, తన మాతృదేవిగా మన పరమహంసను గాంచుచు, గురువుగ, దైవముగ గౌరవించి, పూజించి తరించెను. వారిరువు రేకాంతవాసమున నున్నను, మాతా పుత్ర సంబంధమే తాండవింప గామలేశముగూడ గోచరముకాదు. పరమహంస దివ్యానందవిభూతి నవగాహ

సము జేసికొని, దక్షిణేశ్వరముననే నివసించుచు, దన నిష్కల్మష పవిత విశాల మాతృప్రేమచే నామె తనను జేరు భక్తకోటికేగాక, సర జీవలోకమునకు బరమపవిత్ర మాతృదేవియై విలసిల్లి, తన యమానుష అనంత సాధనాపటిమచే నాధ్యాత్మిక దివ్యశక్తిచే నితరులకు సంకల్పమాత్రమున ముక్తినొసంగుచు శ్రీశారదామణీదేవి విరాజిల్లినది. అందుచేతనే పరమహంస మహాసమాధి యనంతరము ఆ గురుపీఠము నధిష్ఠించి, భక్తుల నుపదేశముల నొసంగుచు, 'అమ్మా' అని య ంచువారికి గల్పతరువై, తన నాశ్రయించినవారి పాప సంచయమునుగూడ ప్రేమతో గ్రహించి, వ్యాధిగ్రస్తయై, ప్రపంచ దుఃఖితులశాంతికై తన యసువుల కూడ లెక్కసేయని ప్రేమహృదయ, ప్రేమనిధి శ్రీశారదామాయియై తన రొందుటకు గారణము శ్రీ పరమహంస నిర్మల ప్రేమ హృదయమే !

శిష్య వర్గము

ప్రపంచమున సాగరమునకైనను నొక యవధి గాంచ నగునుగాని ఆధ్యాత్మిక జ్ఞానామృతాస్వాదనానక్తుల నిస్స్వార్థ నిర్మల ప్రేమోవధికిమాత్రము ఎట్టి యవధియు గానరాదు. వారి హృదయమున నా ప్రేమ చిన్న పిల్లకాలువ చందము నొప్పుచు, బ్రహ్మానందము నాస్వాదించుకొలది విశాలమగుచు, ఉప్పొంగుచు, నంతరమున మనజాలక బహిర్గతమై, సర్వదిక్కుల నావరించి, సకలమును తరింపజేయక వెనుదిరుగదు. అట్టి ప్రేమను వర్ణింప నేరికగును ? అట్టి ప్రేమయే సర్వుల

దరిజేర్చునది. ఆ ప్రేమయే శిష్య శ్రేయోదాయకమైనది. ఆ ప్రేమయే యోగ్యాయోగ్య రూపమావునది. ఆ నిష్కళంక, నిర్మల ప్రేమయే ఆధ్యాత్మిక తృష్ణను దృప్తిపరచునది. ఆ ప్రేమయే పారమార్థిక శక్తి నొసంగునది. ఆ ప్రేమయే దివ్యాధ్యాత్మిక అనుభూతుల నాస్వాదింపజేయునది. ఆ ప్రేమయే పరస్పర ప్రేమమున నేక త్రాటిపై నడుపునది. ఆ ప్రేమయే ఆధ్యాత్మిక సింహాసనాధిష్ఠుని జేయునది. ఆ ప్రేమయే 'యా దేవీ సర్వభూతేషు ప్రేమరూపేణ సంస్థితా' అను సప్తశతీ వచనానుసారముగ సర్వజగదాధారమునై యున్నది. అట్టి మధుర మంజుల ప్రశాంత దివ్య ప్రేమతత్త్వ రూపులై, శ్రీ విశ్వేశ్వరీపాదపద్మా రాధనా మగ్నులై, సాధకానుభవకోటి సంశోభితులైన శ్రీ పరమహంస దేవుని విశాల ప్రేమ పండిత పామరులను, స్త్రీ పురుషులను, ధనిక దరిద్రులను, గృహస్థ సన్న్యాసులను, సామాన్య అసామాన్యులను, గురు శిష్యులను, ఉత్తమాధములను, ద్వైత అద్వైతులను, స. న మర్దనులను, ప్రాచ్యాధునికముల జొచ్చి, ఎవరినే యే రీతుల బరిణమింపజేసి, ఎట్టి ఉత్కృష్టాదర్శము నొసంగి, సర్వాదర్శమయ్యెనో సుమంత గ్రహించి ఆ ప్రేమ మాధుర్యాతిశయమున నీదులాడెదముగాక!

శ్రీ వివేకానందస్వామి

ఇట్టి అసాధారణ పవిత్రమూర్తుల నాశ్రయించి, తరించి, లోకాదర్శముగానైన భక్తకోటి విషయమున నాశ్చర్యమేమి? వారు అసమాన ప్రతిభాస్వరూపులై, సాటి

లేని సన్యాసచక్రవర్తులై చెలంగి ధన్యులైరి. వారిలో గొందరు ముఖ్యుల మాత్రము మనము గ్రహించుట అత్యావశ్యకము.

దత్తవంశసముద్భూతుడై, విద్యాధికుడై, విషయలంపటముల దగుల్కొనక, వాని సమూలముగ నంతమొందించి, ఈశ్వర సాక్షాత్కార పిపాసచే ననంఖ్యాక సంఘముల వ్యక్తుల నాశ్రయించి, ఎచ్చటను దనను దృప్తిపరచువారి గాంచక, నిరాశామూలమున దపించి, పిమ్మట దక్షిణేశ్వరమునగల సాధుసత్తముడు భగవంతుని దర్శించినవాడనియు, మహిత త్యాగమూర్తి యనియు బంధువగు రామచంద్ర దత్తునిద్వార గ్రహించి, అధిక ఆవేదనాతప్త హృదయుడై దక్షిణేశ్వరమున కరిగి, శ్రీరామకృష్ణుని నిర్మల ప్రేమపూరిత శీతకిరణ సందోహముచే శాంతి నొంది, మన రామకృష్ణుని గ్రహించి, అతని అడుగుజాడల ననుసరించి, నతని గురువుగ స్వీకరించి, 'నాస్తి తత్త్వం గురోః పరం' గురువుకంటె బరమే లేదను చందముగ సర్వమును శ్రీ గురుదేవుడే యని విశ్వసించి, ఆ యతివరేణ్యు కృపావిశేషమున నిర్వికల్పాది సమాధులగూడ జవిజూచి, అతని యనంతరము సర్వలౌకిక సంబంధముల ద్రెంచి, 'సన్యాసః శిరసి స్థితః' శిరోభూషణము, ఆశ్రమ రాజమును అగు సన్యాసమును స్వీకరించి, శ్రీ వివేకానంద నామమున బ్రఖ్యాతుడై, శ్రోత్రియత్వముచేతను, అనుభవముచేతను, ప్రాచీనాధునిక విజ్ఞాన ప్రవాహము నేకము గావించి, విదేశముల దన వాగ్ఝరిచే వేదాంత మతమును బ్రతిష్ఠించి, స్వదేశ పరదేశీయులచే సన్నుతి

పాత్రుడై, భూత భవిష్య ద్వర్తమానముల నసాధారణ కీర్తి గడించిన శ్రీ వివేకానంద నామక యతికుల సార్వభౌముడై శ్రీ పరమహంస దేవుని ప్రథమ శిష్యుడు. శ్రీ వివేకానందుడు మన పరమహంసల వారి బోధనామృతము నాస్వాదించి, ‘జీవాం జీవో శివోహమేవ ప్రత్యక్షా పరమ శివస్యతే’ వారి ప్రకాశ విశేషముచే ననుష్ఠింపదగిన ఆంగ్ల దేశమున ఆను స్మృతివాక్ విధానమున ప్రబోధకుడై ఎన్ని నాగరికతలు గడించి, తా నస్వదేశమునకు వచ్చినాక, తన వంశము, పరిసరములు, దేశము, ప్రపంచములుసైతము ధన్యత గలుగజేసెను. ఆహా! పతితులను నుండి ప్రాపంచిక జీవితము నొల్లక భగవంతునికై తపించు వారికిగదా సర్వాధ్యాత్మిక సంస్కృతుల లక్ష్యము! అసాధ్య ములు సాధ్యములగుట వారికేగదా! భగవంతుడు వారికి కరతలామలకము గదా! శ్రీ వివేకానందుని జీవిత మాహాత్మ్య మును ‘మన వివేకానందుడు’ అను గ్రంథమున జూచెదరు గాక!

శ్రీ బ్రహ్మానందస్వామి

శాక్తేయుడును, జమీందారుడును అగు ఆనంద మోహన్ ఘోషునకు 1863లో కలకత్తా నగరమున రాఖాల్ చంద్ర ఘోష్ జననమొందెను. చిన్ననాల నుండియు భగవద్విషయ ముల నధిక యాసక్తి గలిగియుండుటచే విద్యాభ్యాస మొన ర్చుచు బ్రహ్మసమాజముచే నాకర్షితుడయ్యెను. అట సాధనలు గావించుచు తృప్తినొంద జాలకుండెను. పదునైదవ వత్సర మున వివాహమాడినను నాతడింద్రియ నిగ్రహము గలిగి

జిజ్ఞాసువై యుండగలిగెను. అంత శ్రీరామకృష్ణుసాన్నిధ్యమును బడసిన యతడు, గురూపదేశముచే ననేక సాధనల నొనర్చుచు, దినమున బదునెనిమిది గంటలకాలము ధ్యానమున నుండుచు, అనుభవానందముల మగ్నత బొందుచు శ్రీ జగద్గురు మానస పుత్రుడు నా చెల్వొందెను. అంతియగాక "రాఖల్ రాజ్యపాలనముజేయ సమర్థు"డని శ్రీ పరమహంసచే చింపబడిన మన రాఖల్ చంద్రుడు, మధుర ప్రవర్తనము, అపార విజ్ఞానము, ఎనలేని తితిక్ష, అంతర్దృష్టి, శాంత్యాది గుణములచే సోదర శిష్యుల ప్రేమను జూరగొనెను. మరియు నతడు శ్రీ జగద్గురుని దండ్రివలె ప్రేమించుచు, గురునిర్యాణ పర్యంతము విశేష భక్తిశ్రద్ధల నధిక సేవల నొనర్చి, గురు మహాసమాధి అనంతరము సర్వమును బరితజించి శ్రీ బ్రహ్మానందస్వామి యయ్యెను. దినమున పదునెన్మిది గంటలకాలము బ్రహ్మానుభూతిలో నుండు నీ త్యాగధనునకు బ్రహ్మానంద నామధేయ మెంతయు సార్థకముగదా! అంత మన స్వామియు పరివ్రాజకుడై, దేశముల గ్రుమ్మరి, భిక్షాచర్యము చేయుచు, బృందావనము, పూరీ మున్నగు బుణ్యక్షేత్రముల దీవ్ర సాధనల గావించుచు గొంతకాలమునకు మరల గలకత్తాకు విచ్చేసెను.

నాటికే పాశ్చాత్యదేశమున జోహారుల నందుకొనుచున్న వివేకానందుడు, బ్రహ్మానందుని గలకత్తారాకను సోదరులద్వారా తెలిసికొని, కడుంగడు ముదమంది, ఆశ్రమ నిరవాణ పద్ధతుల నుత్తరముల మూలమున బ్రహ్మానందునికి

తెలియబరచుచుండెను. బ్రహ్మానందులును ఆయా విధానముల సక్రమరీతి గ్రహించి, వాని నాచరణమున నిడుచుండెను. శిష్య శిక్షణమున వలెనె నితడే సాటి. శ్రీ పరమహంస వాక్యములు యథార్థములు గాకుండునా! అందుచేతనే వివేకానందునిచే నాప్యాయముగ 'రాజా' యనియు, తదితరులచే 'రాజా మహారాజ్' యనియు పిలువబడు మన బ్రహ్మానంద స్వామి ప్రథమమున శ్రీరామకృష్ణ మఠమునకు ప్రథమాధ్యక్ష పదవిని స్వీకరించుట యెంతయో సముచితమై యొప్పుచున్నది. జన్మతః నాయక లక్షణోపేతుడై, ప్రపంచము నుయ్యా లూగింపగల వ్యక్తి వివేకానందుడైనచో, అగాధ దివ్యాధ్యాత్మిక శక్తి స్వరూపుడై, ఆ శక్తిచే సర్వ విశ్వమును నియమించు శక్తి సామర్థ్యములుగల వ్యక్తి బ్రహ్మానందుడు. లేనిచో శ్రీ పరమహంస సన్యాస పుత్రులందరుల సాధన మా? మఠమున వసించుచు, శిష్యులకు క్రమశిక్షణము నొసంగుచు, వారిచే సాధనల జేయించుచు, మఠవిషయముల జాగరూకుడై మన స్వామి యున్నను తన ధ్యానాదికముల గావించుకొనుచుండెను. 1903 లో మద్రాసు శ్రీరామకృష్ణ మఠ అధ్యక్షుడగు శ్రీరామకృష్ణానందుని ఆహ్వానముపై అచ్చటికేగి, అంత గొన్ని క్షేత్రములదర్శించి, ఎచ్చటకు వెడలినను అపార గౌరవాదరముల నొందిన బ్రహ్మానంద స్వామి జగద్వంద్యుడై 1921 ఏప్రిల్ మాసమున బ్రహ్మ సాయుజ్యము బొందెను.

౧ శారదానందస్వామి

దానధర శీలురును, సత నిష్ఠులును, భగవద్విశ్వాస యుక్తులను, ౬ త్ర శాస్త్రానుచరులునగు ధనిక బ్రాహ్మణ కుటుంబమున 186 తో శరచ్చంద్ర చక్రవర్తి ఉద్భవించెను. జననిదొనర్చు బూజాదికముల వీక్షించిన నీ బాలుడు యధిక శ్రద్ధల దానును అర్చనల గావించువాడు. రోగులకు, పేదలకు సహాయభూతుడగుచు, మాటచేనైన బరుల మన స్సును నొప్పింపజాలని మృదుహృదయుడైన యాతడు ఆధ్యా త్మికాకాంక్షచే నాడు పేరెన్నికగనిన బ్రహ్మ సమాజమున జేరియు, సాధనల గావించినను దృ గాంచలేకుండెను. పిమ్మట నతడు 1883వ సంవత్సరమున శశిభూషణ చక్ర వర్తితో దక్షిణేశ్వర సాధువరుడైన శ్రీరామకృష్ణ గురు దేవుని సందర్శించి, 'వివాహమే బంధకారణ'మను శ్రీరామ కృష్ణ తాగమయ వాక్కులచే నుత్తేజితుడై, మిత్ర బంధు జన జనకులకంటె గురుదేవుని ప్రేమను నిర్మలముగ గ్రహించి, దానికి గట్టువడి, ఓర్పు, నిశ్చలత, దయాపరత్వబుద్ధి మున్నగు సుగుణములచే గురుదేవుని ప్రేమకు పాత్రుడై, గుర్వాజ్ఞాను సారియై సాధనల సాగించుచుండెను. భావిజీవిత నాయకు డగు నరేంద్రుని గుణగణములచే నాకర్షితుడైన యాతడు విద్యయందభిలాష లేకున్నను నరేంద్రుని ప్రోత్సాహమున వైద్య శాలాలలో జేరెను. కాని శ్రీరామకృష్ణుని వ్యాధి సమయమున సర్వసేవల నొనర్చి, శ్రీరామకృష్ణుని శరీర త్యాగానంతరము బారానగర్‌చే, సన్న్యసించి శారదా నంద స్వామి : అను నామధారి యయ్యెను.

వరేణ్యుడు, శిష్యుని లాలించి, 'జోగిన్! నీ ఆధ్యాత్మిక జీవితమునకు వివాహ మాటంకము కానేరదు. ఇట్టి వెయి వివాహములైనను అవి నీ పారమార్థికాభివృద్ధి నేమియు జేయజాలవు. మరియు నీ భార్య నిలకు గొనిరమ్ము. ఆమెను నీకు సహాయకారిగ నొనర్తు'నని అతనియందు నిగూఢమైయున్న ఆధ్యాత్మిక శక్తి దెలియజేసి, ధైర్యోత్సాహములనిడి, తన అభయహస్తము నొసంగి, ఆతని హృదయగత బాధను నివారించెను. గురునామము యిట్టి సమయములనేగదా అన్వయము! నాటనుండి మన జోగేంద్రనాథుడు గురుసేవారతుడై 'ఒక్క గురుదేవునిదే యథార్థ ప్రేమ. అను ల్రేమ స్వా' మని మనసా గ్రహించి, గురు శిక్షణముచే సాధనల గావించి అనుభవసంపేతుడై యలరారెను. తర్వాత త్యాగపూరితుడై శ్రీ యోగానందస్వామియై ధన్యతగాంచెను. శ్రీ శారదామాయితో దీ స్యాత్రలజేసి, ఆమెచే నుపదేశమునొందిన మన యోగానందుడు ప్రథమమునుండియు నీ సంఘముల, నేతత్వాద్యకలాపములకు దూరముగానుండుచు, ప్రతి సంవత్సరము శ్రీ రామకృష్ణ జయంత్యుత్సవములమాత్రము నిరహించుచు, సాధనాదుల దీవ్రముగ నొనర్చుచు, 1899 మార్చిలో మహాసమాధి నొందెను. నిష్కపటియు, మృదుహృదయుడు, అనుభవసంపన్నుడునగు నీ యోగానందుడే శ్రీరామకృష్ణ శిష్య వర్గమున ప్రథమమున దేహమును చాలించిన వ్యక్తియగుటచే నీ సంఘటనమునకు సోదరశిష్యులెల్లరు జింతాక్రాంతులైరని వచింప నవసరము లేదు.

శ్రీ నిరంజనానంద స్వామి

కలకత్తా వాసియైన కాళీకృష్ణమిత్ర మేనమామ యగు టచే నిత్యనిరంజన ఘోష్ ఆతని గృహమున నివసించుచు విద్యాభ్యాసము జేయుచుండెను. నిష్కపటియై, దృఢశరీరుడై, సహజశక్తితో నొప్పు నీ బాలుడు బాల్యమునుండియు ధైర్య శౌర్యాదిక గుణములకు నెలవై యుండెను. అందుచే భూత ప్రేత పిశాచాదుల నాహ్వానించువారితో స్నేహముచేయుచు, నతడు ఆ పిశాచాదులగూర్చియే ఎల్లపుడు యోచించెడి వాడు. ఇతడు తన పదునెనిమిదవ వత్సరప్రాయమున ప్రథమ మున శ్రీరామకృష్ణ సద్గురువరేణ్యు ని దర్శించెను. దర్పణము, ముందున్న వ్యక్తియొక్క స్థూలశరీరమును ప్రతిబింబింపజేయు చందము మహాత్ముల హృదయమను దర్పణము వ్యక్తుల ఆంతరంగిక గుణగణముల దెలియజేయునుగదా! అట్టి విని ర్మల హృదయుడగు గురుదేవుడు ప్రథమసమాగమముననే ఆతని వీక్షించి 'నాయనా! ఎవడు సర్వవేళల భూతాదుల గూర్చి జింతించునో వాడు ఆ భూతమే యగును. కాని భగవంతునిగూర్చి యోచించిన దేవుడగును. ఈ ద్వయమున నీవు దేనిని అనుసరింతువు?' అని ప్రశ్నించి 'ద్వితీయమునే వాంఛింతు' నను ఆ బాలుని సమాధానమును విని ఎంతయు దృప్తుడై ఆనందించెను. అది యథార్థమేగదా! 'విషయాన్ ధ్యాయతశ్చిత్తం విషయేషు విషజ్జతే। మామనుస్మరత శ్చిత్తం మయేవ ప్రవిలీయతే॥'[2] విషయ ధ్యానమున నున్న చిత్తము విషయముల మునుంగుచున్నది. నన్ను స్మరించు

మనస్సు నాయందే విలీనమగుచున్నదని భాగవతమును, 'బ్రహ్మైవాహమితి భావయే బ్రహ్మరూపో భవతి' బ్రహ్మము నేనని భావించిన తద్రూపమే యగునని ముద్గలోపనిషత్తును, చిత్తానుగుణ మగనే ఫలితమని వచించియున్నవి. అంత గొంతకాలమునకు నిరంజనుడు రెండవపర్యాయము శ్రీరామకృష్ణుని దర్శింపవచ్చెను. శ్రీరామకృష్ణుడాతని రాక కెంతయు ముదమంది, ప్రేమమున నాబాలుని గౌగిలించి, పరితాపహృదయుడై 'నిరంజన్! దినములు గడచుచున్నవి. నీవు దైవ సాక్షాత్కారము నెప్పుడు పొందగలవు? భగవద్దర్శనములేని జీవితమంతయు వ్యర్థమేసుమా! కాన త్వరితముగ దానికై యత్నించి ధన్యతనొందు'మని శిష్యు నికంటె నధికతర ఆవేదనమును తాను పొంది, ఆతని బుద్ధిని సాధనాదుల కున్ముఖము గావించెను. తన కొరకు కాయవతారవరేణ్యుని యావేదనను గ్రహించిన నిరంజనుడు వివాహవిముఖుడై, గురుపుంగవుని దోడ్పాటుచే సాధనలయం దుత్తీర్ణుడై తన ఉద్రేకతత్త్వమును నశింపజేసికొని, శ్రీరామకృష్ణుని సేవించి, శ్రీరామకృష్ణదేవుడు శరీరమును త్యజించిన యనంతరము శ్రీ నిరంజనానంద స్వామిగా బరిణమించెను. దేశముల ద్రిమ్మరుచు, పుణ్యక్షేత్రమగు వారణాసిజేరి, అట మధూకరముచే జీవించుచు తపోదీక్ష నుండె మన నిరంజనానందుడు. శ్రీ శారదాదేవి సన్నిధి నీతడు పసిబాలునివలె మెలంగెడివాడు. పై విధమున సంఘ శ్రేయస్కామియైన నిరంజనానందుడు 1940 మే నెలలో రోగగ్రస్తమగు నీ దేహమును వీడి బ్రహ్మసాయుజ్యమును బడసెను.

శ్రీ రామకృష్ణానంద స్వామి

శిష్టాచార సంపన్నులగు బ్రాహ్మణ వంశమున శశి భూషణ చక్రవర్తి 1863 లో పుట్టాందెను. పసితనమాదిగ దీకుశలుడై యున్న యీ బాలుడు సాహిత, తత్త్వ శాస్త్ర, గణిత, ఆంగ్ల, సంస్కృతములయం దధికాభిరుచిని గలిగి యుండుచు విద్య నభ్యసించుచుండెను. ఇన్ని యున్నను లోన భగవదాకాంక్ష తీవ్రమై యొప్ప బ్రహ్మసమాజమున ప్రవేశించెను. అంతమాత్రమున నతనికి తృప్తిగలుగక 1883 వ సంవత్సరమున అవతారవరుడగు శ్రీరామకృష్ణుని దర్శన భాగ్యమును బొందె, ఆయనచే 'సాకార నిరాకారములనేది నీకు ఇష్ట' మని ప్రశ్నింపబడెను. కాని యీ బాలుడు నిష్కపటముగ 'భగవదునికియే దెలియని నేను మీకేమని సమాధానమొసంగగలను' అని ప్రత్యుత్తరమొసంగ శ్రీరామకృష్ణు డద్దానికి అమితానందమును పొందెను. దక్షిణేశ్వరమున నొకసారి, గ్రంథపఠనమున మునిగి బాహ్యమును మరచిన శశినిగాంచి, అనుభవానందమూర్తియగు గురుదేవుడు 'శశీ! విద యందధికాసక్తి కూడదు. అట్లైనచో నీ భక్తి క్షీణమగునుసుమా!' యని శిష్య శ్రేయస్కాముడై హెచ్చరింప, రామకృష్ణుని భావమును గ్రహించిన శశి వెంటనే ఆ గ్రంథముల గంగయందు బడవైచెను. అవును, 'అధీత చతురో వేదాన్ ధర్మశాస్త్రాణి మానవః। యో వైబ్రహ్మ న జానాతి దరీ పాకరసం యథా॥' సమస్త వస్తువులయందుండినను గరిటె ఆ పదార్థముల రుచినిమాత్రము

ఎఱుంగజాలనట్లు మానవుడు జతుర్వేదముల, ధర్మశాస్త్రముల నధ్యయనము గావించి, బ్రహ్మమును గ్రహింపనిచో తత్తుల్యమనియే ఉత్తర గీతావాక్యము. అంతట శశి శ్రీరామకృష్ణోపదేశముల స్వీకరించి, తదనుగుణముగ సాధనల నొనరించుచు, అనుభవముల బొందుచుండెను. శశి బి. ఎ. చదువుచున్న సమయమున శ్రీరామకృష్ణునికి వ్యాధి యంకురించెను. అంత నతడు చదువు సంధ్యల గాలదన్ని, సాధనల వంచి 'న స్నానేన న మౌనేన నైవాగ్ని పరిచర్యయా। బ్రహ్మచారీ దివం యాతి సయాతి గురుపూజనాత్॥' స్నానమౌన అగ్ని కార్యాదికములచే బ్రహ్మచారి స్వర్గమును జేరడు. కేవల గురుసేవవలననే యాత డుత్తమస్థితిని బొందుననుశంఖధర్మశాస్త్రమురీతి సర్వము గురుసేవకే అంకితము చేసెను.

శ్రీరామకృష్ణ నిర్యాణానంతరము తీవ్ర సాధనలలో మునిగి తేలుచున్న సోదర శిష్యుల భోజనసదుపాయముల జూచుచు, వారి సాధనల కనుకూలత నొనరించు నానిర్మల మాతృప్రేమ విలసిత హృదయుడగు శశిభూషణుడు 'శమాకుతల్లి. కాలమును, భోజనాదుల విసరించి సాధనల నున్న మమ్ముల నాతడు బలవంతమున లేవదీసి ఆహారము నొసంగెడివాడు' అని వివేకానందునిచే బేమింపబడుటజూడ ఆశ్చర్యము కలుగును అట్టి పరస్పర ప్రేమానురాగముల శ్రీరామకృష్ణ పరమహంసదేవుని శిష్యులకుగాక అన్యులకు సాధ్యమా! అట శశి యత్యాశ్రమమును గొని, తనకు గురుదేవునియందుగల గాఢ భక్తి విశ్వాసములకు చిహ్నమో

యనునట్లు శ్రీరామకృష్ణానందస్వామి నామము నిడికొనెను. ఆలాంబజార్ మఠమునసే నివసించుచు బూజాదుల నిర్వహించు చుండు రామకృష్ణానందుని, అతని గాఢ గురుభక్తియు, సునిశిత సూక్ష్మజ్ఞానము, ఆచరణ యుక్తములగు ప్రబోధ, అచంచల కార్యదీక్ష, తితిక్షాదుల ప్రపంచమునకు దెలియ జేయుటకో యనునట్లు వివేకానందుడు 1897లో మదరాసు నగరమున శ్రీరామకృష్ణ మఠ స్థాపనార్థమై బంప సంకల్పించెను. నాయకుని ఆజ్ఞ గొని, చెన్నపగరమును జేరెను. అచ్చట మన రామకృష్ణానందస్వామి తన అతీత వైరాగ్యముచేతను, అగాధ ఆధ్యాత్మిక శక్తిచేతను, అపారశాస్త్ర పరిజ్ఞానము చేతను, సంస్కృతపాండిత్య ప్రకర్షచేతను సర్వుల నాకర్షించి ప్రసంగములజేయుచు, ఉపన్యాసముల నొసంగుచు, గ్రంథము రచించుచు అచిరకాలమున విశేషకీర్తి నార్జించెను. సూక్ష్మబుద్ధియగు నీ స్వామి సుసూక్ష్మ విషయములగూడ అతి తేలికగ వివరించుచు నెల్లర ముగ్ధుల గావించువాడు. అంతియగాక వేదాంత విషయములపై ననేక గ్రంథముల విరచించెను. భౌతికశాస్త్ర Science తత్త్వ శాస్త్రము Philosophy లాతనికి కరతలామలకమై అందలి సునిశిత భావము లాతని జిహ్వాగ్రమున నాట్యము సలుపుటయం దాశ్చర్యము లేదు. Science is the struggle of man in the outer world. Religion is the struggle of man in the inner world. బాహ్య ప్రపంచమున మానవుని పోరాటము భౌతిక శాస్త్ర మనియు, అంతః ప్రపంచమున మానవుని పోరాటము మత జీవనమనియు భౌతిక-మత జీవితములను, మరియు Politics is the freedom of the senses, while religion is freedom

from the senses ఇంద్రియ స్వాతంత్ర్యమే రాజకీయము లనియు, ఇంద్రియములనుండి స్వాతంత్రతయే పారమార్థిక జీవనమనియు, రాజకీయ - మతజీవితముల రహస్యములను ఒక్క మాటలో Religion begins where science en(ds) భౌతికశాస్త్ర పర్యవసానమున మతజీవనము ప్రారంభించును అట్టుదు తముగ విశదీకరించెను. అట్టి ధీశాలియగు శ్రీరామకృష్ణుని ప్రశస్తమార్గమున శరణొందిన మహావ్యక్తి బొంబాయి, బెంగుళూరు, మైసూరు, బర్మాలలో ఉపన్యసించి, మతస్థాపనల గావించుచు, శాస్త్రోక్త సద్గుణములు గల వ్యక్తుల మాత్రమే శిష్యులుగజేర్చి, క్రమశిక్షణము నొసంగుచుండిన మన శ్రీరామకృష్ణానందస్వామి తన సాధనాదులకు భంగములేక కార్యక్రమముల నెరవేర్చుచు, శ్రీరామకృష్ణ సందేశముల దేశము నల్గడల బ్రసరింపజేసి, దేశమున పారమార్థిక బీజముల నాటి, గ్రంథముల, ప్రసంగముల, ఉపన్యాసములద్వారా విరివిగా వేదాంత ప్రచారమును సాగించేసిన నా అపూర్వ దివ్య మూర్తి తన జీవిత సర్వస్వము ప్రపంచమునకు ధారవోసి, 1911 ఆగస్టున 'అంత వంత మలిన దేహః' అనుచందము యీ మలిన సంకుచిత దేహమును శ్రీరామకృష్ణ పరబ్రహ్మమున లీనమయెను.

శ్రీ త్రిగుణాతీతానంద స్వామి

కలకత్తాపట్టణమున భగవదారాధనాపరులగు ఒక ధనిక కుటుంబమున ధీశాలియై, సత్ప్రవర్తనుడై, సద్గుణసంపన్నుడై పుట్టుగొమ్మయై 1865వ సంవత్సరమున శారదా ప్రస

...త్ర జన్మించెను. బాల్యమునుండియు శాస్త్రపఠనాసక్తియు,
...నికిమించిన మననశక్తియు, నాతని సుగుణములు. ఈ
...లు నొకదినము తన బంగారపు చేతిగడియారమును
...గొట్టుకొని దిగులుజెంద, 'శ్రీరామకృష్ణ లీలా ప్రసంగ'
...థకారుడును, ఉన్నత పాఠశాలా ప్రధానోపాధ్యాయుడు
...వ మహేంద్రనాథగుప్త శ్రీరామకృష్ణ శిష్యుడగుటచే
...బాలుని మార్చుటకు శ్రీరామకృష్ణుని సన్నిధికి గొంపో
...ను. ఆ సాంగత మహిమచే శారదా ప్రసన్నునకు
...ధ్యాత్మికాసక్తి అభివృద్ధి నొందుటయు, బాహ్య విద్యల
...క్తియు గలుగ నాతని తల్లిదండ్రులు గాంచి, వివాహము
...యింప నీ బాలుడు జగన్నాథ క్షేత్రమునకు బారి
...యెను. అంత గొంతకాలమునకు మరల గలకత్తకుజేరి,
శ్రీరామకృష్ణదేవుని సేవించి, గురు మహాసమాధి అనంతరము
...సన్యాశ్రమమును స్వీకరించి శ్రీ త్రిగుణాతీతానంద
...మియై విరాజిల్లెను. 1891లో బృందావనము, మధుర
మున్నగు పుణ్య క్షేత్రముల దర్శించి, 1885న కైలాస్ మానస
సరోవరములకేగి త్రిగుణాతీతుడు గలకత్తకుజేరి, శారదా
...నందస్వామి స్థాపితమైన 'ఉద్బోధన్' పత్రికాధిపతియై
1903 జనవరిలో అమెరికాకేగి అట వేదాంత ప్రచారము
...యసాగెను. ఇట్లు స్వామి తన తను మనముల గురుదేవుడగు
...రామకృష్ణుని కర్పించి, తత్సంబంధ కార్యముల నిర్వ
హించుచు, అహర్నిశముల దన సాధనల గావించుకొనుచు,
...శిక్షణమున మంచి దిట్టయై చెలువొందెను. ఇ... యీ...

మహాపురుషుడు 1914 డిశంబరుమాసమున, ఆశ్రమమునం
నొక సభ నేర్పాటుచేసి, దానికిపలయు సర సంభారము
సంసిద్ధమైనవేమో యని చూచుట కేగుదెంచిన సమయమున
స్వామి పూర్వ పు విద్యార్థి యొకడు ఒక బాంబును
వేసెను. దానిచే స్వామి తీవ్రముగ గాయపడియు, నా బా
నిపై నె కినుకయు లేక బాలుని యోగక్షేమముల నతి
మిగుల యానందించెను. మరియు నతని కెవ్విధమైన అప
రము నొసర్పరాదని గట్టడి చేసెను. ఏమి యీ ప్రేమవా
ల్యములు! ప్రేమించువారిని ప్రేమించుట గాననగుగా
ద్వేషించువారిని ప్రేమించుట లోకమున గాంచగల్గుదుమా
పరులనుండి దేని నాశించినను యిట్టి వినిర్మలప్రేమ గలుగద
నిరాశాపరునకే ఆ ప్రేమ లభ్యముకాని అన్యులకు దుర్లభము
అట్టి ప్రేమరాశియోః శ్రీరామకృష్ణదేవుని శిష్యుడన చెల్లు
గాని లేకున్న కాదు. అప్పుడు శిష్యులు స్వామికి చికి
త్సనేర్పాటు గావించియుండిరి. ఔషధములు సేవించుచున్న
స్వామికి ఆరోగ్యము చేకూరదయెను. ఈ శరీరము
విరక్తి జనించెనో యను విధానమున మన స్వామి ఆశ్ర
వాసులను జేరబిలిచి 'రేపు శ్రీ వివేకానంద స్వామి పుణ్య
జన్మదినము. కాన నే నీ దేహమును బరిత్యజింతు'నని వారి
దెలియజేసి, 1915 జనవరి 10వ తేదీ ఉదయము
శ్రీ వివేకానంద పుట్టిన దినమున, అసువులబాసి, శివ వా
మును దుఃఖోదధి ముంచి శ్రీరామకృష్ణగురు సన్నిధిజేరెను

శ్రీ ప్రేమానంద స్వామి

హుగ్లీ జిల్లా అంత్‌పూర్‌లో దయాస్వభావులును, భక్తాగ్రగణ్యులునగు తారాప్రసన్నఘోష్, మాతంగినీదాసి యను దంపతుల గర్భవాసమున, కాయస్థవంశమున, 1861వ సంవత్సరమున బాబూరాంఘోష్ ద్వితీయ పుత్రుడుగ బుట్టెను. కొలదిగ మాటల నేర్చిననాటనుండి యీ బాలుడు పూర్వజన్మ సుకృతమో యనునట్లు వివాహమును గూర్చి ప్రసంగించువారలతో 'వివాహము వలదు. అట్లయినచో మరణింతు' నని వివాహము నేవగించుకొనుచుండెడివాడు. బాలమునుండియు నాధ్యాత్మిక చింతనాసక్తి గలవాడగుటచే నీతడు తన సోదరుడగు తులసీరాంఘోష్ ద్వారా శ్రీరామకృష్ణుని జీవితవిశేషముల వినుట దటస్థించెను. మరియు దన సహాధ్యాయియగు రాఖల్‌చంద్ర ఘోష్ కూడ శ్రీరామకృష్ణ సన్నిహితుడగుటచే ననేక విషయముల నాలకించిన బాబూరాం మనస్సు దక్షిణేశ్వరము వెడలుటకు నారాటమొందసాగెను. అంత నొకదినమున బాబూరాం రాఖల్‌తో శ్రీరామకృష్ణుని జూడ నేగెను. నాటికే బాలునికి ఇరువది వత్సరముల ప్రాయము. శ్రీరామకృష్ణదేవుడును రాఖల్ వెంటనుండు బాబూరామ్‌ను పిలిచి, ఆతని తల్లిదండ్రులగూర్చి ప్రశ్నించెను. అంతటితో తృప్తిగాంచక శ్రీరామకృష్ణుడా యువకుని దగ్గరకు జేరబిలిచి, ఆతని ముఖమును, హస్తములను, పాదములను వీక్షించి పారమార్థిక జీవితమునకు దగిన వ్యక్తిగా నిశ్చయించి ముదమొందెను. పిమ్మట ద్వితీయ పర్యాయ మతడు శ్రీరామకృష్ణుని దర్శింప, నరేంద్రనాథుని

గూర్చి విని శ్రీరాముని గలిసికొని మిక్కిలి సంతసించెను. అంత నతడు శ్రీరామకృష్ణుని చెంతకు జనుచుండు నీ యువకుడు విస్మయ, పవిత్రతలతో నుండు శ్రీరామకృష్ణదేవుని ప్రేమయును; స్వార్థ పూరితమును, కల్మషయుక్తమునగు లౌకికుల ప్రేమయునుగల వ్యత్యాసముల గ్రహించి, గురుదేవుని ప్రేమకు దన జనని ప్రేమకూడ సాటిరాదని విశ్వసించి, ఆ ప్రేమోదధి గ్రుంకుచు, గురు ప్రబోధితుడై, సాధనల జేయుచు, గురు నుగ్రహ ప్రసారముచే సాధనాటంకముల నిర్మూలనము గావించుకొని, ఆనందానుభూతి నోలలాడ దీవ్ర కృషి సల్పుచుండెను. ప్రపంచ కల్మషములులేని పవిత్ర హృదయుడగుటచే నితడు శ్రీరామకృష్ణదేవుని సమాధ్యవస్థల నాయనకెట్టి అపాయమురానీయక అండగా నుండెడివాడు. ఏ లేశమాత్ర దోషము గలుగుచున్నను, శ్రీరామకృష్ణదేవుడు సమాధిసమయముల వారి స్పర్శను సహింపజాలడు. కావున దీనివలన నితని చిత్తనిర్మలత మనకు వ్యక్తమగుచున్నది. శ్రీరామకృష్ణదేవుని వ్యాధిలో శుశ్రూషల గావించుచు, ఆ ప్రేమమూర్తి అస్తమింప నీయువకుడును, ప్రాపంచిక విషయముల గాలదన్ని, గురుదేవుని ఆదర్శముగగొని, నరమును ద్యజించి శ్రీ ప్రేమానంద స్వామియను నామధారియయెను. పరివ్రాజక జీవితమున నుండుచు, సాధనలజేయుచు గొంతకాలమునకు మఠమునకు జేరెను. శ్రీ వివేకానందుని మరణానంతరము మఠ కార్యక్రమముల నతి శ్రద్ధమై నిరహించెడివాడు. పవిత్రత రూపొందిన ఆతని మూర్తిమత్త్వము, ప్రేమనిలయమగు నాతని హృదయము, హృద

యమే బహి తమై ప్రవహించుచున్నదో యనునట్లుండు నాతని వచనములు, ప్రేమను జిందించు నాతని చూడ్కులు వ్వైవానినైన బాధాక్రాంతుని జేయక మానవు. సాశ్రు నేత్రుడై వాక్కుచేగాక హృదయముతో బోధించును. పన్నా సహోదర బృందముపై నాతని ప్రేమ అత్యద్భుతము, అమానువము. శిష్యులపై నాతని ప్రేమవాత్సల్యము లమోఘములు. అనవరత మాతడు సోదరశిష్యుల ఆరోగ్యమును అభివృద్ధినే గాంక్షించు ఉదార హృదయుడు. ఇట్టి ప్రేమ స్వరూపుడు 1918 జులై మాసమున నీ స్థూల శరీరమును బాసి 'న స పునరావర్తతే' అను శ్రుత్యుక్తముగ బునర్జన్మ రహిత మోక్షమున బ్రవేశించెను.

౨ అద్భుతానంద స్వామి

బీహారు దేశమున నొక నిరుపేద కుటుంబమున జననమొంది, ౫వ వత్సర ప్రాయమున జననీ జనకులు మరణింప, నొక బంధువొకనిచే గలకత్తకు దీసికొనిరాబడిన బాలుడు రక్తురాం లేక లాటూ. 9, 10 వత్సరములు వచ్చుటతో నా బాలుని యాతని బంధువు ఒకరి గృహమున సేవకునిగా నియమించెను. శ్రీరామకృష్ణ గురుదేవుని పాదసన్నిధి జేరి, గురుదేవుని అమూల త్యాగమును దన జీవితమున మేళవింపు జేసికొని, గురు వచనముల వేదవాక్కులుగ స్వీకరించి, వాని జీవితమున ననుష్ఠించి, శ్రీరామకృష్ణ పరమహంస దేవుని గృహి శిష్యులలో నాదర్శ వ్యక్తియై చెలువొందిన రామచంద్రదత్తయే ఆ గృహస్థు. అట్టి పరమ భక్తుని గృహమున

మన లాటూ సేవకుడు. అదియే భగవదనుగ్రహము. ఎవ్వ యభివృద్ధికి ఏది ఎప్డు సమకూడునో దెలియరాదుగదా! బాల్యమునుండియు మన లాటూ ఎచ్చటనైన సంకీర్తనము నాలకించినచో దానిచే నాకృష్టుడై, చేయు పనుల విస్మరించి అచ్చట కేగెడివాడు. బాలుడైనను ఆ సల్లక్షణముల గాంచి రామచంద్రదత్తు కుటుంబమువారును లాటూ నధికముగ ప్రేమించెడివారు. ఆ బాలుని సత నిరతికి వారు ఆనందించెడివారు. శ్రీరామకృష్ణుని భక్తుడగు రామచంద్రదత్తుని పవిత్ర ప్రవర్తనము, ఆతని పవిత్ర గృహవాతావరణము, గృహమునందలి భక్తి సంభరిత సంభాషణములును లాటూయొక్క అభివృద్ధికి సహాయభూతము లగుచుండెను. అంతియగాక వన్నిటికంటె నీ బాలునకు శ్రీరామకృష్ణ దేవునకు గలిగిన సంబంధమే యిట ముఖ్యము. ఈ బాలునిచే రామచంద్ర కుటుంబమువారు శ్రీరామకృష్ణదేవునకు ఫలాహారముల దక్షిణేశ్వరమునకు బంపెడివారు. వాని నటకు గొంపోయిన లాటూ శ్రీరామకృష్ణుని గాంచి, ఏదియో తెలియని ఆకర్షణమున మునింగి, అవ్యక్తమగు నానందము ననుభవింపసాగెను. ఒక పర్యాయము శ్రీరామకృష్ణుడు తన జన్మభూమియగు కమార్పుకూరునకు వెడల లాటూ దక్షిణేశ్వరమున కేగి తల్లిని బాసిన శిశువుచందమున విలపించుచు నావేదన మొందెను. శ్రీరామకృష్ణుడు దక్షిణేశ్వరమున కేతెంచుతోడ లాటూకు శ్రీరామకృష్ణ సాంగత్య మధికమై, తత్ప్రభావమున నాతని సన్నిధినుండ నా యమాయక హృదయము గాంక్షించెను. అంత నొకనాడు లాటూ మెల్లన తన యజమాని యగు

రామచంద్రునిజేరి తన గోరికను నివేదించెను. రామచంద్రుడును దక్షిణేశ్వరమున రామకృష్ణుని దర్శింప 'లాటూను ఇక్కడనే ఉండనిమ్ము. నిర్మల హృదయుడు' అని శ్రీరామకృష్ణుడను దనతోడ బలుక నాతడు వల్లెయని యంగీకరించెను.

నాటనుండి మన లాటూ శ్రీరామకృష్ణ పాదసన్నిధిని వసించుచు, గురుబోధల నాలకించుచు, సంశయ రహితుడై శ్రీవసాధనల మునుంగుచు, గురువిశ్వాసముచే విద్యాగంధము లేనివాడయ్యును అనుభవానందమూర్తియైయొప్పె. శ్రీ రామకృష్ణ నిర్యాణానంతరము శ్రీ అద్భుతానంద స్వామియై చెలువారెను. ప్రథమమున నద్భుతరీతి రామచంద్రుని గృహమున సేవకునిగజేరి, అట నద్భుతముగ శ్రీ రామకృష్ణదేవుని సాంగత్యము గలిగి, శ్రీరామకృష్ణుని అనుగ్రహ వీక్షణా ప్రసారములచే నద్భుతముగ నాధ్యాత్మిక పథానువర్తియై పరిఢవిల్లి, పారమార్థికానందమున మునింగి, లోకమున కొక అద్భుతాదర్శమును రూపించిన మన లాటుకు వివేకానందుడొసంగిన యద్భుతానంద నామ మెంతయు నద్భుతమును సార్థకమును అనుట కెట్టి సంశయమునులేదు. యథార్థమున నతని జీవిత మత్యద్భుతమే! అందుచేతనే 'మా గురుదేవుడైన శ్రీ రామకృష్ణుని యద్భుత పారమార్థిక శక్తుల గ్రహింపదలచి వచ్చో మమ్ముగాక అద్భుతానందులను జూడుడు' అని వివేకానందుడు అద్భుతానందునిగూర్చి సగర్వముగ వచించియుండెను. ఇట్టి యద్భుతానందుడు శ్రీ శారదాదేవితో ... యాత్రల సేవించియు, అమాయిక నిర్మల ప్రేమచే సచ్చి... కానదమును జేకూర్చియు, క్రమబద్ధముగ సాధనల సలుపు...

సంగమాయుక్తై, సంఘవిహారుడై, అనికేతనుడై 'సర్వము గురుదేవుడే' యను దృఢ విశ్వాసమున నుండువాడు. సోదర నాయకుడగు వివేకానందుని అధికముగ ప్రేమించు మన స్వామి 'విద్య లేకున్నను శ్రీరామకృష్ణదేవుని స్పర్శమాత్రమున నుత్తమ జ్ఞానము నాస్వాదించెను' అని శ్రీ వివేకానందునిచే గౌరవింపబడెడివాడు. మరియు ప్రాపంచిక ధనమున పేదయయ్యును మన యద్భుతానందుడు ఆధ్యాత్మిక జ్ఞానమున ధనికుడై, తత్ఫలితముగ గొప్ప మేధావంతులు తత్త్వవేత్తలు తన పాదములచెంత నున్నను నిరహంకారియై, పూరీ, కాశీ, అలహాబాద్, బృందావనాది పుణ్యస్థలముల నేకాంతముగ నుండుచు, తపో నిరతుడగుచు, సర్వాఘ నివారణమగు వారణాశీ పవిత్రక్షేత్రమున 1920 ఏప్రిల్‌లో యీ ప్రపంచ రంగమునుండి నిష్క్రమించిన నిర్మల నిర్లిప్త ధ్యానయోగి, శ్రీరామకృష్ణదేవుని అపూర్వ శిష్యరత్నము. 'శాస్త్రతో గురుతశ్చైవ స్వతశ్చైవ త్రిసిద్ధయః' శాస్త్ర, గురు, స్వతస్సిద్ధములుగ సిద్ధి త్రివిధముగ శాస్త్రము బోధించినది. అందు శాస్త్ర స్వతస్సిద్ధముల దీసినచో శేషించునది గురుసిద్ధియే గదా! అట్టి గురు నుగ్రహసిద్ధి బొందినవాడీ యద్భుతానంద యోగివరేణ్యుడు.

శ్రీ తురీయానంద స్వామి

నియమ నిష్ఠాచారపరులగు బ్రాహ్మణ కుటుంబమున 1863 జనవరి మాసమున జనించిన హరినాథ ఛటోపాధ్యాయ చిన్నతనముననే తల్లిదండ్రుల గోల్పోయెను. బాల్యమాదిగ

త్రికాల స్నానము, గీతా పారాయణము, స్వయంపాకము మున్నగు నియమముల సక్రమలీల పాటించుచు, గీత, ఉపనిషత్తులను, శ్రీ శంకరాచార్యుల గ్రంథావళి దీవ్రముగ బఠించువాడై బాలుడు. 13,14 వత్సరప్రాయమున నితడు ఒక బంధుగృహమున కేతెంచిన శ్రీరామకృష్ణ పరమహంస దేవుని వీక్షించి, 'ఏమి! ఈతడు శుకతుల్యుడుగనుండెనే! శాస్త్రముల దా గియగు శుకదేవునిగూర్చి బఠించితిని కాని నేడు గాంచితిని' అని ఆశ్చర్యమును బొందెను. తదుపరి 2, 3 వత్సరము లట్లే దొర్లినవి. అనంతర మాతడు శ్రీరామకృష్ణుని దర్శించి, శలవుదినముల ప్రతేకముగ రామకృష్ణునిజేరి, అనేక అమూల సాధన విషయముల, తత్త్వవిషయముల శ్రవణము జేయుచుండెను. ఆతని తీవ్రవేదాంత శాస్త్ర పఠనమును దిలకించి, సర్వవేదాంతానుభవముల గ్రోలిన శ్రీరామకృష్ణదేవుడొక పరాయము, సాధనల మునిగి అనుభవము గాంచుటకాతని బుద్ధిని బరిణమింపజేయుటకో యనునట్లు 'హరీ! వేదాంత శాస్త్రాధయనము గావించుచుంటివి గదా! ఆనందము. 'బ్రహ్మము సత్యము, జగత్తు మిథ్య' యనియే గదా తత్త శాస్త్రము బోధించును! అట్లయిన నీవు అనిత్యమగు నీ ప్రపంచ త్యాగమొనరించి నిత శుద్ధ బుద్ధముక్త బ్రహ్మము నేల పొంద యత్నింపవు?' అని చిరునగవు మోమున దీపింప నాతని హెచ్చరించెను. నాటనుండి హరిప్రసన్నుడు తీవ్ర ఆ-ధనా సంభరితుడై శ్రీరామకృష్ణ ఉపదేశానుసారము సాధనావిధుల మున్గి, బ్రహ్మానందమును పొంది తరా- శ్రీ తురీయానంద స్వామియై తనరెను.

అంత బ్రహ్మచారియై తీర్థయాత్రలజేయుచు, అందందు దపస్సు గావించుచున్న మన స్వామి దృష్టి మరల సోదర శిష్యులపై బ్రసరింప గలకత్తకు జేరి, మఠమున బ్రసంగముల సలుపుచు, గీతాది గ్రంథముల బోధించుచు, ధ్యానాదుల మునుంగుచుండెను. అట్టి సమయమున వివేకానందుడు పాశ్చాత్య ఖండమున వేదాంత ప్రచారము సాగించుచు, అటకు రా తురీయానందు నాహ్వానించెను కాని భగవద్దర్శనమే తన జీవిత గమ్యమునుగా నిశ్చయించుకొనిన తురీయానందు డందులకు సమ్మతింపక నిరాకరించెను. పిదప వివేకానందుడు గలకత్తకు దిరిగివచ్చెను. ప్రేమపూరిత హృదయుడైన వివేకానందుడు సర్వవిషయముల నాతని కెరుకపరచి, ఆతని గాఢముగ గాగిలించి 'హరిభాయి! మృత్యువాసన్నమగువరకు నా జీవిత సర్వస్వమును గురుదేవుని సందేశవ్యాప్తికై అర్పించుట నీవు గాంచుటలేదా? ఈ భారమున నిసుమంత భాగమునైన నీవు వహింపక సాక్షివలె జూచుచుందువా' యని సాశ్రునయనుడై, హృదయము కరిగి ప్రవహించునట్లు వచింప, నా ప్రేమకు దాసుడైన తురీయానందుడు 1899 ఆగస్టులో నమెరికాకు వెడలి విస్తృతముగా వేదాంత ప్రచారమొనర్చెను. 'నేను బోధించు వాడను మాత్రమే. కాని ఆచరించి చూపగల నా సోదరుని ద్వారలో వారు గాంచగలరు' అని అమెరికా నగరమున వివేకానందునిచే జేర్కొనబడిన సోదరుడే మన తురీయానందుడు. 1902 లో దిరిగి గలకత్తకు జేరియు మన స్వామి ఉత్తరభాగమున దపస్సు జేసికొనుచు, అనవరత జగన్మాతృ స్మరణాను

కర్తుడై, అంతర్ముఖుడై మనుచు, కాశీయందుగల శ్రీ రామకృష్ణ సేవాశ్రమమున గురుధా నపరుడై 1922 జులైలో బరమపదించెను.

౹౨ సుబోధానంద స్వామి

తత్త్వ జ్ఞానాసక్తియు, భక్తి శ్రద్ధలును గల దంపతుల గర వాసమున శంకరఘోష్ వంశోద్ధారకుడుగ సుబోధ్ చంద్రఘోష్ 1867 న గలకత్తయందు ఉదయించెను. బాల్యమునుండి జనని ద్వారా రామాయణ మహాభారత గాథలను, ఇతర శాస్త్ర విషయములను శ్రవణము జేయుటచే గాఢ భగవద్భక్తియు, సత్యా ర్థమగు ప్రేమయు నీ బాలుని చేత హృదయమున నాటుకొనెను. గృహస్థజీవన మభిలషింపక త్యాగజీవితమునే గాంక్షించు నీ బాలకుడు, ఒక దినమున దండ్రి బఠించుచున్న The Teachings of Sri Ramakrishna 'శ్రీ రామకృష్ణ ఉపదేశము'లను బెంగాలీ గ్రంథమును జూచుట దట౦చెను. దాని జదివిన నాటనుండి సుబోధ చంద్రుడు రామకృష్ణ దేవుని జూచు కుతూహలమున దండ్రిని వాడ రమ నిగోరెను. కాని తండ్రి జాగుచేయుట గాంచిన సుబోధు డా యాలస్యమును భరింపజాలక నొక స్నేహితుతో దక్షిణేశ్వరమున కేగెను. శ్రీ రామకృష్ణ పరమ హంసయు నా బాలుని అధిక ప్రేమ వాత్సల ముల వీక్షించి, తన ప్రక్కపై గూర్చుండబెట్టుకొని, కొలది నిమిషములు ధ్యానమున నుండి 'నీవు ఆధ్యాత్మిక గమ్యమును జేరగలవని జగన్మాత నాకు దెలియజేసిన' దని వచించెను. కల్లకపటము

లెఱుగని స్వభావముగల మన సుబోధుడచిరకాలమున శ్రీ రామకృష్ణదేవుని ప్రేమానుగ్రహములకు బాత్రుడై, గురుదేవుడు బోధించు విధమున సాధనల నొనరించుచు, నాధ్యాత్మిక దివ్య తేజోస్వరూపుడును, పారమార్థిక సంప ద్విభూషితుడు నగు శ్రీ రామకృష్ణదేవుని సన్నిధి నను భూతుల నార్జింప 'పురుషకారేణ ప్రయత్నేన' అనురీతి దీక్ష్ణ యత్నమును జేయసాగెను. అట్టి సమయమున శ్రీ రామ కృష్ణు డొక దినమున 'సుబోధ్ ! నీవు మహేంద్రనాథ గుప్తను జూచియుంటివా ? నీ తీరిక సమయముల నాతనివద్దకు వెడలు చుండుము' అని బలుక, వెంటనే నిష్కపటియు, గృహ స్థితము నేవగించువాడును అగు సుబోధుడు గంభీరముగ 'తన సంసార బంధమును ఛేదింపలేని అతనినుండి నే నేమి గ్రహిం తును ?' అని సమాధాన మొసంగెను. గురుదేవుడా సమా ధానమును ఆలకించి ఆ బాలుని త్యాగజీవిత అభిలాషకు నధి కానందమున నుండెను. ఆ బాలుని ఉత్కృష్టాదర్శమును గాంచి ఉప్పొంగెను. యథార్థముగ శిష్యుని శ్రేయమును గోరు గురువున కదియేగదా ఆనందదాయకము !

శ్రీ రామకృష్ణుని మహాసమాధి యనంతరము స న్యసంగ పరిత్యాగియై యతడు శ్రీ సుబోధానంద స్వామి యయ్యెను. అందరిలో బిన్న వయస్కుడగుటచే, వివేకా నందుడు సుబోధానందుని 'ఖోకా' అనగా బాలకా అని పిలిచెడివాడు. సోదర శిష్యులును అతని 'ఖోకా మహరాజ్' అనియే బిలువసాగిరి. సన్న్యసించిన బిమ్మట ఓంకార్, గిరినార్, బొంబాయి, ద్వారక, బృందావనాది బుణ్యక్షే

ములఁ బరటించుచు, అచ్చటచ్చట సాధనల నొనర్చెను. అంతటితో దృప్తి వహింపక కేదార్ బదరీల రెండు పర్యా యముల దర్శించెను. దేశముల దిరిగి దిరిగి గలకత్తకు జేరిన సుబోధానందుఁడు మృదుహృదయుఁడగుట సేవాశ్రమ కార్య ముల నిరహించుచు, ఆర్తుల రక్షించుచు, సర్వవేళల బాల కునివగిది సంతోషాంతరంగుడై, ఎల్లర నానందవార్ధి ముంచుచు నిష్కామ కర్మయోగిగా రాజిల్లెను. కాంక్షా రహితుడై, మానావమానముల సరకుగొనని అనవరత భగవ న్నామానురక్తుడగు మన సుబోధానంద స్వామి 1932 డిశం బరులో నీ యధిత శరీరమును వీడి బ్రహ్మములో నైక్యము నొందెను.

శ్రీ శివానంద స్వామి

దానధర్మ లుఁడును, గౌరవకుటుంబీకుడును, శ్రీరామకృష్ణ పరమహంసదేవునికి బరిచయుడునైన రామకనాయి ఘోషా లునికి కుమారునిగా 1850-60 మధ్యలో గలకత్తాయందు తారకనాథ్ ఘోషాల్ జననమొందెను. పసితనమాదిగ విద్యాసక్తియు, ధ్యానాభిలాషయు గల యాతడు కాలాంతర మున బ్రహ్మసమాజమున బ్రవేశించెను. తాను వాంఛించిన సమాధి నెంత కాలమునకు బొందకపోవుటచే మిగుల జింతిం చెను. విద్యాభ్యాసము ముగించి ఉద్యోగార్థ మతడు ఢిల్లీకి వెడలెను. అచ్చట నొక మిత్రునివలన నిత్యసమాధి సంయుత యోగిపుంగవుడగు శ్రీరామకృష్ణదేవునిగూర్చి విని, ఆనం

దించి గలకత్తకు దిరిగివచ్చెను. అంత రామచంద్రదత్త గృహమున ప్రథమమున రామకృష్ణుని గాంచి తారకనాథుడు సంతసించెను. మరియు దాను గోరు సమాధి గూర్చియే నాటి శ్రీ రామకృష్ణ ప్రసంగమగుట నిక నాతడ యానందమున కంతులేదు. తదుపరి దక్షిణేశ్వరమేగిన మన తారకనాథుడు రామకృష్ణుని తన స్వంత జననిగ గాంచి, సన్నిహిత సంబంధము నేర్పరచుకొనెను. 'సాకార నిరాకారములలో దేని నభిలషింతు?' వని రామకృష్ణునిచే ప్రశ్నింపబడిన తారకుడు 'నిరాకారమునే' యని తన శుద్ధ అద్వైత జ్ఞానాకాంక్షను వెల్లడించెను. వివాహమైనను విషయదూరుడై, జ్ఞానాన్వేషియై, రామకృష్ణుని ఆదేశానుసారముగ సాధనల జేయుచుండెను తారకనాథుడు.

అట్టి సమయమున శ్రీరామకృష్ణుడు వ్యాధి గ్రస్తుడయ్యెను. తారకుడును అహర్నిశముల శ్రీరామకృష్ణుని సేవల మున్గుచుండ నాతని భార్య యు మృత్యువాతబడెను. బంధము తీరినదని దలంచుచు దారకుడు గృహమునకేగి సన్న్యాసమును గొనుటకు దండ్రి నర్థించెను. ఆ తండ్రియు మిగుల నానందించి, పూజాగృహమున గల భగవానునికి వందనము జేయు నాజ్ఞ నిడి, గన్నుల నీరు నించుచు, గద్గద కంఠముతో బుత్రు శిరమున హస్తమునునిచి 'నాయనా! నేను ప్రపంచత్యాగమును జేయ ప్రయత్నించితినిగాని అది నెరవేరలేదు. నీవైనను త్యాగివగుచున్నందుల కెంతయు నాకు ఆనందము కలుగుచున్నది. నీవు తప్పక భగవదనుగ్రహమును పొందెదవుగాక!'

యని ప్రేమ వాత్సల ములతో, నిండు హృదయముతో
తనయు నాశీర దించి శ్రీరామకృష్ణు సన్నిధికి పంపెను.
'తండ్రి హరిజేరుమనియెడితండ్రి తండ్రి' అను భాగవతవాక్య
ప్రాతినియందు మూర్తీభవించి ధన్యుడయ్యెను. అట్లు దండ్రి
మనస్సు నొందిన తారకుడు గురుదేవుని కీ విషయమును
తెలియజేయ రామకృష్ణదేవుడును ఆనందించి తన శిష్యరత్న
మును ఆధ్యాత్మికానుభూతుల నొందమని మనసార ఆశీర్వ
దించెను. రామకృష్ణ పరమహంసదేవుడు దేహమును వీడిన
పిమ్మట నీ తారకనాథ ఘోషాల్ యతియై శ్రీ శివానంద
స్వామియై చెలువొందెను. ఈ మన శివానందుడు 'ఇట్టి
ప్రకార వ్యక్తి నెచ్చటను గానము' అని శ్రీ వివేకానందునిచే
అభినందింపబడి 'మహాపురుష' నామమున దనరొందెను.
ఈ స్వామి బరివ్రాజకుడై అనేక దేశముల బర్యటించి
బొంబాయి, నాగపూర్ మున్నగు స్థలముల నాశ్రమముల
స్థాపించియు, శ్రీ రామకృష్ణ మఠమునకు శ్రీ బ్రహ్మానంద
స్వామి యనంతరము అధ్యక్షపదవి నలంకరించియు మఠ కార్య
క్రమముల సక్రమరీతి నిరహించెను. ప్రేమ తొణికిసలాడ
దయ హృదయమునుండి పొంగిపొరల, శిష్యులకు శిక్షణము
నొసంగుచు 'కరకు పునాదిగ ధా నాదులు గావలయును'
అని నిష్కామ కర్మమార్గ ప్రబోధమును గావించుచు, సర్వుల
ప్రేమతో దిలకించుచు, సర్వుల ప్రేమాదరముల జూరగొని
యా మహనీయుడు 1934 ఫిబ్రవరి మాసమున రామకృష్ణ
ని సాన్నిధ్యమును జేరుకొనెను.

శ్రీ అఖండానంద స్వామి

పూర్వాచారముల బాటించు బ్రాహ్మణ వంశము గంగాధర ఘటక్ జనించెను. బాలమునుండియు గంగాధరుడు స్నాన, అధ్యయనాదికముల నియమముతోడ జేయు నాధ్యాత్మిక జిజ్ఞాసాపరుడై యుండెను. ఆ జ్ఞానాసక్తి 1884 లో హరినాథునితోగూడ దక్షిణేశ్వర మరుదెంచె తరచు శ్రీ రామకృష్ణునితో సంబంధము గలుగుటచే బాల క్రమముగా బాహ్యాచార నియమముల బాటించు ధోరణి త అంతర్దృష్టి యభివృద్ధి నొందసాగెను. మరియు రామకృష్ణ దేవుడు నరేంద్రనాథుని గుణగణముల వివరించి గంగాధరు నరేంద్రుని జూచిరమ్మని పంపెను. నరేంద్రుని గలిసిన గంగాధరుడు. నరేంద్రుని ధీకుశలతకు, ధైర్యాది గుణము ప్రేమ హృదయమునకు మిక్కిలి ఆనందించి, అనేక విషయముల నాతనినుండి గ్రహించెడివాడు. శ్రీ రామకృష్ణ వా ముల సారమును గ్రహించి, సాధనాపాటవము నార్జించి, గు నిర్యాణానంతరము తన జీవితమును త్యాగమయము గావించి గంగాధరుడు శ్రీ అఖండానంద స్వామియై యొప్పెను.

అఖండానందుడు యాత్రలు సల్పుచు, తీవ్ర తా నియతి నుండుచు, కేదార్ బదరీనాథ్‌లగూడ దర్శించె ఇతనికి ఆంగ్ల పరిజ్ఞానముకంటె సంస్కృత జ్ఞానము అధిక మొప్పుటచే ఖేత్రీ నగరమునగల సంస్కృత కళాశాలను వే పాఠశాలగ మార్పుజేయించెను. అవును, మన ప్రాచీన భా తీయాధ్యాత్మిక ఔన్నత్యమును బహువిధముల వక్కా

జేయునవి మన వేద చతుష్టయమే గదా! ఆ వేదములే గదా మన సంస్కృతికి ప్రాతిపదిక! అవియే గదా జీవగర్ర. వాని రక్షించియే మన అఖండానంద స్వామి వేద పఠనమునకు ప్రాశస్త్యత నొసంగి యుండనోపు! ఇతడు వంగభాషలో మంచి రచయితగను, వక్తగను పేరుప్రఖ్యాతుల గడించెను. 1925 వ సంవత్సరమున మఠమున కుపాధ్యక్షుడై, అంత 1934 వ అధ్యక్షుడైయుండెను. పోస ప్రియుడును, సందరి వంటి చిన్నయగు అఖండానందుడు వివేకానందునికి ప్రేమ పాత్రుడు. ఎల్లర కానందము నిడుచు నిర్మలహృదయుడైన మన అఖండానందుడు 1937 ఫిబ్రవరి నెలలో నఖండ పర బ్రహ్మైక్యము నొందెను.

శ్రీ నిర్మలానంద స్వామి

బలరామబోసు గృహమున కొక పరమహంస ఏతెంచె నను విషయము, కలకత్తాలోని బోస్పారాలో నివసించుచు స్నేహిత బృందముతో ప్రసంగించుచుండిన తులసీ చరణ దత్తునకు దెలిసెను. నాటికి యీతని వయస్సు పదునెన్మిది సంవత్సరములు. ఈ పరమహంస ఎట్లుండునో యను భావ మాతనికి దోచుటతోడనే బలరామబోసు యింటికి జని రామ కృష్ణ పరమహంసను దర్శించెను. అదియే సద్గురుని ప్రథమ దర్శనము. మరల రెండవ పర్యాయము హరినాథ, గంగా ధరులతో గలిసి దక్షిణేశ్వరమునకేగెను. కాని నాడు గురు దేవుడు కలకత్తకు వెడలియుండెను. అంత మూడవ పర్యా యము ఆ సాధుసత్తముని జూడనేగెను. ఆ గురువరేణ్యుడును

ప్రేమతో నా బాలుని జేరదీసి 'సాధకునకును భగవంతు
కును సమావేశమును సమకూర్చు వ్యక్తియే మధ్యవ
ఆతడే గురువు' అని వచింప, ఇంతలో యంతరా ముక్తి
గ్రహించిన తులసియు శ్రీ రామకృష్ణునే గురువుగ దీక్షను
శ్రద్ధగా విశ్వసించెను. మరియు నా యతివరేణ్యుడు సాక్షా
గావించిన ప్రదేశముల నధిక 'శ్రద్ధాసక్తులతో గాంచె
తర్వాత తులసీ చరణుడు మహాపురుష సన్నిధిని
గాడుచు, సాధనలజేయుచు, నాత్మానందమునకై శాస్త్రా
సలుపుచుండెను. రామకృష్ణ మహాసమాధి యనంతరము
శ్రీ నిర్మలానంద స్వామి నామధారియై తులసీ చరణు
డెలువొందెను. బెంగుళూరు, మైసూరు, కొచ్చిన్, తిరు-
వన్కూరు రాష్ట్రముల నిర్మలానందస్వామి బహువిధము
ప్రచారమొనర్చి అనేక మఠముల స్థాపించెను.

అభేదానంద స్వామి

సంస్కృతీపరులును, భక్తశిఖామణులు నగు రసికలా
చంద్ర, నయంతరాదేవి దంపతులకు 1866 న గలకత్తా పట్ట
ణమున, కాళీవరప్రసాద సంజనితుడై కాళీప్రసాద చం-
నామధేయమును వహించెను. జననీజనకు లా బాలునకు
మహాపురుష జీవితముల ప్రాశస్త్యమును వివరముగ దె
ల్పుచు, దమ పుత్రుడు డట్టి పుణ్య పురుషుడుగ రూపొందవలయు
నని గాఢముగ దలంచుచుండిరి. ఆ బాలుడును దానుగూ
ఆ మహాపురుషుల చందము ఉత్కృష్టాదర్శముల గ్రహించి
వారి దివ్యానుభూతుల గడింపవలెనని యారాటమొందుచు

దర్శన సంబంధ గ్రంథముల బఠించుచు, శంకరాచార్యుని త్యాగము, విద్య, మేధాసంపత్తు లాతని హృదయమును గదిలింప దానుగూడ నట్టి తత్త్వవేత్త కావలయునని భావించువాడు. శంకరుని పగిది ధీకుశలత గావలయునని దేవభాషయగు సంస్కృతమును బాల మునుండియే కా ప్రసాదుడభ్యసించుచుండెను. జీవిత సమస్యల దీవ్రముగ యోచించు నా యువకుడు నాడే ప్రాక్పశ్చిమ మేధావంతుల గ్రంథముల బరిశీలించి భావిజీవితమునకు బునాదిని నిర్మించుకొనసాగెను. ఒక పర్యాయము పండిత శశిధర తర్కచూడామణియొక్క 'భారతీయ షడ్దర్శనములు' అను ఉపన్యాసము నాలకించిన కాళీప్రసాద చంద్రుడు పతంజలి యోగిపుంగవుని యోగసూత్రముల నభినందించి, వాని బఠించి, అందలి సమాధ్యనుభూతులచే నాకర్షింపబడి, వానికై యావేదన మొందుచు, ఆ యనుభవముల బ్రసాదించు వ్యక్తికై యన్వేషణ మొనర్చుచుండెను. అట్టి దివ్యానుభూతుల సముపార్జనము గావించిన వ్యక్తి ఒక్క రామకృష్ణదేవుడే యనికాళీప్రసాదుడు తన స్నేహితుల మూలమున దెలిసికొని, దక్షిణేశ్వరమున కేగి ఆ విషయముల నా యోగిసత్తమునిచే గ్రహించుటకు స్థిరసంకల్పుడయెను.

ఆ యాతురతచే నొకనాటి మధ్యాహ్నమున మండుటెండలో బయనమై, భోజనముగూడ మరచి కాళీప్రసాదుడు దక్షిణేశ్వరమునకు వెడలెను. తీవ్ర ఆధ్యాత్మిక జిజ్ఞాస యతని హృదయమును బాధించుచుండ నీ బాహ్య క్షుత్పిపాస లతని జలింపజేయవయ్యెను. కాని యీతని బరీక్షా సమా

యనునట్లు నాడు గురుదేవుడు కలకత్తకు వెడలియుండెను. ఇక ఆతని హృదయబాధను వర్ణింప నేరితరము? రాత్రి 10 గంటలకు రామకృష్ణదేవుడు దక్షిణేశ్వరమును జేరి యీ యువకుని పిలిచి వివరముల గ్రహించెను. కాళియు దన ఆవేదనమును లో నిముడ్చుకొనలేక వెంటనే సమాధివిషయ ప్రస్తావనము జేసి, దానిబొందుటయే తన యాశయమని దృఢముగా బలికెను. అంత గురుదేవుడును ఆతని యాధ్యాత్మిక శుభలక్షణముల గాంచి, ఆనంద కంపళిత హృదయుడై, ఆతని పూర్వ జన్మమున గొప్ప యోగిగా గుర్తించి, ఆతని దరిజేర్చి, ఆతని వక్షమున తన దివ హస్తము నిడి, ఆతని నాలుకపై నేవియో యక్షరముల లిఖించి, ఆధ్యాత్మిక జీవిత సాధనమునకు నాడే శంకుస్థాపనము గావించెను. కాళియు నేదియో అపూర్వ అనుభూతిని బొంది మరుదినము గృహోన్ముఖుడయెను.

కిమట నా సిద్ధపురుషుని సాంగత మహిమచేగాని ప్రసాదుని కోరికలు ఫలింపసాగెను. సర్వమత ప్రాశస్త్యము నాతడు చదివియున్నను సమన్వయ విధానమును గురుదేవుని ముఖతః గ్రహించి ఆశ్చర్యమగ్నుడయెను. ఆ విధానమును ఆచరణమున నుంచ గృషి సల్పుచు నతడు పరమపూజ్యుని సేవించుచుండెను. శ్రీరామకృష్ణదేవుని యనంతరము బారానగర్ మఠమున నహర్నిశములు విద్యాసాధనల బ్రొద్దుపుచ్చుచు, శ్రీశారదా రామకృష్ణులపై నత్యద్భుతముగ శ్లోకముల లిఖించియుండెను. పిదప శ్రీ అభేదానందస్వామియై రాజిల్లి, పరివ్రాజ కేచ్ఛ జనింప పాదచారియై దేశదేశముల

త్రిరి, గంగో_త్రి, యమునో_త్తరి, కేదార్, బదరీనాథ్ ల దర్శించి కలక_త్తకు ఏతెంచెను. అభేదానందుని కలక_త్తా ఆగమనమును దెలిసికొనిన వివేకానందుడు, లండన్ నగరము నుండియే ఆతని నటకు ఆహ్వానించెను. ఆ యాహ్వానము నంగీకరించిన అభేదానందుడు 1896లో లండన్ పట్టణమును జేరుకొనెను. అభేదానందుని వ_క్తిత్వము, విద్యా వైదుష్యము, ప్రాచ్య పాశ్చాత్య విషయ సమన్వయముల గ్రహించిన వివేకానందుడు వేదాంత ప్రచారమున అతడు నిర్వహింపవలసిన విధుల నెరుకపరచి, అచట నాతని ఉపన్యాసము నేర్పాటు గావించెను. ప్రథమమున అలవాటులేమిచే గొలదిగ జంకిన మన అభేదానందుడు వివేకానందుని ప్రోత్సాహమున ధైర్యముగ సత్యాదు తవిధాన ప్రసంగించి, తన అపార వాంఛిత ప్రకర్షచే వేలమంది శ్రోతల ముగ్ధుల గావించెను. నాటి యా సోదరుని ఉపన్యాస మాధుర మును గ్రోలిన మన వివేకానందుని ఆనందమునకు మేరలేదు. ఏమి యా భ్రాతృ ప్రేమ! మరియు నీ సోదరుని ద్వారమున వేదాంత ప్రచారము విరివిగ సాగుననియు నా నాయకో_త్తముడగు వివేకానందుడు నాడు భావించి యుండనోపు!

పై విధమున మన అభేదానందు డట్లు ప్రచార మొనరించుచు 1897న నూ యార్కు-నగరమున ప్రవేశించెను. అట నాతడు వరుసగా మోట్ మెమోరియల్ హాలునందు తొంబది యుపన్యాసముల నొసంగెను. ఆయనయొక్క ఆకర్షణీయ వ_క్తిత ము, ప్రవాహమునుబోలు ఆ వ_క్తృత్వము ఆ సకలమత సమన యము నాటి యాదేశమును ప్రభావి

మున ముంచినవి. అట్లు సర్వవిధముల సంఘమున శ్రేష్ఠ ప్రతిష్ఠలబొందిన మన స్వామినిగాంచి కైస్తవులు కొందఱు యీర్ష్య చే నాయనపై నెన్నియో దుష్ప్రచారముల సాగించుట ప్రారంభించిరి. 'క్షమా శస్త్రం కరే యస్య దుర్జనః కిం కరిష్యతి! అతృణే పతితో వహ్నిః స్వయమే వోపశామ్యతి॥' క్షమ యను శస్త్రమును కల్గినవానిని దుర్జను డేమి చేయును? తృణములేని స్థలమున బడిన యగ్ని స్వయముగా వదియే ఉపశమించును గదా యనుచందమున మన స్వామి యట్టివారి వచనముల సరకుగొనక నిలిచిన ధైర్య సాహసోపేతుడు. 1921వ సంవత్సరమున జపాన్, చైనా, ఫిలిప్పైన్స్, సింగపూర్ లలో నుపన్యాసముల నొసంగుచు భారతదేశమునకు అరుదెంచెను. 1923లో మరల పెషావర్, కాబూల్, పంజాబ్ మున్నగు పట్నముల నుపన్యాసములచే విరివిగా ప్రచార మొనర్చిన స్వామి కలకత్తకుజేరి, అట 'రామకృష్ణ వేదాంత సంఘము'ను స్థాపించి, 'విశ్వవాణి' పత్రికచే నెల్లరికి వేదాంత విషయముల నభిరుచిని గలిగించుచు, సర్వుల యెడ ప్రేమచే నభేదదృష్టిజూచి, 1937 రామకృష్ణ శతవార్షిక జయంతుత్సవముల బాల్గొని, 1939 సెప్టెంబరున నీ మహానుభావుడు మహాసమాధినొందెను.

శ్రీ అద్వైతానంద స్వామి

గృహస్థుడును, ఉద్యోగియు, ప్రాయమున శ్రీరామకృష్ణునికంటె పెద్దయువగు గోపాల్‌సుర్‌కు అకస్మాత్తుగ భార్య మరణము అధికమైన బాధను కలిగించెను. అట్టి సమ

యమున నాతని హృదయమునకు గలిగిన గాయమును మాన్ప నుద్దేశమున నాతని స్నేహితు డొకడు దక్షిణేశ్వర యోగికులావతంసుడగు రామకృష్ణదేవుని సన్నిధి కేగుమని ఆతనికి సలహా నొసంగెను. ప్రథమమున పరమహంసను దర్శించెనుగాని ఆతనికి శాంతి లభ్యము గాదయ్యెను. మరల ద్వితీయ పర్యాయము గురుదేవుని సందర్శించి, ఆయన త్యాగ వచనములచే ప్రబోధితుడై, ఉత్తేజమునొంది తన బుద్ధిని భగవదన్వేషణ దెసకు ద్రిప్పి, ఆ మహాపురుషుని యుపదేశముల నక్షరశః పాటించుచుండెను. రామకృష్ణుని వ్యాధి సమయమున నధికతర సేవల గావించి ధన్యుడయె మన గోపాల్ సుర్. అందరికంటె బెద్దయగుటచే నతనిని అందరును పెద్ద గోపాల్ అని పిలిచెడివారు.

అనంతరము బారానగర్ మఠమున ప్రథమమున నతడే ఆశ్రమవాసి యయెను. యత్యాశ్రమము స్వీకరించి, శ్రీ అద్వైతానంద స్వామి నామధారియై, దేశముల బర్యటింప సాగెను. క్షేత్రరాజమగు కాశీక్షేత్రమున మన స్వామి అయిదు వత్సరములు వసించి, మధూకరిచే జీవించుచు, తీవ్ర సాధనల సాగించుచు నిశ్చలత్వమును సాధించెను. అవును, 'నిశ్చలం మోక్ష ఉచ్యతే' నిశ్చలత్వమే మోక్షమని గదా శాస్త్ర తాత్పర్యము! పిమ్మట గలకత్తకు చేరి, పరమహంస దేవుని శిష్యులలో నందరికంటె ప్రాయమున నధికుడై యుండిన అద్వైతానందుడు మఠమున నితర యువక సన్యాస సోదరులచే క్రమబద్ధముగ సన్నియు జేయించుచు, బ... తకు ప్రాధాన మొసంగుచు, మరణ పర్యంతము ప్ర...

బద్ధముగ సాధనాదుల జేయుచుండెను. గురువాక్యముల నాచరించుటయం దాతని కాతడే సాటియై, గుర్వనుగ్రహముచే సర్వమును భగవన్మయముగా దర్శించిన నీ పుణ్యాత్ముడు 81 వత్సరములు జీవించి, 1904 డిశంబరు మాసమున సాక్షాత్పరబ్రహ్మస్వరూపుడగు శ్రీ రామకృష్ణ సాన్నిధ్యమును బొందెను.

శ్రీ విజ్ఞానానంద స్వామి

బల్ఘూరియాలో గౌరవనీయ కుటుంబమున 1868వ సంవత్సరమున హరిప్రసన్న చటోపాధ్యాయ జనన మొందెను. 1883లో హరిప్రసన్నుడు తన సహాధ్యాయుడగు శరచ్చంద్ర చక్రవర్తితో గలిసి శ్రీ రామకృష్ణ దేవుని సందర్శన భాగ్యమును బొంది, ఆ యోగిపుంగవునికి నాడే తన హృదయము నర్పించి, తన హృదయ పీఠమున రామకృష్ణ ఋషితిలకుని ఆరాధ్య దైవముగ నధిష్ఠింపజేసెను. తరచు దక్షిణేశ్వర మరుదెంచుచు, గురుసాన్నిధ్యమున నానందించుచు, నా వాక్యసుధ నాప్యాయమున గ్రోలుచుండెడివాడు. హరిప్రసన్నుడీ విధముగనున్నను యీతని కుటుంబమంతయు నా గురుదేవుని ఉన్మత్తునిగ భావించుచుండెడివారు. నిజమే, ప్రాపంచిక విషయాసక్తుల మనములు జంచలములగుట భగవదనుభవప్రపూర్ణులును, అజ్ఞానమానవోద్ధరణ కార్య నిర్వాహకులును, శాంతి ప్రదాతలునగు మహాత్ములు వారికి బిచ్చివారివలె గోచరింతురు. మరియు వీరు ఆ సాధుపురుషుల పరిహసించుటయు సహజమే! దానిచే నా మహాపురుషుల

యానందానుభూతికి నెట్టి బాధయు గలుగదుగదా! కుటుంబ మంతయు నాతీరుననున్నను హరిప్రసన్నుడు మాత్రము రామ కృష్ణుని విడువనేరక, గురుదేవుని స్పర్శచే దివ్యా నుభూతుల నున్దుచు 'నీవు నావాడివిగా మా జగన్మాత వచించినది. కావనే నిన్ను ప్రేమించుచుంటి'నని గురుదేవుని ముఖతః అభయ త్వము నొంది ఆ నిర్మల ప్రేమకు వశ్యుడై యుండెను.

అంత నతడు గలకత్తాలో చదువు ముగించి, పాట్నా జేరి అట పట్టభద్రుడయె ను. పిదప పూనాలో సివిల్ ఇంజ నీయరింగ్ చదువుచున్న సమయమున రామకృష్ణదేవునకు వ్యాధి యంకురించుటయు, నీ శరీరమును బాయుటయు జరి గెను. కాని యీ విషయ మాతనికి దెలియలేదు. అలహాబా దున జిల్లా ఇంజనీయరుగా ఉద్యోగముననున్న హరిప్రసన్ను నకు గురునిర్యాణవార్త గొంతకాలమునకు జేరెను. ఆ వార్త హృదయమునకు బాధను గలిగింప నెంతయు జింతించిన హరిప్రసన్నుని మరల రామకృష్ణదేవుని త్యాగ వాక్యములు గదలింప, వ్యాకుల చిత్తుడై, ఉన్నతోద్యోగమును త్యజించి కలకత్తాకు ఏతెంచెను. గృహమున కేగిన హరిప్రసన్నుడు తన యావేదనమును దల్లి కెరింగించి, ఆమె యనుజ్ఞబడసి మఠప్రవేశమొనర్చి శ్రీ విజ్ఞానానందస్వామియై యొప్పెను. పరివ్రాజకుడై జరించుచు, ఉద్గ్రంథముల రచించుచు, మఠ మున కుపాధ్యక్షుడై, యంత అధ్యక్ష స్థానమును గూడ అలం కరించి, అన్ని మతముల బర వేక్షించుచు, ఉపన్యాస ప్రసంగ ములుచేయక 'మానవ జీవితగమ్యము దైవానుభూతి. అది ఒక్కటిమాత్రమే యథార్థమగు దృప్తినొసంగు'నని గా,

ముగ విశ్వసించువాడు మన విజ్ఞానానందస్వామి. ఆ జీవితము నకు దన సర్వస్వమును ధారవోసి, 1938 జనవరిలో బేలూరు శ్రీరామకృష్ణ దేవాలయమును సుందరముగ నిర్మించి, నవ విధముల సంఘ శ్రేయస్వామియైన మన స్వామి 193. ఏప్రిలు మాసమున భగవత్సాయుజ్యము నొందెను.

పైవిధమున శ్రీరామకృష్ణ దేవుని సన్నిధిని, ప్రాపంచిక విషయములు దరిజేరని నిర్మల నిష్కల్మష తాంగ హృదయులగు యువకబృందము జేరి, ఆ జగద్గురు అనుగ్రహ వీక్షణా ప్రసారములచే దమ తమ నిజస్థితిని గ్రహించి, విషయముల సమూలముగ ద్రుంచి, యతి సార్వభౌములై త్యాగధనులై వెలుగొందిరి. వారి వారి గుణ గణముల నాకళించిన మన రామకృష్ణ పరమహంస దేవుడును వారి సంస్కారానుగుణముగ నుపదేశించుచు, సాధనల జేయించుచు, వారి యఘపుంజముల నశింపజేసి, సంకల్పమాత్రమునను, దృష్టి ప్రసారము చేతను, వాక్ప్రభావముచేతను, స్పర్శామాహాత్మ్యమువలనను వారి మన శ్శరీరముల బ్రపూత మొనరించి, బ్రహ్మానంద సుధాస్వాదనము జేయు శక్తినొసంగి, వారిని దన యపూర్వ అగాధ అధ్యాత్మిక ప్రేమపాశముచే బంధించి, ఆ ప్రేమను వారి హృదయముల జొప్పించి, ఆ ప్రేమచేత వారు భావికాలమున సకల ముముక్షుకోటి నుద్ధరించు అవకాశమును గల్పించి, ఆ ప్రేమ వారి మరణ పరంతము వీడకుండునట్లు దృఢసంకల్ప మొనర్చెను. ప్రజానీకము పాశ్చాత్య వ్యామోహాఘాతములచే స్వీయ సంస్కృతిని గోల్పోవనున్న తరుణమున బ్రస్తుత భౌతిక విజ్ఞాన మేఘ

సముదాయమును బార్రదోలు శీతల అభౌతిక పారమార్థిక ప్రాచీన సంప్రదాయ మారుతములబోలు వారును నా సంకు చిత భయంకర అజ్ఞానాంధమును నశింపజేయ చండప్రచండ కిరణముల దనరు భాస్కరుని రీతి విశాల విజ్ఞాన తేజోపుంజ ముల బ్రసరింపజేయువారు నగు బదునార్గురు వజ్రతుల్యా శిష్యుల మన ప్రాచీన భారతీయ విజ్ఞానవైభవమును సమస్త ప్రపంచమునకు ఎలుగెత్తి చాట దయాదర్శనము. కాన 'యః వైరస్యామాస విధూత పాపాన్ సింహోపమేయాన్ దశ దిక్షు శిషాన్' పాపదూరులు, సింహసమానులగు శిష్యుల నెవడు దశదిక్కులకు బ్రేరేపించెనోయని శరచ్చంద్ర దేవ శర్మన్ శ్రీరామకృష్ణ దేవుని గీర్తించి యున్నాడు. సకల మతముల గ్రహించి, యంగీకరించి, వాని ననుష్ఠించి సర్వానుభవసంపదల మునింగిన శ్రీ రామకృష్ణ గురువరే ణ్యుని శిష్యు లగు వీరును ఒక్కొక్కరు ఒక్కొక్కమార్గము ననుసరించినవారై, సర్వానుభవమూర్తియొక్క సమన్వా యతను హృదయమున బదిలపరచి సర్వసమైక్యతను సాధించి ధను లై చెలువొందిరి.

శ్రీ శారద - శ్రీ వివేకానందుడు

వీరందరికి మిన్నగా శ్రీ రామకృష్ణ సాంగత్యమహిమచే ఆ యనుభవజాలముల గ్రహించి, సాధించి, ఆనందించి, ఆచరణ రూపమున బ్రపంచమునకు జూపిన సాధ్వీమతల్లి, ప్రముఖ శిష్యురాలు శ్రీ శారదామణిదేవి. ఆమెవలెనే శ్రీ రామకృష్ణ సన్నిధి వసించి, సాధనల గావించి, సర్వ సా

గ్రహ పాత్రుడై, శ్రీ పరమహంస ఉపదేశ సారము
గ్రోలి, దాని ప్రపంచమునకు బోధరూపమున నందించిన
పురుషపుంగవుడు, ప్రథమ శిష్యుడు శ్రీ వివేకానంద
స్వామి. ఒక గురువునే యాశ్రయించి, ఒకరి శిక్షణముననే
మెలంగినను వీరిరువురిలో, నపూర్వ సుసూక్ష్మ వ్యత్యాసము
పొడగట్టును. అనుభవ మంతయు హృదయాశ్రితము. ఆ
హృదయ ప్రాధాన్య తగల వ్యక్తి స్త్రీ. కాన అట్టి విశాల
హృదయ సంపన్నతచే సద్గురువరేణుని హృదయగత
సర్వాధ్యాత్మికానుభూతుల నాస్వాదించిన ఉత్తమ స్త్రీ
మూర్తి మన శారదామాయి. మరియు శారమా క విజ్ఞ
బుద్ధి నాశ్రయించి యుండును. ఆ బుద్ధి పురుషాశ్రితము. కాన
అట్టి ధీకుశలతచే నవతారమూర్తియొక్క మనోగత సర్వా
ధ్యాత్మిక విజ్ఞానమును గ్రహించిన ఉత్తమ పురుషుడు మన
వివేకానందుడు. గృహస్థ జీవితమున నున్నటుల దోచుచు
గృహస్థులకు సన్న్యాసులకు నాదర్శమై యలరారునది తపస్వి
మణియైన శారదాదేవి. బ్రహ్మచారియై తురీయాశ్రమము
గొని, సన్న్యాసాదర్శముల జూపిన యోగిపుంగవుడు వివేకా
నందుడు. వాసస్థానమును వీడక ఎల్లర దన ఆత్మశక్తిచే స్వ
సన్నిధానమునకే రప్పించిన ఆత్మశక్తి సంపన్న శారదామణి.
పరివ్రాజకుడై, ఆత్మశక్తిచే సన్ని యాటంకముల నెదుర్కొని
వాని నతిక్రమించిన అద్భుతశక్తి సంపన్నమూర్తి వివేకాన
దుడు. ఆచరణముననే సర్వాదర్శముల బ్రదర్శించి ప్రాణి
యుల బ్రణతుల గొనిన జగద్వంద్య పుణ్యచరిత మనజగన్మాత
శారదామాయి. సర్వుల హృదయముల జొచ్చి, వారి హృదయ

గత దుర్గుణముల నెరుకపరచి, సనాతనోపదేశముల గావించు చున్నవో యనునట్లుండు వేదాంతోపన్యాస పరంపరచే బశ్చిమదేశవాసుల దలలూంచి, వందనముల గైకొని నీరాజన ముల నొందిన జగద్విఖ్యాతుడు, సుశ్లోకుడు మన జగద్విఖ్యాత వివేకానందస్వామి. వేయేల ఒక్కమాటలో రామకృష్ణ దేవుని హృదయభాగము శారదగను, మనోభాగము వివేకా నందునిగను నిర్వచించిన చాలును. కాన శారదాదేవి జీవిత విధానమును గ్రహించి, ఆమె యుత్కృష్టత దెలిసికొని, ఆమె హృదయగత యనుభూతుల అగాధత్వమును విచారించి, అంత వాని నాచరించి ఆనందించుటయును, అట్లే వివేకానంద జీవిత విశేషముల బరిలన మొనర్చి, ఆతని యావేదనము బొంది, ఆతని విశాలత నర్థము జేసికొని, సమస్త విషయముల వాతని సునిశిత జ్ఞానము నవగాహనము జేసికొని, పిమ్మట వాని మన జీవిత శకటమునకు జోడించి యానందించుట యని హృదయపూర్వకముగ గ్రహించిననాడుమాత్రమే రామ కృష్ణ దేవునియొక్క సంపూర్ణ సమగ్ర స్వరూపమును యథాముగ గ్రహించినట్లగును. ఈ తత్త్వ ద్వయమును దెలియుటయే పరవసానము. ఈ రెంటి సమేళన స్వరూ పమే రామకృష్ణ పరమహంస భగవానుడు.

ఇతర శిష్యులు

కేవలము సన్న్యాసులే శ్రీరామకృష్ణుని ఆశ్రయించి, తరించుటగాక, పనేక గృహస్థులుగూడ నా భాగ్యమును బొందిరి. మన రామకృష్ణ దేవుడు సన్న్యాసుల కెంత యాద

ర్శమో అట్లే గృహస్థులకుగూడ నాదర్శముగనే నుండెను.
సరా ధ్యాత్మిక కానుభవకోటి అతనిలో నంతర్గత మగుటచే నతని
నాశ్రయించినవారికి వారి వారి గుణ సంస్కారముల ననుస
రించి బోధించుచు, ఉపదేశించుచు, వారివారి యిష్టదైవో
పాసనమునే బోధించుచుండుటచేత నతని సర్వతోముఖ వ్యక్తి
త్వము సర్వ మతస్థులకు ఆదర్శమై తనరారెను. ప్రపంచమున
గృహస్థుగనున్నను భగవద్దర్శనావేదనాపరు లందరికి నతఁడు
గురువరేణ్యుఁడు ఆదర్శమే. ప్రపంచాతీత స్థితులగోరు శ్రీ
ముముక్షువులకుగూడ నతఁడు పరమాదర్శమే. కాన రామ
కృష్ణుఁ డెట్లు గృహస్థుల కుపయుక్తుఁడయ్యెనో, ఎవరు అతని
ననుసరించి తరించిరో మొదలగు ముఖ్యాంశముల జూచెదము
గాక!

ప్రేమ నిలయమగు హృదయముగలిగి, గృహస్థాశ్రమ
మును గ్రహించియు నిస్సంగుఁడై, మన రామకృష్ణుని దర్శించి
అతని యాజ్ఞానుసారము ప్రవర్తించుచు, తీవ్రసాధనల మునిఁగి
'భగవంతుని దర్శనభాగ్యము నొందని యీ శరీరమున
కాహార మెందులకు?' అని శరీరమును కృశింపజేసి, సర్వ
సర్వావస్థల గురుదేవుఁడగు సాధుసత్తముని భక్తిమై భజించు
చుచు, 'పద్మపత్రమివాంభసా' తామరపత్రమున గల జల
కణమువలె అంటియంటక గృహమున వర్తించుచు, ప్రపం
విషయముల నిరతముఁడై, తన జీవితమును బరిశుద్ధ మొనర్చు
కొని, ఆదర్శ గృహస్థు అని ప్రఖ్యాతి గాంచిన దుర్గాచర
ణనాగ్ శ్రీరామకృష్ణుని గృహస్థశిష్యులలో ప్రథముఁడు. నాగ

కడకు సాటియై, ఆదర ప్రాయుడై వివేకానందాది సన్యాసగణముచేగూడ గౌరవము నొందిన ఉత్తమ వక్త.

అదేవిధముగ గొప్పవక్తయు, నాటకకర్తయు, నాట్యకళాకౌశలుడు అయియుండియు, దుర్వ్యసనముల కాహుతియై యుండిన గిరీశచంద్రఘోషు గూడ, అసాధారణలీల శ్రీరామకృష్ణు నాశ్రయించి, తన పూర్వ విధానముల సంస్కరించుకొని, దేవీభక్తితో శ్రీపరమహంస శిష్యుడై, ఆజన్మాంతము పాదదాసుడై చెలువొందెను. మిక్కుట దుర్మార్గ ప్రవృత్తి గలవారు అయినను, ఆ యోగిపుంగవుడు వారి సమదృష్టి గాంచి, వారిలోగల దుర్నడతను సంస్కరింపజేసి, అసాధారణ పరిణామము గలుగజేసి, తరింపజేసెను. ఇది అపూర్వము, అద్భుతము. ఇట్టి పాపాత్ములుగాని, దురాత్ములుగాని పరమ పురుషుల సన్నిధానమునందు 'యథా పర్వతమాదీప్తం నాశ్రయంతి మృగాద్విజాః। తద్వ ద్బ్రహ్మవిదో దోషా నాశ్రయంతి కదాచన॥' ప్రజ్వలితమగు పర్వతము నెట్లు మృగాదులు చేరవో అట్లే బ్రహ్మానందవిలోలురగు నవతార పురుషులను ఎట్టి దోషములు జేరజాలవు అను మైత్రేయోపనిషదాక్యమువలె మహాపురుషుల నెవ్వియు బాధింపకుండుటయేగాక ఆశ్రితుల పాపములుగూడ బటాపంచెలగును.

ఇటులే మహేంద్రనాథ గుప్తయు, మన రామకృష్ణదేవు నాశ్రయించి, తా జీవించుకొనుటకై పరమహంస దేవునికిని యితరులకును జరుగు సంభాషణముల నన్నింటిని వ్రాసియుంచుకొని, తనకు దీరిక సమయముల వాని నన్నింటిని బాగా పరిశీలించుకొనుచు, అనుసరించుచు, గురుదేవు

అనుగ్రహ పాత్రుడయ్యెను. ఇట్లు ఇతడు లిఖించుకొని యుంచు కొనిన మధుర సంభాషణములే Gospel of Sri Ramakrishna 'శ్రీ రామకృష్ణ వచనామృతము' అను పేర సుప్రక స్తమై అసంఖ్యాక సాధకులకు కల్పతరువై వెలుగొందెను. అట్టి అమూల్య ఆధ్యాత్మిక సంపదకు కారణభూతుడు యీ ధన్యాత్ముడు.

ఇదే విధముగ, ప్రఖ్యాత బ్రహ్మసమాజమున కధి నాయకుడై, ప్రాక్పశ్చిమ దేశముల దన వాఙ్మాధుర్యముచే నాకర్షించి, ఆధునిక విద్యానిమగ్నమైన యువకుల కాదర్శ వ్యక్తియై యొప్పారిన కేశవ చంద్రసేన్, ధనాఢ్యులయ్యు నిరాడంబరులై రామకృష్ణదేవుని సేవాలాలసత్వమున కాలము గడుప నానందించిన బలరామబోసు, సురేశబాబు మొదలైన భక్తులెందరో రామకృష్ణ చరణ ద్వంద్వముల నాశ్రయించి, ఆదర్శవ్యక్తులై అనుభూతి నార్జించి ధన్యత నొందిరి.

పై వచించిన విధాన పురుషులేగాక, శ్రీ రామకృష్ణ దేవుని యసాధారణ వ్యక్తిత్వమును స్త్రీగణముగూడ గ్రహించి, ఆశ్రయించి, ఆధ్యాత్మిక మార్గమున సుశిక్షితులై "సర్వవర్ణాధికారశ్చ నారీణాం యోగ్య ఏవ చ" అను గౌతమీ తంత్రమురీతి నాధ్యాత్మిక పథమున యోగత నార్జించి, సన్న్యాసమును స్వీకరించియు ధన్యాత్ములైరి. అందు కొందరిగూర్చి చూచెదము.

సుమారు ద్వాదశ వర్షప్రాయమున దల్లి దండ్రులు సంకల్పించిన వివాహమును వలదని త్రోసి, అమృత మోక్ష

సామ్రాజ్యము నధిష్ఠింప విరాగమే శరణ మని, తల్లి అను
గృహమును బాసి, సంపూర్ణ విరాగిణియై, సన్న్యసించి,
ద్వాదశ వత్సరములు తప మాచరించి, వివిధ ప్రదేశముల
సంచరించుచు, మన రామకృష్ణుని సన్నిధిని జేరి, అతని చైత
న్యావతారముగా విశ్వసించి, తదాజ్ఞానువర్తినియై శ్రీ శారదా
దేవీభాగ మున గాలము గడిపినది గౌరీమాయి. సన్న్యాసి
నియై, విద్యావతియై కొన్ని వేళల మన రామకృష్ణునకు గూడ
ప్రమాణమై యొప్పారెను. ఆమె మన శారదామాయి పేర
'శ్రీశారదేశ్వరీ ఆశ్రమము' అను ఒక స్త్రీల మఠమును నెల
కొల్పి, అందు స్త్రీలకు విద్యా కళల నేర్పుచు, నధికారులకు
సన్న్యాసాశ్రమ మొసంగుచు, విద్యాజ్ఞాన విభూషితులగు
అనేక సన్న్యాసినులకు గారణభూతయై చెలరారినది.

మరియు నఘోరమణి నాబడు వనితారత్నము, బాల్య
మునందే భర్తను గోల్పోయి, జీవితమును భగవదన్వేషణా
యత్తము గావించి, దక్షిణేశ్వరమునకు మూడు మైళ్ల దూర
మున గల కామర్హాటిలో గంగానదీతీరమున శిథిలావస్థనున్న
శ్రీ రాధాగోవిందాలయమున బాలకృష్ణుని వాత్సల్యభావ
మున నుపాసించుచు, తత్ఫలితముగ బాలగోపాలు సాక్షాత్కా
రమును పొంది సర్వావస్థల నతనితో నానందించుచు నుండెను.
ఒకనాడు శ్రీరామకృష్ణు దర్శనార్థ మేతెంచి, అతడే తన
యిష్ట దైవమైన గోపాలునిగా గ్రహించి, తన వాత్సల్య
ప్రేమను మన గురుమూర్తిపై ద్రిప్పి భక్తాగ్రగణ్యయై వర్ధి
ల్లుచుండెను. ఈమెను గోపాలుని తల్లి యని పరమహంస
దేవుడు అనెడివాడు.

ఈ విధముగ గోలప్ మాయి, యోగిన్ మాయి, లక్ష్మి మొదలగు అనేక స్త్రీ శిష్యలును, జీవిత సార్థకతకొరకు శ్రీ రామకృష్ణు నాశ్రయించి, అనుసరించి ఆధ్యాత్మికానందాంబుధి మగ్న మానసులైరి. ఈ విధముగ జాతి మత లింగ విశేషముల నెంచక, సర్వ ముముక్షుకోటికి వందనీయుడై, యుపదేశకుడై, ఆచార్యుడై, అధిష్ఠానదైవమై, మన గురుదేవుడు సర్వ సమత్వమును ప్రస్ఫుటపరచి యాదర్శమై వెలుఁగొందెను.

మన రామకృష్ణుడు సమస్తజీవుల సమత్వదృష్టి నెట్లు దిలకించెనో, అట్లే అతని యుపదేశములుగూడ సర్వతోముఖములై యెల్లర కన్వయించునవిగా నొప్పారును. వానిలో ముఖ్యముల గొన్ని దిలకించెదము.

బోధామృతము

'గ్రంథముల శ్లోకముల గంఠస్థ మొనరించిన ప్రయోజనమేమి? జీవితపరమావధి ఈశ్వర సాక్షాత్కారము. ప్రథమమున దానికై యత్నింపుడు. భగవానుని బొంది పిమ్మట ప్రపంచమున మన్నను భయములేదు. కాన శాశ్వతమగు భగవంతుని ప్రథమమునను, పిదప నశ్వర ప్రపంచమును గాంచవలెను'. ప్రథమమున భగవదనుభూతిని బొందిన వా నైహిక విషయములపై నెట్లును గోర్కి జనింపదుగదా! 'భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యంతే సర్వసంశయాః' అ ముండకశ్రుతి ప్రకారము సంశయము లడంగును. అట్టివా 'వీతరాగభయ క్రోధః' అను గీతావాక్యమురీతి క్రోధా

నుండి విడివడి, 'ధీరః వర్తమానోపి లోకవత్' అనునట్లు గురుడయు ను లోకరీతి వర్తించును. అట్టితరి 'నాయమాత్మా ప్రవచనేన లభ్యః' ఆత్మ, గ్రంథపఠనముచే లభింపదు అను శ్రుతి ప్రకారముగ గ్రంథము లెట్లు ముక్తి నొసంగును? అందుచే మన రామకృష్ణు డీవిషయమును ముఖ్యముగ వచించుచు, గ్రంథములకంటె సాధనకు ప్రాధాన్యము నొసంగెను.

'ప్రపంచమున భార్యా బిడ్డలకై, ధనధాన్యాదులకై విలపింతురుగాని భగవంతుని కొరకై విలపించువారేరి? యథార్థముగ భగవంతుని హృదయపూర్వకముగ ప్రార్థించుచో నతని సాక్షాత్కారము బడయనగును. కొందరికి ధనముకొరకు పిచ్చి, కొందరికి పిల్లల పిచ్చి. కాని భగవదున్మాదము గలిగినవారు ధన్యాతిధన్యులు'. ఈ ప్రాపంచిక సంపద కొరకు దుఃఖింతురు కాని 'న సంతి పుత్రా త్రాణాయ న పితా నాపి బంధవా। అంతకే నాధిపన్నస్య న పీధి జ్ఞాతిషు త్రాణతా' యమాహ్వానము నాబడు మృత్యుముఖమున నుండువాని, తండ్రి, పుత్రులు, బంధువులు, జ్ఞాతులుగాని తప్పి పఙ్కాలరు అని బుద్ధభగవానుడు వచించినచందము వీని నన్నింటి నిస్సారములుగా త్యజించి, భగవత్ప్రాప్తికై పిచ్చి [illegible]ంది 'బాలోన్మత్త పిశాచవత్' అనునట్లు వర్తింపవలెనని మన రామకృష్ణుని యాదేశము. అవును, ప్రాపంచిక విషయములనుండి ఎంత విడివడినచో అంత భగవత్సన్నిధానము [illegible]రుముగదా!

[illegible] పురుషులకు సమముగా వన్వాయించునట్లు '[illegible] [illegible] సత్యాన్వ [illegible]తువులు గాన నాధ్యాయము [illegible]

ద్ర జింపు' డని రామకృష్ణుడు నొక్కి వక్కాణించును. కామ కాంచనముల నొందరు కామినీ కాంచనములని వచింతు గాని, 'కామము స్త్రీ పురుషు లిరువురియందును సమముగా నుండును. అందుచే గామమును బారద్రోలి ఆధ్యాత్మికానంద విభూతి నొందుడు' అని రామకృష్ణ దేవుని అనాయము. మానవ జీవితమున వేరుపురుగువలెనుండి ఇహాపర విషయ రెంటి యందును సౌఖ్యము లేకుండజేయు నీ కామము నెవ రేని త్రెంచ ముట్టింప నవసరముగదా! అటులే కాంచనతృష్ణ గాక సాధన తృష్ణయున్నచో జన్మ సార్థకము. ఐహిక విషయ ముల తుష్టియు నాధ్యాత్మిక విషయముల తృష్ణయు సత తా వసరమనిగదా మన వివేకానందుడును వచించును. కావు నాధ్యాత్మికాభివృద్ధి గాంక్షించు వారు తప్పనిసరిగా 'కామ కాంచనము' లనుండి వైదొలగినగాని శాంతి యసంభవము. ఈ రహస మును మన రామకృష్ణు డుపదేశించి ఆధ్యా త్మి జీవిత కీలకమును ముముక్షుకోటికి ప్రసాదించినాడు.

He who was Rama and Krishna, is now Rama-Krishna in this body - but not in your Vedantic sense
'ఏ దేవుండట రాముడై తనరి శ్రీకృష్ణుండుగా నయె నో
ఆ దేవుండె సు రామకృష్ణుడను నీ యాకారమున్ దాల్చె'
అను విధంబున శ్రీరామ శ్రీకృష్ణుల సంయోగస్వరూపమే మన శ్రీరామకృష్ణుడుగా దానే వచించెనుగదా! మరియు
'ఏకదా రోహమారూఢం లాలయంతీ సతీ సుతం।
మాణం శిశో రో ధుం న సెహె గిరికూటవత్॥' యశోద యొక నాడు బాలకృష్ణుని వంకమున నిడుకొని లాలించుచుండ నా బాలు డామె మోయలేనంత బరువై పెద్ద పర్వతమువలె

ద్గోచెను అను భాగవతశాస్త్రమురీతి మన రామకృష్ణుడు బాల్యమున నిట్టి మహిమల ననేకము శ్రీకృష్ణునివలె గనపరచెను. అదే విధముగ నుపనయనమునాడు తన వాగ్దానమునకు విరుద్ధము వాటిల్లకుండ ధనినుండి భిక్షగొనిన సత్య వాక్య పరిపాలనా ధురంధరుడగుటచేతను, మరియు భైరవి బ్రాహ్మణి కొక్క యిష్టదైవమగు శ్రీరామచంద్రునిగ సాక్షాత్కారమై యుండుట నామె మన పరమహంసదేవుని రఘురాముని గ బరిగణించి యున్నది. ఇట్లు శ్రీరాముని లక్షణములును మన గురుదేవునందు వ్యక్తము. శ్రీరామ శ్రీకృష్ణులవలె నితడును అవతార పురుషునిగా నారాధింపబడుచు, పండిత పామర విచక్షణలేక ముముక్షుకోటికి తన కగంటి వీక్షణా ప్రసారముచే ముక్తి నొసంగెను. అందుచే మన రామకృష్ణుడు శ్రీ రామకృష్ణాద్యవతారమూర్తులను అంతర్లీన మొనర్చుకొనిన నవతారశ్రేష్ఠుడే యని విదితము.

మహా సమాధి

ఇంతవరకు జూచిన తెరంగున బాల్యమునుండియు సమాధుల మునుగుటచేతను, శ్రీ విశ్వేశ్వరీ దర్శనాకాంక్షచే దన శారీరక ఆరోగ్యమును సరకుగొనక దీవ్రసాధన గావించి, ఆ లోకైక జననిని సాక్షాత్కరింపజేసికొని, అంతటితో దృప్తి గాంచక సకల దేవతామూర్తుల దర్శనభాగ్యమునకై బహువిధ సాధనల మునింగి, అనుభవముల గడించి, తనవద్ద కరుదెంచు మోక్షేచ్ఛాపరులకు మార్గదర్శకుడై వారి యభీష్టముకై తపించుచు, దన జీవితమును లోక క్షేమమునకై

యుంకిత మొనర్చిన మన రామకృష్ణునకు నిసుమంతయేని విశ్రాంతిలేక, 1884 వ సంవత్సరమున గంఠమునందు నొప్పి ప్రారంభించెను. అది క్రమముగ వృద్ధి చెంది తుదకు వ్రణముగా పరిణమించెను. అట్టి సమయమున నతనికి మరీ తీవ్రత హానికరమగుటచే వైద్యులు రామకృష్ణునికి సమాధులు రాకుండ జాగ్రత్తపడ శిష్యులకు హెచ్చరిక జేసిరి. కాని యది సాధ్యమా? ప్రపంచ విషయముల మునింగిన చిత్తమును భగవదర్పణము గావించుట కష్టము. అటులే ఈశ్వర ప్రాప్తి నొందిన మనస్సు ఆజ్ఞాచక్రము జేరిన నది యిక ప్రపంచమునకు దిగజాలదు. అందుచే గర్భమునుండి సమాధి సంస్థితుల లీనమైన మన రామకృష్ణుని సమాధుల నిలుపుట ఎవ్వరికి సాధ్యము? కాన నతని వ్యాధి తీవ్రమై కంఠమునుండి ఆహారపదార్థములు లోనికరుగుటయు గష్టమయ్యెను. చికిత్స కొరకై శ్రీరామకృష్ణుని శిష్యవర్గము కలకత్తకు జే[...]. కాని యటగూడ గురుదేవునకు క్షణము విశ్రాంతి లేదు.

ఆనాటికే శ్రీరామకృష్ణుని గొప్పదనము అంతట ప్రస రించుటచే, బూర్వము దూరమున నున్న గురుదేవుడు న రకు వచ్చి యుండుటచే గలకత్తా పౌరులు అతని దర్శన భాగ్యము నొందుటకై అసంఖ్యాకులుగ రా బ్రారంభించి[...] అందుచే రామకృష్ణుని కలకత్తా పరిసరములగల కా పురమున నకు గొంపోయి చికిత్స చేయించుచుండిరి. శిష్యవర్గమంతయు నహర్నిశములు గురువర్యు సేవయందే మునింగిరి. వా[...] తీవ్రమైనను పాటింపక, జగద్గురువర్యుడైన రామకృష్ణు[...] అనవరతము శిష్యుల భావిజీవితమునకు బునాదులకై ర[...]

ఉపదేశముల జేయుచు, శిక్షణ మొసంగుచుండెను. ఆహా! నిష్కాముల నిస్వార్థుల చైదము లవియేగదా! తన జీవిత నాటకమును విశ్వేశ్వరి ముగింపనున్నదని మన రామకృష్ణుడు గ్రహించి, యిక శరీర త్యాగమునకు రెండు దినములకు ముందు, భావి ప్రపంచోద్ధారకుడు, సర్వశక్తి సామర్థ్యములు గలవాడును, తన దివ్య సందేశజ్యోతులచే ప్రపంచమునందలి యజ్ఞానమును పోగొట్టి వెలుగునొసంగువాడును, అగు నరేంద్రుని జేరబిలిచి, తనకు శ్రీకాళికచే నొసంగబడిన దివ్య శక్తుల నతనికి నర్పించి, వివేకానంద బీజముల నరేంద్రునిలో నాటెను. అంత 1886 ఆగస్టు 17 వ తేదీన మన రామకృష్ణదేవుడు తన మూర్తిని సూక్ష్మరూపమున విశ్వవ్యాప్త మొనరించి తరింపజేయ నీ స్థూల దేహమును దహించి, అసంఖ్యాక శిష్య సముదాయమును దుఃఖసాగరమున ముంచి, మహాసమాధి నొందెను. అట్టి ప్రేమమూర్తిని, పరమపవిత్ర రూపమును, గురుదేవుని, అవతార స్వరూపుని గోల్పోయిన శిష్యకోటియొక్క హృదయవేదనను వర్ణింప నేరికి వశము?

గర్భస్థుడైన నాటనుండియు ననేక దివ్య విభూతుల బ్రదర్శించి, జనించినదాది బాల లీలలలో దన దేవత్వమును బ్రకటించి, శ్రీరామ శ్రీకృష్ణ అవతారముల ననేకము వ్యక్తపరచి ప్రాపంచిక విద్యా విముఖత్వమున బరవిద్యానిధియై విరాజిల్లి, పరిణయమాడియు భార్యను తన జననిగ బూజించి ముముక్షువులకు మానవ జీవితగమ్యము నెరుకపరుప దా నే [illegible] గోప్య విషయమును చిన్ననాటినుండియు గ్రహించి, 'భ్రామ[illegible] సర్వభూతాని యంత్రారూఢాని మాయయా' [illegible]

గీతా వచనమువోలె మాయా ప్రాబల్యమున యంత్రమునవలె దిరుగుచున్న నర మానవానీకముపై దయదలంచి, ఉత్తమ సాధనావిధానమును ప్రసాదింప సంకల్పించి, ప్రపంచమును సంపూర్ణముగ నవగాహన మొనరించుకొని, పునాదిలేని సాధనలో మునుంగు సాధకుల వీక్షించి చింతించి, అపార ప్రేమార్ద్ర హృదయమున, నున్నత సౌధమునకు బునాదివలె నుత్తమోత్తమాధ్యాత్మిక సౌధరాజమునకు పవిత్రతయను బునాది అత్యావసరమని 'ఓ మానవులారా, తాత్కాలిక ఆవేశములతో కూడుకొనిన మీ సాధనా విధానముల కట్టిపెట్టుడు. పునాదిలేని గోడ ఎంతకాల ముండును? ఆధ్యాత్మిక సౌధమును నిర్మింపగ బునాదుల దృఢముగా నిర్మింపుడు. అదియే పవిత్రత. అది బ్రహ్మచర్యమువలననే ప్రాప్తము. అదియు శ్రీ జగన్మాత అనుగ్రహ విశేషమున లభ్యము. బ్రహ్మచర్యములేని సాధన, గట్టులేని పొలమునకు నీరు పెట్టుట వంటిది' అని ఎలుగెత్తి, తన పరమపావన సందేశమును ప్రపంచమునకు మన రామకృష్ణదేవుడు ప్రకటించి, ఆధ్యాత్మిక సాధన రహస్యమును బోధించెను. అట్టివాడగుటచే, నతడు నిరుపేదయై యున్నను ఆత్మధన సంపన్నుడు గాన ధనాఢ్యులు, ఐహికవిద్య లేకున్నను సర్వవిద్యా మూలమగు బ్రహ్మవిద్యా సంపన్నుడగుటచే విద్వాంసులును, గాయకులు, కవులు, కళావేత్తలు, సనాతనులు, నాస్తికులు, తార్కికులు సంస్కర్తలు మొదలగు వివిధ సాధకలోకము మన రామకృష్ణుని పాదసన్నిధిని జేరి, వినమిత శిరస్కులై చిత్త సంస్కారము బొంది తరించిరి. ఏయొక మతా

మానియు గాకుండుటచే, సర్వమతసారము గ్రహించి యుండు టచే సర మతావలంబకులు ఆయన చెంత కరిగి దాసులై, వారివారి మత రహస ముల ననుభవయుక్తముగ గ్రహించిరి. సామాన లోకమునకు నున్మాదుడైన మన రామకృష్ణుడు అసామాన్యముగ ననేకుల ప్రపంచ విషయోనా దమును గుదిర్చెను. అనేకులకు ఆత్మవిశ్వాసమును, ప్రేమతో చిత్తశాంతిని ఆత్మానుభూతిని బ్రసాదించెను. శ్రీరామకృష్ణుడు బోధించినది వివిధ మత సిద్ధాంతముల నైక్యతగాక హృదయ ముల ఏకత ము. అందుచేత సర్వవేళల నతని పండితులేమి, పామరులేమి, సర్వమతములవారు ఆశ్రయించిరి. అది మన పరమహంస దేవుని అసమాన ఆత్మబల విశేషము. కోటాను కోట్ల భక్తకోటి నేడు అతని నారాధించుచున్నారనిన ఆ జగ ద్గురువరు ని అవతార శ్రేష్ఠత్వమేగదా!

ఒకని యుత్కృష్టాదర్శమును గాంచ ఆశ్చర ము, అంత నతని జీవిత విషయముల బరిశీలన, నట నతని యను సరణము, పిమ్మట తత్సిద్ధిని బడయుట ఆధ్యాత్మికలోకమున సామాన ము. కాన నింతవరకు మన రామకృష్ణుని జీవిత విశేషముల బరిశీలించి, అచ్చెరువొంది, వివరముల బరిశోధించి యుంటిమి. ఇక అనుసరణము సిద్ధియు బడయుటకై, ఆత్మబల మును సువ్యక్తపరచి పూతచరిత్రుడైన, అవతారవరు ని, జగద్గురుని, శ్రీరామకృష్ణ పరమహంస దేవుని జన్మదినమగు నేడు బద్ధకంకణ హస్తులమై అచిరకాల నిశ్చల సాధనాబలమున నానందదాయక ముక్తిఫలమును బొందుదుముగాక!

జీవిత విశేషములు

1836 గదాధరుని జననము 18-2-36 ఉ॥ 5. 15 లకు

1843 ఖుదీరాముని మరణము.

1845 గదాధరుని ఉపనయనము.

1852 గదాధరుడు అన్నతో కలకత్త కేతెంచుట.

1853 శారదాదేవి జననము.

1855 దక్షిణేశ్వరీ కాళికాలయ నిర్మాణము.

1856 రామకుమారుని మరణము - గదాధరుని కాళికాలయమున అర్చకత్వము - శ్రీ కాళికా సాక్షాత్కారము.

1859 శ్రీ శారదా గదాధరుల వివాహము.

1861 భైరవీ బ్రాహ్మణి ఆగమనము - తంత్రసాధన.

1864 జటధారి ఆగమనము - వైష్ణవభావ సాధన - తోతాపురి ద్వారా సన్న్యాస స్వీకారము.

1872 శ్రీ శారదాదేవి దక్షిణేశ్వరమునకు ప్రథమమున వచ్చుట-షోడశీ పూజ.

1879 శిష్యుల ఆగమనము.

1885 శ్రీ రామకృష్ణునికి వ్యాధి ప్రారంభము.

1886 శ్రీ రామకృష్ణునికి కాశీపురమున చికిత్స.

16-8-86 ఉ॥ 1-2 లకు శ్రావణ కృష్ణ పాడ్యమి మహా సమాధి.

అనుభవానంద గ్రంథమాల-బాపట్ల

ప్రచురణములు

1. శ్రీ రామకృష్ణ లీలా సంకీర్తనము : 5వ ముద్రణము
   శ్రీరామకృష్ణ, శారద, వివేకానందులగూర్చి భక్తిప్రబోధకరముగా 149 కీర్తనలు. 1/16 డెమ్మీ, 420 పుటలు రు. 0-75

2. శ్రీ రామకృష్ణాంజలి : 3వ ముద్రణము
   శ్రీరామకృష్ణ వివేకానంద తత్త్వములగూర్చి భక్తి ఉత్సాహ పూరిత పద్యములు 100. 0-12

3. శ్రీ దక్షిణేశ్వరీ స్తవము : 2వ ముద్రణము
   భక్తితో తత్త్వ విషయముల ప్రబోధించు శతకము. 0-12

4. చిత్త ప్రబోధ : 2వ ముద్రణము
   సాధకుల కనేక అమూల్య రహస్యముల బోధించు శతకము. 0-12

5. సాధన రహస్యము : 6వ ముద్రణము
   అధ్యాత్మికాభివృద్ధికి మూలమైన యోగసూత్ర సాధన చతుష్టయముల చక్కని శిష్ట వ్యావహారిక భాషలో తెలిపిన సుప్రసిద్ధ గ్రంథరాజము. 1/8 క్రౌను 348 పుటలు 4-00

6. అనుభవానందము : 4వ ముద్రణము
   అద్వైతానంద విభూతిని వ్యక్తపరచు శతకము. 0-12

7. సాధన సుధ : 2వ ముద్రణము
   సాధనలో తగులు ఆటంకముల నివారింప అమూల్యమగు సలహాల నొసంగు పద్య గ్రంథము. 1/8 క్రౌను 100 పుటలు. 1-00

8. మన శారదామాయి : 2వ ముద్రణము
శ్రీ త్యాగీశానంద విరచితము. జగన్మాత శ్రీ శారదామాయి జీవితోపమదేశాలు వివరించు ఉత్సాహపూరిత సులభ గ్రంథము. 1/8 క్రౌను, 116 పుటలు. 1-[illegible]

9. మన వివేకానందుడు : 3వ ముద్రణము
శ్రీ త్యాగీశానంద విరచితము. వేదాంతకేసరి శ్రీ వివేకానందుని జీవితాదర్శములు ప్రబోధించు ఉత్కృష్ట గ్రంథము.
1/8 క్రౌను, 130 పుటలు. 2-[illegible]

10. మన రామకృష్ణుడు : 3వ ముద్రణము
శ్రీ త్యాగీశానంద విరచితము. జగద్గురు శ్రీ రామకృష్ణుని అద్భుతాదర్శ సాధన వివరములు సుగమము గావించు గ్రంథము. 1/8 క్రౌను, 150 పుటలు. 2-[illegible]

11. సర్వ సిద్ధాంత సౌరభము – 2వ ముద్రణము
1వ సంపుటము: దర్శన ఖండము - ప్రథమ భాగము - సాంఖ్య యోగములు. శ్రీ కపిల పతంజలి మహర్షుల జీవితకాల విశేషములు, సిద్ధాంతములు యిట వర్ణితము.
1/8 క్రౌను, 380 పుటలు. 4-[illegible]

12. శాంతి సామ్రాజ్యము : శాంతిని గోరు నేటి ప్రపంచమునకు శాంతి ప్రబోధ గావించు ఉత్తమ గ్రంథము.
1/8 క్రౌను, 40 పుటలు. 0-[illegible]

13. శ్రీ రామకృష్ణాదర్శము : 2 వ ముద్రణము
శ్రీ రామ కృష్ణుని సాధన, సిద్ధుల రహస్యమును వివరించు ఉత్తేజకర విపుల గ్రంథము. 1/8 క్రౌను, 20 పుటలు. 0-15

14. శ్రీ రామకృష్ణ పూజ : శ్రీ రామకృష్ణ పూజావిధానము సహస్ర అష్టోత్తర శత నామములతో నలరారు గ్రంథము.
1/16 డెమ్మి. 70 పుటలు. 0-50

15. పర సిద్ధాంత సౌరభము - 2వ సంపుటము :
దర్శన ఖండము - ద్వితీయ భాగము - వైశేషిక న్యాయములు - శ్రీ కణాద, గౌతమ మహర్షుల జీవితకాల సిద్ధాంతములు పండితాభిప్రాయములతో రచితము.
1/8 క్రౌను. 300 పుటలు. 3-00

16. పర సిద్ధాంత సౌరభము - 3వ సంపుటము :
దర్శన ఖండము - తృతీయ భాగము - మీమాంసాద్వయము - శ్రీ జైమినీ వ్యాసమహర్షుల జీవితకాల సిద్ధాంతములు ఆధునిక పండితాభిప్రాయములతో రచితము.
1/8 క్రౌను. 340 పుటలు. 3-00

17. పర సిద్ధాంత సౌరభము - 4వ సంపుటము :
అద్వైత ఖండము - ప్రథమ భాగము - శ్రీ శంకర పూర్వాద్వైతము - వేదములనుండి శ్రీ శంకరులవరకు ప్రవహించు అద్వైత రసప్రవాహమును తెలుపు విపుల గ్రంథము. అద్వైత సిద్ధాంతమునకు, ఆధునిక భౌతిక విజ్ఞానమునకు సమన్వయమును జూపును. 1/8 క్రౌను, 440 పుటలు. 4-25

18. మాండూక్య రసాయనము : 2వ ముద్రణము
శ్రీ అనుభవభాష్యము. 108 ఉపనిషత్తుల ముఖ్య మం[illegible]ము లతో, గౌడపాద కారికలతో వ్యాఖ్యానము.
1/8 క్రౌను, 2[illegible]0 పుటలు. [illegible]5

19. సర్వ సిద్ధాంత సౌరభము - 5వ సంపుటము :
అద్వైత ఖండము - ద్వితీయ భాగము - శ్రీ శంకరాద్వైతము. శ్రీ శంకర జీవితకాల విశేషములు, అద్వైత సిద్ధాంతము విస్తృతముగా వివరింపబడినవి. సన్న్యాస ప్రాశస్త్య, అధికార వివరములను గలవు.
1/8 క్రౌను, 520 పుటలు. 4.

20. సర్వ సిద్ధాంత సౌరభము - 6వ సంపుటము :
అద్వైత ఖండము - తృతీయ భాగము - శ్రీ శంకరానంతరాద్వైతము. శ్రీ సురేశ్వర, విద్యారణ్య వివరణము విపులముగా నిందుండును. 1/8 క్రౌను, 315 పుటలు. [illegible]

21. ప్రాచీన భగవద్గీత : 748 శ్లోకములుగల అసలు గీత. భోజ పత్ర వ్రాత ప్రతినుండి ఉద్ధృతము.
1/8 డెమ్మి, 150 పుటలు. [illegible]

22. సర్వ సిద్ధాంత సౌరభము - 7వ సంపుటము :
వైష్ణవ ఖండము - ప్రథమ భాగము - విశిష్టాద్వైతము - వేదములనుండి వైష్ణవ సిద్ధాంత జనన చారిత్రము, శ్రీ రామానుజ జీవిత సమీక్ష, విశిష్టాద్వైత సిద్ధాంత వివరణములు యిందు ప్రస్ఫుటము.
1/8 క్రౌను, 350 పుటలు. [illegible]

23. శ్రీ వివేకానందాదర్శము : 2వ ముద్రణము
శ్రీ వివేకానందుని ఆదర్శము యిందు ప్రస్ఫుటముగ రచితము. 1/8 క్రౌను, 30 పుటలు, [illegible]

24. శ్రీ శారదాదర్శము : శ్రీ శారదాదేవి గొప్పదనముచే మన హృదయముల గదలించును. 1/8 క్రౌను, 20 పుటలు. [illegible]

25. పర సిద్ధాంత సౌరభము - 8వ సంపుటము :
వైష్ణవ ఖండము_ద్వితీయ భాగము- వైష్ణవము - శ్రీ మధ్వా
చార్యులమండి శ్రీకృష్ణ చైతన్యుని వరకు గల వైష్ణవా
చార్యుల జీవిత సిద్ధాంత విషయములు సమీక్షింపబడినవి.
1/8 క్రౌను, 340 పుటలు, 3-25

26. సాధన మకరందము : శ్రీ స్వామివారు 1941లో సంవత్సర
మౌన దీక్షాకాలమున. అన్యులకు వ్రాసిన సమాధాన వచ
నము. సాధన విషయములేగాక అనేక అవసర విషయముల
విచారణ మిందు గలదు. 1/8 క్రౌను, 125 పుటలు. 1-00

27. పర సిద్ధాంత సౌరభము - 9వ సంపుటము :
శైవఖండము - ప్రథమ భాగము - శైవాద్వైతము-వేదముల
దగ్గరనుండి జనితమైన శైవసిద్ధాంతము వీరశైవమువరకు
ఎట్లు పరిణమించి యున్నదియు నిట స్పష్టము. నాయనారుల
జీవితములు గలవు. 1/8 క్రౌను, 330 పుటలు. 3-25

28. పర సిద్ధాంత సౌరభము - 10వ సంపుటము :
శైవఖండము - ద్వితీయ భాగము - శాక్తాద్వైతము -
వేదాంతర్గత దేవీసూక్త అదితి ప్రస్తావనముతో ప్రారంభమై,
దక్షిణ, వామాచార రూపమున సర్వత్ర ప్రఖ్యాతి నొందిన
శాక్త సిద్ధాంత సాధనములతో వివరింపబడినది.
1/8 క్రౌను, 450 పుటలు. 4-2

29. పర సిద్ధాంత సౌరభము - 11వ సంపుటము :
బౌద్ధ ఖండము - ప్రథమ భాగము - బౌద్ధ సిద్ధాంతము.
అచ్చులో